అనుదినం... జనస్వరం

www.navatelangana.com
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

నవతెలంగాణ

సోమవారం 28-10-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 299 16 పేజీలు వెల : 6.50



కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో

రేవ్‌పార్టీ..?

పోలీసుల మూకుమ్మడి దాడి

- రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు, అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు
- పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం, అరెస్టు
- ఇది రాజకీయ కుట్ర: బీఆర్ఎస్

నవతెలంగాణ-శంకర్‌పల్లి, మియాపూర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం అర్ధరాత్రి రేవ్ పార్టీ జరిగినట్టు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని జన్వాడలోని రాజ్ పాకాల ఫామ్‌హౌజ్‌పై ఎస్ఓటీ, మోకిలా పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడిగా శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా విదేశీ, స్వదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గంలోని రాజ్ పాకాలతోపాటు అతని సోదరుని ఇంట్లోనూ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దాంతో పోలీసులు బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కేటీఆర్‌పై జరుగుతున్న కుట్రగా బీఆర్ఎస్ నేతలు అభివర్ణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జన్వాడలోని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో రేవ్ పార్టీ జరుగుతున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. వెంటనే ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ పార్టీలో 35 మంది పాల్గొనగా.. ఇందులో 21 మంది పురుషులు, 14 మంది మహిళలు ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఈ పార్టీ నడిపించినట్టు సమాచారం. ఈ దాడుల్లో 7 లీటర్ల విదేశీ మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ ఆదేశాల మేరకు పార్టీలో పాల్గొన్న విజయ్ మద్దూరికి మోకిలా పోలీసులు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టు సమాచారం. ఈ మేరకు విజయ్ మద్దూరి ఏ1గా, రాజ్ పాకాల ఏ2గా కేసు నమోదు చేసి మోకిలా సీఐ వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రాయదుర్గంలోని రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు

జన్వాడ ఫామ్‌హౌజ్‌లో రేవ్ పార్టీ నేపథ్యంలో రాయదుర్గంలోని ... 2లో

ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై

పోరాటం ఆగదు

- హామీలు అమలు చేయలేకనే మా కుటుంబాలపై దాడులు
- గృహ ప్రవేశ ఫంక్షన్ రేవ్ పార్టీ ఎలా అవుతుంది 5లో..
- సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి: కేటీఆర్

బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

అక్కడే ట్విట్టర్ టిల్లు, కుటుంబసభ్యులున్నట్టు సమాచారం : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ 5లో..



అదానీకి షాక్

- విద్యుత్ లైన్ ఒప్పందంపై కెన్యా వేటు

నైరోబీ : కెన్యాలో అదానీ గ్రూప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ట్రాన్స్‌మిషన్ లైన్లు సహా విద్యుత్ మౌలిక సదుపాయాల నిర్మాణం, నిర్వహణ కోసం ప్రభుత్వ రంగంలోని కెన్యా ఎలక్ట్రికల్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని కెన్యా హైకోర్టు శుక్రవారం సస్పెండ్ చేసింది. 30 ఏండ్ల కాలానికి సంబంధించిన ... 15లో




నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

- రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా..

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంట్ సెంట్రల్ హాల్లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ ... 15లో



చాప కింద నీరులా..

ఘటనలు చిన్నవే కానీ ప్రభావం అధికం


బీజేపీకి ఓటు బ్యాంక్‌ను సృష్టిస్తున్న 'స్థానిక' అల్లర్లు

మైనారిటీలే లక్ష్యంగా ద్వేషపూరిత నేరాలు

హిందువుల ఓట్ల కోసం మతవిభజనకు యత్నాలు

వ్యూహం మార్చిన కమల దళం

మత ఘర్షణలు సృష్టించి, ప్రజలను మతం పేరుతో విభజించి, మెజారిటీ వర్గాన్ని తమ ఓటు బ్యాంకుగా తయారు చేసుకోవడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య. అయితే కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ తన వ్యూహాన్ని మార్చిందా? చిన్న తీవ్రత ఉన్న మత అల్లర్ల ద్వారా ఓటు బ్యాంకును తయారు చేసుకుంటుందా? ఇటీవల బహ్రైచ్‌లో చోటుచేసుకున్న మత ఘర్షణ కూడా ఆ కోవలోనిదేనా? అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అధిక తీవ్రతతో కూడిన మత హింస అయితే దానిని ప్రపంచం చూస్తుందనీ, దీంతో అసలుకే మోసం వస్తుందనే భయంతో ఒక ప్రణాళిక ప్రకారమే చిన్న చిన్న మత ఘర్షణలతో ప్రజలను కాషాయ పార్టీ చీల్చుతున్నదని వారు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో విద్వేషపూరిత నేరాలు పెరిగిన కారణంగా విదేశాల్లో తీవ్ర విమర్శలు వచ్చిన నేపథ్యంలోనే బీజేపీ తన వ్యూహాన్ని మార్చిందని అభిప్రాయపడుతున్నారు.



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల వెనుక ఓ పథకం ప్రకారం జరిగిన కుట్ర దాగివున్నదని ఆరోపణలు వచ్చాయి. ఈ కుట్రలో అధికార బీజేపీ, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వాములయ్యాయన్న విమర్శలూ వినిపించాయి. 2002లో గుజరాత్ వ్యాప్తంగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. కొన్ని రోజుల తరబడి కొనసాగిన ఈ హింసాకాండలో 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే బహ్రైచ్‌లో జరిగిన హింస ఆ ప్రాంతానికే పరిమితమైంది. కానీ దీని అర్థం హింస ప్రభావం తక్కువగా ఉన్నదని కాదు. పెద్దఎత్తున హింసను ప్రేరేపించడానికి బదులు ఎక్కడికక్కడ స్థానికంగా అల్లర్లు రేపి, మైనారిటీలకు వ్యతిరేకంగా విద్వేషపూరిత నేరాలకు పాల్పడాలన్నది 2014 తర్వాత బీజేపీ వ్యూహంగా కన్పిస్తోంది. భారీ విధ్వంసానికి పాల్పడితే అది ప్రపంచానికంతటికీ తెలిసిపోతుందని, విమర్శలు వెల్లువెత్తుతాయని ఆ పార్టీ భావిస్తోంది.

సమాజంలో చీలిక కోసం...

రెండేండ్ల క్రితం.. దేశంలో పెరుగుతున్న విద్వేషపూరిత నేరాలపై విదేశాల్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. అనేక మతపరమైన ఘటనలపై విదేశీ మీడియాలో సవివరంగా కథనాలు వచ్చాయి. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందే దేశంలో మరింత అధికంగా, భారీ స్థాయిలో మత హింస జరిగిందంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శకులపై విరుచుకుపడ్డారు. నిజమే.. మోడీ ప్రధాని కాకముందే దేశంలో మతపరంగా అనేక అల్లర్లు జరిగాయి. మోడీ సీఎంగా ఉన్న సమయంలో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్లు, యూపీలోని అయోధ్యలో రామ మందిర అంశంతో దేశవ్యాప్తంగా అద్వానీ జరిపిన రథయాత్ర, మొన్నటి నూహ్ అల్లర్లు ఇందుకు ఉదాహరణలు. ఈ ఘటనల్లో భారీగా ప్రాణనష్టం, విధ్వంసం చోటుచేసుకున్నాయి. కానీ మోడీ హయాంలో దీనినే మరింత ముందుకు తీసుకెళ్తూ స్థానికంగా ఎక్కడికక్కడ చిన్న చిన్న ఉద్రిక్తతలను సృష్టిస్తూ ... 15లో

ముస్లింలే లక్ష్యంగా...

ఉత్తరాఖండ్‌లోని మారుమూల గ్రామాల్లో సైతం బిల్‌బోర్డులు ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోకి రోహింగ్యా ముస్లింలు వస్తున్నారంటూ ప్రజలను హెచ్చరించారు. గతేడాది గురుగ్రామ్, దాని పరిసర ప్రాంతాల్లో ఐదు వేల ముస్లిం దుకాణాల యజమానులు మూటాముల్లె ... 15లో

హామీల అమలు కోసం ఉద్యమాలు

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర మహాసభల్లో కార్యాచరణకు నిర్ణయం

- రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారిగా ఆర్ వెంకటేశ్ ఎన్నిక



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని వికలాంగుల పింఛన్‌ను రూ.ఆరువేలకు పెంచి, వాటిని తక్షణం అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో వికలాంగులకిచ్చిన ఆయా హామీలను అమలు చేయకపోతే డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించింది. ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదమయ్యాయి. 75 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె వెంకట్, ఎం అడివయ్య తిరిగి ఎన్నికయ్యారు. మొత్తం రాష్ట్ర కమిటీలో 23మందిని ఆఫీసు బేరర్లుగా ఎన్నుకున్నారని వారు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ మహాసభలను జయప్రదం చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభలు ఇచ్చిన స్ఫూర్తితో వికలాంగుల వ్యతిరేక విధానాలపై మరింత సమరశీలంగా పోరాడుతామని ... 2లో



అధికారికంగా

సదర్ వేడుకలు

ఏటా ప్రభుత్వమే నిర్వహిస్తుంది

- యాదవులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి : ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతులను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని ... 15లో

ఆ జీవోను రద్దుచేయాలి

ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి

- బెటాలియన్ కానిస్టేబుళ్ల డిమాండ్లను పరిష్కరించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

వివరాలు 15లో..



రాష్ట్రంలో

పాలన గాడి తప్పింది

మూసీపై రేవంత్‌రెడ్డి ప్రణాళికను బయటపెట్టాలి

- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

వివరాలు 2లో..



లౌకికవాదం, సామాజిక న్యాయమే

మా సిద్ధాంతం

తొలి సభలో టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీ హీరో విజయ్

- భారీగా తరలివచ్చిన ప్రజలు



చెన్నై : విభజన రాజకీయాలకు, అవినీతి శక్తులకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రముఖ తమిళ సినీ హీరో, టీవీకే పార్టీ అధ్యక్షుడు జోసఫ్ విజయ్ చంద్రశేఖర్ ప్రకటించారు. బీజేపీ నిరంకుశత్వంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. తమ ప్రధాన సైద్ధాంతిక ప్రత్యర్థి బీజేపీ అని, దాని తర్వాత రాష్ట్రంలో డీఎంకే అని స్పష్టం చేశారు. 'మేము సమానంగా పుట్టామని మా ప్రాథమిక నమ్మకం. అది ఎవరికి వ్యతిరేకంగా ఉంటుందో నేను చెప్పాల్సిన అవసరం ఉందా? విభజన వాక్చాతుర్యంతో (బీజేపీ) ఈ దేశాన్ని నాశనం చేస్తున్న వారు మనకు సైద్ధాంతిక శత్రువులు, తన స్వప్రయోజనాల కోసం మాత్రమే శ్రద్ధ వహించే కుటుంబం 'ద్రావిడ మోడల్' అంటూ ప్రచారం చేస్తూ పెరియార్, అన్నాదురై పేర్లను దుర్వినియోగం చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్న వారు మనకు రాజకీయ శత్రువులు' అని అన్నారు. విల్లుపురం సమీపంలో నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ మొదటి మహానాడులో విజయ్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అని అన్నారు. సినీ రంగంతో పోలిస్తే రాజకీయ రంగం చాలా సీరియస్ అని పేర్కొన్నారు. "ద్రవిడ, తమిళ జాతీయవాద సిద్ధాంతాలను అనుసరిస్తాం. తమిళనాడు గడ్డకు ఇవి రెండు కళ్లలాంటివి. లౌకికవాదం, సామాజిక న్యాయమే మా భావజాలం. వాటి ఆధారంగానే ... 5లో

కష్టాల కావడి మోస్తూ సాగు చేస్తున్న అన్నదాతలకు బతుకు భరోసా లేదు. ఆ భరోసా కల్పించే పంటల బీమా రైతులకు ధీమా కల్పించడం లేదు. అకాల వర్షాలు, భారీ వర్షాలు, కరువు, వేడిగాలులు, చలిగాలుల వంటి వాతారణ మార్పుల కారణంగా పంటలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. పంటేసిన రైతులకు పంట చేతికొచ్చేదాక భరోసా ఉండటం లేదు. లక్షల ఎకరాలు నీట మునిగి రైతు గుండె పగిలిపోతున్నది. కండ్ల ఎదుటే పంట నీటిపాలై అన్నదాత కాకవికాలమవుతున్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వాలు తీసుకొచ్చిన పంటల బీమా పథకం రైతులకు కండితుడుపు చర్యగా, కంపెనీలకు మాత్రం వరప్రదాయినిగా మారింది.

మళ్లీ పంటల బీమా ప్రయివేటు కంపెనీలకేనా?

బీమా కంపెనీల పెట్టుబడిలేని వ్యాపారం

కండిషన్స్‌తో కాసుల వర్షం

వేల కోట్ల ప్రీమియం జమ చేస్తే క్లెయిమ్స్‌లో కొర్రీలు

పంట నష్టాన్ని చెల్లించని కంపెనీలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని రూపొందించే క్రమంలో పెట్టిన కండిషన్స్ బీమా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. పైసా పెట్టుబడి లేకుండానే కంపెనీల వ్యాపారాలు కోట్లకు పడగలెత్తుతున్నాయి. ప్రభుత్వాలు, రైతులు కంపెనీలకు వేల కోట్ల ప్రీమియం చెల్లిస్తున్నారు. కానీ కంపెనీలేమో రైతులకు క్లెయిమ్స్ ఎంగిలి మెతుకుల్లా విదిలిస్తు న్నాయి. ఇదే విషయాన్ని కాగ్ కూడా వెల్లడిం చింది. 2016 వానాకాలం సీజన్‌కు రూ.9041 కోట్ల ప్రీమియాన్ని కంపెనీలకు చెల్లిస్తే... అందులో ... 15లో

కంపెనీలకే బీమా బాధ్యత

పంటల బీమా పథకాన్ని ప్రయివేటు కంపెనీలకు కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించలేరా? అన్న ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి ఇటీవల చాలా వెటకారంగా సమాధానమిచ్చారు. మీ దగ్గర ఏమైనా ఐడియాలుంటే తీసుకుంటామంటూ సెలవిచ్చారు. మొత్తంగా పంటల బీమా కోసం టెండర్లను ఆహ్వానిం చేందుకు సర్కారు సిద్ధమైంది. ఇప్పటికే ఆయా కంపెనీలతో చర్చలు జరిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మొత్తం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని ప్లాన్ చేసినట్టు తెలిసింది. కాగ్ నివేదిక ప్రకారం ప్రజల సొమ్ము ఇన్సూరెన్స్ కంపెనీల ఖజానాలోకి పోతున్నది. రైతులకు మాత్రం కనీస ఉపశమనం దక్కడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకంలో చేరింది. ఆ తర్వాత తన వాటా చెల్లించకపోవడంతో ఆ బీమా రాష్ట్రానికి వర్తించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్త బీమా పథకాన్ని తీసుకరాలేక పోయింది. దీంతో పదేండ్లలో ... 15లో



లక్ష్యం పెట్టుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుచేయాలి

- త్వరలో ఆయా కంపెనీల ప్రతినిధులతో మారుమూల ప్రాంతాల్లో బస్సుయాత్ర: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పరిశ్రమలు సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చాలనీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుపెట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. పలు కంపెనీల ప్రతినిధులతో మారుమూల ప్రాంతాల్లో త్వరలో బస్సుయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పలు కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మంత్రి సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..ఒక్కో కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.

కంపెనీలు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో తమ సామాజిక బాధ్యతను, కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఒక లక్ష్యంతో సీఎస్ఆర్ నిధులను వెచ్చిస్తే మార్పు తథ్యమని నొక్కి చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న అవకాశాలను, వనరులను, అవసరాలను కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు తెలియచెప్పేందుకు వారితో కలిసి త్వరలో బస్సు యాత్ర చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు దివాకర్ టీఎస్, రాజర్షిషా, పలు కంపెనీలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో షాపింగ్ మాల్స్ దగ్ధం..

- రూ.10 కోట్ల ఆస్తి నష్టమని ప్రాథమిక అంచనా



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణంలోని ప్రధాన రోడ్డుపై బస్టాండ్ సమీపంలో ఉన్న రెండు షాపింగ్ మాల్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో దాదాపు రూ.10 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు. బస్టాండ్ సమీపంలో జనగామ - సిద్దిపేట రహదారిపై స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు పక్కన ఈ షాపింగ్ మాల్.. బట్టల దుకాణం కావడంతో మంటలను అదుపు చేయడం కష్టమైంది. ఉదయం 5:30గంటల సమయంలో ముందుగా శ్రీలక్ష్మి షాపింగ్ మాల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి.

షాపింగ్ మాల్ దగ్ధమవుతున్న సంఘటనను చూసిన పరిసరాల్లోని ప్రజలు సమాచారం ఇవ్వడంతో అటు పోలీసులు, ఇటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే పక్కనే ఉన్న విజయ షాపింగ్ మాల్‌కు మంటలు వ్యాపించాయి. దాంతో జనగామలోని అగ్నిమాపక సిబ్బందితోపాటు పాలకుర్తి తదితర ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలను పిలిపించారు. ఇవి బట్టల దుకాణాలు కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దుకాణాల యజమానులు కైలాసం, ఎలగందుల భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వకర్మలను ఒకే సామాజిక తరగతిగా గుర్తించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విశ్వకర్మ కార్పొరేషన్ పాలకమండలి సాధన సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార కులాలు కాదనీ, విశ్వకర్మ సామాజిక తరగతికి చెందిన వేర్వేరు వృత్తులని విశ్వకర్మ కార్పొరేషన్ పాలకమండలి సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాతోజు రామాచారి చెప్పారు. వారందరినీ విశ్వకర్మలుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా వృత్తుల వారు వేర్వేరు సామాజిక తరగతులుగా ప్రచారం చేసుకోవడం వల్ల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో బీసీ కులగణన చేపట్టనున్న నేపథ్యంలో పై వృత్తుల వారందరినీ విశ్వకర్మ సామాజిక తరగతిగా గుర్తించాలనీ, వేర్వేరు సామాజిక తరగతుల పేరుతో ఉన్న జాబితాను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తమ సామాజిక తరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయాలనీ, పలు చర్యలు తీసుకోవాలని కోరారు.

జాక్టో చైర్మెన్‌గా సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్‌గా కృష్ణుడు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) చైర్మెన్‌గా జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్‌గా కె కృష్ణుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో ఎస్టీయూ భవన్‌లో జాక్టో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాక్టో కోశాధికారిగా జి హేమచంద్రుడు, ప్రచార కార్యదర్శిగా ఎండీ అబ్దుల్లా, కోచైర్మెన్లుగా ఎం రాధాకృష్ణ, డి వెంకటేశ్వరరావు, చైతన్య, జయబాబు, అంజయ్య, అలీబాబా, గౌరవ సలహాదారులుగా ఎం పర్వత్‌రెడ్డి, ఎం చెన్నయ్య, వేణుగోపాలస్వామి, మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో మూడింటిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని జాక్టో డిమాండ్ చేసింది. అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరింది. మండలంలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో బాధ్యతలను అప్పగించాలని సూచించింది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలనీ, పదోన్నతులు కల్పించాలని తెలిపింది. అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. పారిశుధ్య కార్మికుల వేతనాలు అమ్మ ఆదర్శ పాఠశాల అకౌంట్‌లో జమ చేయాలని కోరింది. కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైంస్కేల్‌ను ఇవ్వాలని తెలిపింది.

'స్వాహా'కార సొసైటీలు..!

భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీలో అడ్డగోలుగా విక్రయాలు

దూలపల్లి సహకార సొసైటీ బ్యాంకులో నిధుల గోల్‌మాల్

- ఇప్పటికే సమన్లు, నోటీసులు జారీ చేసిన అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

'కంచె చేను మేసిన' చందంగా తయారైంది సహకార సొసైటీల పరిస్థితి. సభ్యులకు ఆదర్శవంతంగా ఉండి పని చేయాల్సిన కొందరు అధ్యక్షులు, చైర్మెన్లే నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. రుణాల చెల్లింపులు, ప్లాట్ల క్రయ విక్రయాల్లో భారీగా అవకతవకలకు పాల్పడుతున్నారు. ఇందుకు నిదర్శనమే దూలపల్లి సహకార సొసైటీ బ్యాంక్‌లో నిధుల గోల్‌మాల్, కూకట్‌పల్లి భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీలో పాట్ల క్రయ విక్రయాల్లో జరిగిన అవకతవకలు. దాంతో రెండు సొసైటీల అధ్యక్ష, చైర్మెన్‌కు సమన్లు జారీ అయ్యాయి.

భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీలో అక్రమాలు

కూకట్‌పల్లిలో 60 ఏండ్ల క్రితం భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరుతో కొందరు వ్యక్తులు సొసైటీని స్థాపించారు. పరిసర ప్రాంతాల్లో ప్రయివేటు పట్టాలు కొనుగోలు చేసి వాటిలో సభ్యులుగా చేరిన వారికి వాయిదాల పద్ధతిన విక్రయిస్తున్నారు. ఆ తర్వాత హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఈ స్థలాలకు బాగా డిమాండ్ పెరిగింది. కొందరు మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆశతో 2008 నుంచి సభ్యులు కాని వారికి కూడా ప్లాట్లు విక్రయించడం మొదలు పెట్టారు. వీటిలో కొన్నింటిని గిఫ్ట్ డీడ్ కింద అమ్మేశారు. ఒక ప్లాటును బిల్డర్‌కు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి.. నాలుగు ప్లాట్లు తీసుకున్నారు. ఈ ప్లాట్లలో ఒక ఫ్లాట్‌ను విక్రయించి పుస్తకాల్లో నమోదు చేయలేదు. ప్లాట్ల పక్కనే ఉన్న ఒక ప్లాటును సొసైటీ సభ్యుడు కాని వ్యక్తికి విక్రయించి కూడా నమోదు చేయలేదు. అక్రమాలు బయటపడకుండా 2007-08 నుంచి 2013-24 ఆర్థిక సంవత్సరం వరకూ ఖాతాల ఆడిట్ నిర్వహించలేదు. దాంతో మొత్తం దాదాపు రూ.6 కోట్ల వరకు అక్రమాలు చోటు చేసుకున్నట్టు అధికారులు గుర్తించారు.

దూలపల్లి సొసైటీలో అవకతవకలు

దూలపల్లి అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీకి 2019లో చైర్మెన్‌తోపాటు 12 మంది డైరెక్టర్లతో కూడిన పాలక మండలి ఏర్పాటైంది. ప్రజాదరణతో అభివృద్ధి చెందిన ఈ సొసైటీ దాదాపు రూ.50 కోట్లకుపైగా టర్నోవర్‌కు చేరింది. ఇదే అదునుగా భావించిన కొందరు సొసైటీ సభ్యులు పరిమితికి మించి లోన్లు తీసుకుని చెల్లించకుండా బకాయిలు పడ్డారు. దాంతో బ్యాంకు ఆదాయానికి గండి పడింది. నిబంధనల (ఎల్‌టీ) లాంగ్ టర్మ్ లోన్లు ఏదైనా ఆస్తిని మార్టిగేజ్ చేసుకుని పాలక మండలిలో ఉన్న సింగిల్ విండో డైరెక్టర్ల తీర్మానం ప్రకారం అందించాలి. క్రాప్ లోన్లు ఎకరాకు రూ.45 వేల చొప్పున రైతులకు ఎన్ని ఎకరాలు ఉంటే ఎలిజీ డివిటీ ప్రకారంలోని అందించాలి. కానీ నిబంధనలు తుంగలో తొక్కిన పాలక మండలి సభ్యులు 'తలా పాపం.. తిలా పిడికెడు' అన్న చందంగా నిధుల గోల్‌మాల్‌కు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన సభ్యులే అవినీతికి పాల్పడి 8 లోన్ల పేరిట దాదాపు రూ.6కోట్లు తీసుకుని బకాయిలు చెల్లించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సభ్యులతోపాటు కొంత మంది డైరెక్టర్లు సైతం బకాయి ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంతో నిధుల కొరత ఏర్పడి సేవింగ్ ఖాతాదారులకు సైతం తమ డబ్బును విత్ డ్రా చేసుకోలేని పరిస్థితి నెలకొనడంతో రైతులు జిల్లా సహకార సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అప్పటి డీసీఓ రాజేందర్‌రెడ్డి, దూలపల్లి ప్యాక్స్ బ్యాంక్ అవకతవకలను గుర్తించి డైరెక్టర్లు, చైర్మెన్లకు సమాన్లు జారీ చేశారు. ఆడిట్‌లో విచారణ జరిపిన జిల్లా సహకార సంఘం అధికారులు పలు అంశాలపై విచారణ చేపట్టారు. ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉందనేది త్వరలోనే తేలనుంది.

పలువురికి సమాన్లు జారీ

కూకట్‌పల్లి భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయనీ, ప్లాట్లు, ఫ్లాట్లు విక్రయించి వాటిని ఖాతా పుస్తకాల్లో నమోదు చేయకుండా రూ.కోట్లు దుర్వినియోగం చేశారని కొందరు తొమ్మిదేండ్ల క్రితం ఫిర్యాదు చేయగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సహకార శాఖ అధికారులు విచారణ చేపట్టారు. గతేడాది డిసెంబర్‌లో 14 ఆరోపణలపై విచారించగా.. అక్రమాలు జరిగాయని నిర్ధారణకు వచ్చారు. దీనిపై నెల రోజుల్లోపు సమాధానం ఇవ్వాలని అధికారులు గతనెల 20వ తేదీన సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులకు సమాన్లు పంపించారు. ఇక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని దూలపల్లి (ప్యాక్స్) ప్రైమర్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ టీడీసీ 395 సొసైటీ బ్యాంకులో రూ.కోట్లు ప్రజల సొమ్ము బ్యాంకు నిధులు లోన్ల రూపంలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిగా ఇచ్చి భారీగా అవకతవకలు జరిగాయని ఆడిట్‌లో జిల్లా అధికారులు గుర్తించారు. ఈ అవకతవకలపై వివరణ ఇవ్వాలని సొసైటీ చైర్మెన్‌తోపాటు 12 మంది డైరెక్టర్లు, బ్యాంకు అధికారులకు జిల్లా సహకార సంఘం అధికారులు ఆగస్టు 8వ తేదీన సమాన్లు, నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 27వ తేదీ వరకు వివరణకు సమయం ఇచ్చారు. అయినా ఇంత వరకు ఎలాంటి వివరణ రాకపోవడంతో సదురు అధికారులు విచారణకు సిద్ధమవుతున్నారు.

విచారణ జరుపుతాం

నేను కొత్తగా వచ్చాను. కూకట్‌పల్లి భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ విచారణ చివరి దశలో ఉంది. ఇక కొంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని దూలపల్లి (ప్యాక్స్) ప్రైమర్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్‌పై విచారణ జరుపుతాం. రెండు సొసైటీలకు చెందిన వారికి సమాన్లు జారీ చేశాం. త్వరలో నిజానిజాలు తేల్చుతాం. నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలితే బకాయిలను రికవరీ చేసి తీరుతాం. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- టి.వెంకట్‌రెడ్డి, డీసీఓ, మేడ్చల్ : మల్కాజిగిరి జిల్లా

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

- మహిళాభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలువనున్న తెలంగాణ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో క్యాంటీన్ ఏర్పాటు



నవతెలంగాణ-ఖమ్మం

మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్‌స్టాప్ షెల్టర్, స్త్రీ టీ స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వయంశక్తి మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. జుజ్జుల్‌రావు పేటకు చెందిన రాణి తన వ్యవసాయ క్షేత్రంలో చేపలు, రొయ్యల చెరువు, పాడి, నాటుకోళ్ల ఫారం, గొర్రెల పెంపకం, కూరగాయలు, సేంద్రీయ వరి సాగు చేపట్టి నెలకు రూ.2 లక్షల పైగా సంపాదిస్తున్నదని, ఇంకో నలుగురిని పనిలో పెట్టుకొని ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నామని, రాబోయే ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు అందిస్తామని, దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆర్టీసీకి లాభాలు వస్తున్నాయని, కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల గ్రూపులే బస్సులు కొనుగోలు చేసేలా ప్రభుత్వమే రుణాలు అందజేసి, ఆ బస్సులు ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు వివరించారు. భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ.. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మెన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్డీవో సన్యాసయ్య, డీఆర్వో ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ..?




(మొదటిపేజీ తరువాయి)

ఒరియాన్ విల్లాలోని రాజ్ పాకాల ఇంట్లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ రాజ్ పాకాల లేకపోవడంతో కొద్ది సేపు ఎదురుచూశారు. అనంతరం అతను తన సోదరుని ఇంట్లో ఉన్నట్టు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లిన ఎక్సైజ్ పోలీసులకు అక్కడా రాజ్ పాకాల ఆచూకీ లభించలేదు. అతను పరారీలో ఉన్నట్టు సమాచారం. కాగా, రాజ్ పాకాల సోదరుని ఇంట్లో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క, సుమన్ తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా దాడులు నిర్వహిస్తారని బీఆర్ఎస్ నేతలు పోలీసులను ప్రశ్నించారు. దాంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. కేటీఆర్ బంధువులు తమ ఇంట్లో వ్యక్తిగతంగా పార్టీ చేసుకున్నారని తెలిపారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా తమ పార్టీకి సంబంధించిన కుటుంబ సభ్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తనిఖీలు నిర్వహించమని ఏ చట్టం చెప్తుందో పోలీసులు చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ కక్షలకు తమ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు.

జన్వాడ ఫాంహౌస్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది

- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి. కమలాసన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జన్వాడ ఫాంహౌస్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి. కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రాత్రి సైబరాబాద్ పోలీసులతో కలిసి ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా జన్వాడా వద్ద రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌పై దాడి చేయగా 22 మంది పురుషులు, 18 మంది మహిళలు లిక్కర్ పార్టీలో ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. 7.1 లీటర్ల స్వదేశీ మద్యం, 0.450 (ఎంఎల్) నాన్‌పేయిట్ లిక్కర్, 11 ఐఎంఎఫ్ఎల్ బాటిళ్లు, 11 కేఎఫ్ అల్ట్రా బీర్లను ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. అబ్కారీ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఈవెంట్ నిర్వహించినట్టు తెలిపారు. తెలంగాణ అబ్కారి యాక్ట్1968 కింద చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. తదుపరి విచారణలో పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయని తెలిపారు.

హామీల అమలు కోసం ఉద్యమాలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. మహాసభలకు 22జిల్లాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న 18 రకాల సమస్యలపై తీర్మాణాలు చేశారన్నారు. వికలాంగుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలనీ, నవంబర్ నాలుగు నుంచి రాష్ట్రంలో జరుగుతున్న కులగణనలో వికలాంగుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ల అమలుతో పాటు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలనీ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, ప్రయివేట్ సంస్థల్లో ఐదు శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు అరికట్టాలనీ, దాడులు, వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ -2024 విధానంలో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేస్తూ విధానంలో సవరణలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో వికలాంగులకు అడ్మిషన్లు ఇవ్వాలనీ, ఉన్నత విద్యా సంస్థల్లో ఐదు శాతం సీట్లు వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి రుణాల యూనిట్స్ సంఖ్య ప్రతి మండలానికి 50 కేటాయించాలనీ, ఎలాంటి ష్యూరిటీ లేకుండా ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలనీ, వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక ప్రాంతాలను వికలాంగులకు అనుకూలంగా మార్చాలన్నారు. వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. , ఆర్‌సీఐ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు, అటిజం, హియరింగ్, స్పీచ్ తెరపి సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారా స్పోర్ట్స్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రాలు పొందేందుకు 2016 ఆర్‌పీడీ చట్టానికి సవరణలు చేయాలనే గెజిట్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మానసిక వికలాంగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనీ, 21రకాల వైకల్యాలకు ధృవీకరణ పత్రాలు ఇవ్వాలనీ, సదరం స్లాట్ బుకింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయలనీ, మహిళా వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు .

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర నూతన కమిటీ..

అధ్యక్షులుగా.. కె వెంకట్
ప్రధాన కార్యదర్శిగా ఎం అడివయ్య
కోశాధికారి ఆర్ వెంకటేశ్
ఉపాధ్యక్షులుగా సాయమ్మ, బి స్వామి, కె యశోద, ఎం బస్వారాజు, వి ఉపేందర్, ఎ లింగన్న, కె కాషప్ప, దశరథ్
సహాయ కార్యదర్శులుగా జె రాజు, కొనింటి నర్సిములు, పి బాలీశ్వర్, కె నాగలక్ష్మి, వై గంగాధర్, అరిఫా
గౌరవాధ్యక్షురాలుగా టి వరమ్మ ఎంపికయ్యారు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

- మూసీపై రేవంత్‌రెడ్డి ప్రణాళికను బయటపెట్టాలి
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడితప్పిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తి పెరిగిపోతున్నదని చెప్పారు. మూసీపై తన ప్రణాళిక ఏంటి? అసలు డీపీఆర్ ఏది? ఎన్ని భూములను అమ్ముతారు? తదితర ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమీ తేడా లేదని తేలిపోయిందన్నారు. ఇటు ఉద్యోగులు, అటు పోలీసులు, మరోవైపు ప్రజలు, రైతులు, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. పీఆర్సీ పై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. కానిస్టేబుళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీల హామీ విషయంలో నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్న తీరుగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితే బాగా లేదంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. మూసీ విషయంలో నల్లగొండ ప్రజలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన దోపిడీ..కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల కాలంలో తారాస్థాయికి చేరుకున్నదని ఆరోపించారు. రియల్టర్లను కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు, కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ శిఖండి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. రేవ్ పార్టీపైనా, రాష్ట్రంలో డ్రగ్స్ కేసులపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ ఫైల్స్ కేసీఆర్ కుట్ర అని పోలీసులే చెప్పారని తెలిపారు. గాంధీ స్మృతివనం అభివృద్ధి చేయడంపై తమకేం అభ్యంతరం లేదన్నారు. గాంధీ సామ్యవాద సిద్ధాంతాన్ని తాము కూడా నమ్ముతున్నామని చెప్పారు.

కేటీఆర్ బామ్మర్ది డ్రగ్స్ పార్టీపై లోతైన విచారణ జరపాలి

- ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ డ్రగ్స్ పార్టీపై లోతైన విచారణ జరపాలని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల తన స్వంత ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, విదేశీ మద్యంతో పార్టీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇది రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను ప్రోత్సహించేలా ఉందని ఆరోపించారు. ఈ డ్రగ్స్ పార్టీలో ఎంత పెద్ద వారైన వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుతో బాగుండాలని సీఎం రేవంత్‌రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఇలాంటి తరుణంలో కేటీఆర్ అండ్ బ్యాచ్ ఇలా రాష్ట్రాన్ని డ్రగ్స్‌స్టేట్‌గా చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో యువత ఆలోచించి ఎవరి పక్షానా ఉంటారో నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు.

ఇంద్రసేన్‌రెడ్డి మృతి పట్ల మహేష్‌కుమార్‌గౌడ్ సంతాపం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన్‌రెడ్డి మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన మరణం పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతి ప్రకటించారు.శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ తదితరులు సంతాపం ప్రకటించారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మొగుళ్ల రాజిరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డిని ఆ యూనియన్ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి నియమించారు. ఈమేరకు ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జనగామ జిల్లాకు చెందిన ఆయన ఇప్పటికే హైదరాబాద్ జలమండలి కామ్గార్ యూనియన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. భవిష్యత్తులో యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రాబోయే మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఎలాగైనా విజయాన్ని సొంతం చేసుకోవాలన్న వ్యూహంతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం అలవిగాని హామీలు కుమ్మరిస్తోంది. ఎడాపెడా అనేక ఉచిత పథకాలు ప్రకటిస్తూ ఓటర్లకు గాలం వేస్తోంది. వాటి అమలుతో రాష్ట్ర ఖజానాపై పడబోయే పెను భారాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం తన చేతిలో ఉన్నది కనుక మహాయుతి ఇప్పటికే అనేక ఉచిత పథకాలను అమలు చేస్తోంది. ముంబయిలోని ఐదు టోల్ బూత్‌లలో తేలికపాటి వాహనాలకు టోల్ ట్యాక్స్ నుంచి పూర్తి మినహాయింపు ఇస్తూ ఈ నెల 14న ఓ ప్రకటన విడుదల చేసింది.

మహాయుతి నిర్వాకం

మహారాష్ట్రలో 'ఉచితాల' ఎర | రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెనుభారం | పెరగనున్న ద్రవ్యలోటు

నిపుణుల హెచ్చరికలు బేఖాతరు

బడ్జెట్‌లోనే తాయిలాలు

ముంబయి : మహాయుతి ఇప్పటికే అనేక ఉచిత పథకాలను అమలు చేస్తోంది. బడ్జెట్‌లో పలు ఉచిత పథకాలు, కార్యక్రమాలను ప్రకటించింది. ముఖ్యమంత్రి మఝీ లడ్కీ బహిన్ యోజన పథకం కింద 21-60 సంవత్సరాల మధ్య వయస్కులైన అర్హులైన మహిళలందరికీ నెలకు రూ.1,500 అందజేస్తామని తెలిపింది. దానితో పాటు మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని చెప్పింది. 7.5 హార్స్ పవర్ వరకూ సామర్థ్యమున్న వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపింది. ఈ ఉచిత విద్యుత్‌తో రాష్ట్రంలోని 44 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతారు.

హెచ్చరికలు బేఖాతరు

ఓటర్లను ఆకర్షించేందుకు రాష్ట్రాలలో వివిధ పార్టీలు తాయిలాలు ప్రకటించడం సర్వ సాధారణంగా జరుగుతున్నదే. ఎన్నికలకు ముందు పలు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాల కారణంగా ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారాన్ని గురించి విశ్లేషకులు, నిపుణులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కానీ వాటిని ఎవరూ పట్టించు కోవడం లేదు. రెవెన్యూ ఖాతా నుండి పెట్టే ఇలాంటి ఖర్చుల కారణంగానే మూలధనపు వ్యయం విషయంలో రాష్ట్రాలు ఆచితూచి స్పందించాల్సి వస్తోంది. అంతిమంగా ఈ పరిణామం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.



పెరిగిన ద్రవ్య లోటు

గత సంవత్సరంలోనూ, ఈ ఏడాది ఇప్పటి వరకూ పది రాష్ట్రాలలో ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలోనూ ఎన్నికలకు ముందు ప్రభుత్వాలు కొత్త ఉచిత పథకాలు ప్రవేశపెట్టాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అవన్నీ ఇదే సూత్రాన్ని పాటించాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా... ఈ ఆరు రాష్ట్రాలు సార్వత్రిక ఎన్నికల తర్వాత 2024-25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్లను ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ఇంకా రాలేదు. తెలంగాణ మినహా మిగిలిన రాష్ట్రాలు తమ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) లక్ష్యాలలో ద్రవ్య లోటును పెంచాయి. ఈ పెరుగుదల జీఎస్‌డీపీలో సగటున 0.3 శాతంగా ఉన్నదని ఎమ్కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే సంస్థ తన తాజా నివేదికలో తెలిపింది.

తప్పని మార్కెట్ రుణాలు

మహారాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌ను సమర్పించింది. జూన్ 28న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. తాత్కాలిక బడ్జెట్‌లో ద్రవ్య లోటును 2.3 శాతంగా చూపగా పూర్తి బడ్జెట్‌లో అది 2.6 శాతానికి పెరిగింది. అధిక రెవెన్యూ ఖర్చు కారణంగానే ద్రవ్య లోటు పెరిగిందని ఎమ్కే సంస్థ చెప్పింది. 2024-25 బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాలకు రూ.96,000 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ ఆదాయంలో 55 శాతం జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకే పోతోంది. మూలధనపు వ్యయం సహా ప్రభుత్వ విచక్షణతో కూడిన ఖర్చుకు మిగిలింది 26 శాతమే. మహారాష్ట్ర మూలధనపు వ్యయం ఇప్పటికే చాలా తక్కువగా ఉంది. ఉచితాల కారణంగా ఇది మరింత పడిపోయే అవకాశం ఉన్నదని ఎమ్కే సంస్థ హెచ్చరించింది. 2024-25 బడ్జెట్ అంచనాలలో పెద్దగా మార్పులు లేవు. దీంతో ఉచిత పథకాల అమలు కోసం మార్కెట్‌లో అప్పులు చేయక తప్పని పరిస్థితి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో భారీగా రుణాలు తీసుకునే అవకాశం ఉంది.

పెరుగుతున్న రెవెన్యూ లోటు


సంక్షేమ పథకాలకు కేటాయింపులు పెరిగిన కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ అంచనాల కంటే మహారాష్ట్ర లోటు నిష్పత్తులు అధికంగా ఉంటాయని ఇండియా రేటింగ్స్ అండ్ రిసెర్చ్ సంస్థ కూడా తెలిపింది. ప్రస్తుత బడ్జెట్‌లో ద్రవ్య లోటు జీఎస్‌డీపీలో 2.6 శాతం, రెవెన్యూ లోటు 0.5 శాతం ఉండవచ్చునని అంచనా. రాష్ట్ర ప్రభుత్వం రూ.20,500 కోట్ల రెవెన్యూ లోటును చూపిస్తోంది. ముఖ్యమంత్రి మహిళా లడ్కీ బహిన్ యోజనకు రూ.25,000 కోట్లు, సామాజిక న్యాయానికి రూ.4,317 కోట్లు, ప్రజారోగ్యానికి, ఇతర సంక్షేమ చర్యలకు రూ.4,185 కోట్ల కేటాయింపులు కూడా కలుపుకుంటే రెవెన్యూ లోటు జీఎస్‌డీపీలో 1.3 శాతానికి చేరుకుంటుందని ఆ సంస్థ వివరించింది.

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ సూచీలో

అట్టడుగున భారత ర్యాంకు

180 దేశాలలో 176వ స్థానం

న్యూఢిల్లీ : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ సూచీ (గ్లోబల్ నేచర్ కన్జర్వేషన్ ఇండెక్స్) 2024లో భారత ప్రదర్శన దారుణంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాలకు ఇందులో ర్యాంకులు కేటాయించగా.. భారత్ 176వ స్థానంలో ఉన్నది. 100కు గానూ 45.5 స్కోర్ మాత్రమే సాధించిన భారత్ అట్టడుగున నిలిచింది. ఈ జాబితాలో భారత్ తర్వాత స్థానాల్లో కిరిబాటి(180), టర్కీ(179), ఇరాక్ (178), మైక్రోనేషియా(177) దేశాలున్నాయి. భూమి నిర్వహణ, జీవ వైవిధ్యం, పాలన, సామర్థ్యం, భవిష్యత్తు పోకడలు ఎదుర్కొంటున్న ముప్పులు వంటి అంశాలను ఈ సూచికలో పరిగణలోకి తీసుకుంటారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షను సమతుల్యం చేయటంలో ప్రతీ దేశం సాధించిన పురోగతిని ఇందులో అంచనా వేస్తారు. ఇజ్రాయెల్‌కు చెందిన బెన్-గురియన్ యూనివర్సిటీ ఆఫ్ నెగెవ్, లాభాపేక్షలేని వెబ్‌సైట్ బయోడీబీలు దీనిని రూపొందించాయి. జీవ వైవిధ్యానికి పెరుగుతున్న ప్రమాదాలు, భూమి అసమర్థ నిర్వహణ కారణంగా భారత్ అత్యల్ప ర్యాంకుకు కారణమని సూచీ పేర్కొన్నది. పట్టణ, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల కోసం భూమార్పిడి 53 శాతానికి చేరినందున స్థిరమైన భూ వినియోగ పద్ధతులు అవసరమని పరిశోధకులు చెప్పారు. వ్యవసాయం, పట్టణీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధితో



ఆవాసాలు కోల్పోవటం వంటి అనేక అంశాలు దేశ జీవ వైవిధ్యానికి ప్రమాదాలు కలిగిస్తున్నాయని కూడా వారు అన్నారు.

దేశంలో 2001 నుంచి 2019 మధ్య కొనసాగుతున్న అటవీ నిర్మూలన కారణంగా 23,300 చదరపు కిలోమీటర్లలో చెట్ల స్థలం పోయిందని పేర్కొన్నది. భారత్ భయంకరమైన జీవ వైవిధ్య సవాళ్లతో పాటు మంచి అవకాశాలనూ ఎదుర్కొంటున్నదని పరిశోధకులు చెప్పారు. 1970ల చివరి నుంచి రెట్టించిన జనాభా కారణంగా దేశ జీవవైవిధ్య సంపద నిరంతరం ముప్పులో ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే నిబంధనలను తయారు చేయటం, పర్యావరణ పరిరక్షణకు నిధుల కేటాయింపు, సమర్థవంతమైన పరిరక్షణ చర్యలను ప్రోత్సహించటం ప్రభుత్వాల అంకితభావంపై ఆధారపడి ఉంటుందని పరిశోధకులు సూచిస్తున్నారు.

---

29 మంది
సంయుక్త కార్యదర్శుల నియామకం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అధికార యంత్రాంగంలో భారీగా మార్పులు చేసింది. వివిధ శాఖల్లో 29 మంది సంయుక్త కార్య దర్శులను నియమించింది. ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ (ఐడీఏఎస్), ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్స్ (ఐఆర్ఎస్ఈఈ), ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ (ఐఏ అండ్ ఏఎస్), ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) సహా పలు కేంద్ర సర్వీసుల్లో పనిచేస్తున్న అధికారులను కీలకమైన సంయుక్త కార్యదర్శి స్థాయి పోస్టుల్లో నియమించింది. ఈ మేరకు సిబ్బంది మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఐడీఏఎస్ అధికారులు ప్రవీణ్ కుమార్ రాయ్, రాకేష్ కుమార్ పాండే, ఐఆర్ఎస్ఈఈ అధికారి రాజేష్ గుప్తాలను హోం శాఖలో సంయుక్త కార్యదర్శులుగా నియమించారు. 1999 బ్యాచ్ ఐఏ అండ్ ఏఎస్ అధికారి రాజ్‌కుమార్ సీఆర్‌పీఎఫ్‌లో డైరెక్టర్ (ఫైనాన్స్) అయ్యారు. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి భావనా సక్సేనాను సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ సీఈఓగా నియమించారు.

క్రోనిజానికి ఉదాహరణ

● అవినీతిపరులను రక్షించటానికి పెద్ద సిండికేట్ ● మాధవి బచ్ స్కాంపై రాహుల్

న్యూఢిల్లీ : సెబీ చైర్‌పర్సన్ మాధవి బచ్ స్కాం క్రోనిజానికి ఉదాహరణ అని కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ ఆరోపించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. సంస్థలు నిర్వీర్యమై, క్రోనిజం చేతుల్లోకి వెళ్లినపుడు ఏం జరుగుతుందో తెలియజెప్పే ఒక ఉదాహరణ మాధవి బచ్ కుంభకోణం అని రాహుల్ చెప్పారు. తాను హాజరుకాలేనని మాధవి పూరి బచ్ చెప్పటం, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) తన సమావేశాన్ని వాయిదా వేసిన కొన్ని రోజుల తర్వాత రాహుల్ నుంచి ఈ వ్యాఖ్యలు రావటం గమనార్హం. సామాన్య భారతీయులను, వారి పెట్టుబడులను రక్షించే బాధ్యతను కలిగి ఉన్నవారు.. వారి బాధ్యతలను రద్దు చేసుకున్నారు. విస్తృతమైన అవినీతి, అక్రమాలకు



పాల్పడుతున్నారు. ఈ సమస్యలను కాంగ్రెస్ లేవనెత్తుతున్నది. అనేక స్కామ్‌లను పరిశోధించి, వాస్తవాన్ని బయట పెడుతున్నది. సంస్థాగత పతనం ఆశ్రితవాదాన్ని ప్రోత్సహించింది" అని రాహుల్ తెలిపారు. ఈ కుంభకోణంలో ఇప్పటి వరకు వచ్చిన సమాచారం కొంత మాత్రమేననీ, అవినీతిపరులను రక్షించే ఆటలో పెద్ద సిండికేట్ ఉన్నదని ఆయన అన్నారు. మాధవి బుచ్, ఆమె భర్త ధావల్ బచ్‌లు అదానీ సైఫనింగ్ కుంభకోణంలో వాడిన అస్పష్టమైన డొల్ల సంస్థలలో వాటా కలిగి ఉన్నారని యూఎస్ ఆధారిత హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై పీఏసీ.. సెబీ చీఫ్‌ను ప్రశ్నించనున్నది. ఈ నేపథ్యంలో సెబీ చీఫ్, ఆమె భర్తపై వరుస ఆరోపణలను చేస్తున్నది. అయితే, కాంగ్రెస్ ఆరోపణలను బుచ్, ఆమె భర్త తోసిపుచ్చారు.

మధ్యతరగతి కునారిల్లుతోంది !

ఎదుగూ బొదుగూ లేని ఆదాయం, వినియోగం

న్యూఢిల్లీ : గత కొంతకాలంగా మధ్యతరగతి ప్రజలలో ఆదాయం, వినియోగం... ఈ రెండూ ఎదుగూబొదుగూ లేకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా స్థిరంగా ఉంటున్నాయని నెస్లే ఇండియా సీఎండీ సురేష్ నారాయణన్ చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కంపెనీ అమ్మకాల్లో వృద్ధి బాగా పడిపోయిందని ఆయన తెలిపారు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న తమ వంటి వినియోగ వస్తువుల పరిశ్రమలన్నీ మధ్యతరగతి ప్రజలపైనే ఆధారపడ్డాయని, అయితే ఇప్పుడు ఆ తరగతి కుంచించుకుపోతోందని అన్నారు. కంపెనీ త్రైమాసిక వృద్ధి గణాంకాలను విడుదల చేస్తూ సురేష్ నారాయణన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అనేక త్రైమాసికాలుగా ఈ మాంద్యం కొనసాగుతూనే ఉన్నదని, ఇది అసాధారణమని ఆయన చెప్పారు. ఏషియన్ పెయింట్స్ సీఈఓ అమిత్ సింగ్లే మేలో విశ్లేషకులు, మదుపుదారులతో మాట్లాడుతూ జీడీపీ గణాంకాలపై సందేహాలు వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో వివిధ రంగాల పనితీరును అవి ప్రతిబింబించడం లేదని తెలిపారు. అయితే ఆ మరునాడే కంపెనీ ఒక ప్రకటన చేస్తూ తమ సీఈఓ





మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చింది. ఏదేమైనా కొంతకాలంగా చాలా మంది సీనియర్ కార్పొరేట్, మార్కెట్ విశ్లేషకులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధిపై వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. పండుగల సీజన్ వచ్చిందంటే నూతన వాహనాల కొనుగోలుపై ప్రజలు బాగా ఆసక్తి చూపుతుంటారు. అయితే దసరా వెళ్లి, దీపావళి వస్తున్నా మధ్యతరగతి జీవులు పెద్దగా వాటి కొనుగోలుపై ఆసక్తి చూపడం లేదు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది దేశంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు 4-6 శాతం తగ్గాయి. ద్విచక్ర వాహనాల అమ్మకాలు కొంత మేర పెరిగినప్పటికీ 2018 స్థాయికి చేరలేదు. అధికారులు మాత్రం దీనికి వింత భాష్యం చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజల ఆదాయం పెరుగుతోందని, ద్విచక్ర వాహనాలు కాకుండా నేరుగా ఎస్‌యూవీలనే కొంటున్నారని వారు అంటున్నారు. ఈ వాదనను మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ చైర్మెన్ ఆర్‌సీ భార్గవ తోసిపుచ్చారు. ఎస్‌యూవీ అమ్మకాలు పెరుగుతున్న మాట నిజమేనని, అయితే సంపన్నులే వాటిని ఎక్కువగా కొంటున్నారని, మధ్యతరగతి వారు ఇప్పటికీ ఆదాయం పెరగక ఇబ్బంది పడుతూనే ఉన్నారని ఆయన చెప్పారు. గత దశాబ్ద కాలంగా గ్రామీణ ప్రజల ఆదాయం, వినియోగం స్థిరంగానే ఉంటున్నాయి. జీడీపీ వృద్ధి 7 శాతం దాటుతుందన్న అంచనాలు ఉన్నప్పటికీ కొన్ని నెలలుగా పట్టణ వినియోగంపై ఒత్తిడి పెరుగుతోంది. సుమారు దశాబ్ద కాలంగా వార్షిక వినియోగ వృద్ధి 3.5 శాతంగానే ఉంటోందని, ఇది జీడీపీ వృద్ధిలో సగమని ఎన్ఎస్ఎస్ఓ సర్వే చెబుతోంది. ఆదాయం, వినియోగం మాదిరిగానే గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు కూడా తగ్గిపోతోంది.

'న్యూల్యాండ్'లో చారిత్రాత్మక వేతన ఒప్పందం

సీఐటీయూ కృషితో రూ.14వేలతో పాటు ఇతర అలవెన్స్‌లు..

కార్మికుల ఆధ్వర్యంలో అభినందన సభ.. ● హాజరైన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-గుమ్మడిదల

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి పారిశ్రామికవాడలో ఉన్న న్యూలాండ్ పరిశ్రమలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు చారిత్రాత్మక వేతన ఒప్పందం జరిగింది. రూ.14వేల పెరిగిన వేతనంతో పాటు వీడీఏ పెంచడం, రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ లాంటి ఇతర సౌకర్యాలకు యాజమాన్యం అంగీకరించింది.

ఈ నేపథ్యంలో కార్మికులు ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేయగా.. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు, జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య, హెచ్ఆర్ జీఎం రవి, హెచ్ఆర్‌లు లక్ష్మణ్, ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. కార్మికుల ఐక్యతతోనే చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం జరిగిందని.. తమపై విశ్వాసంతో ఉన్న కార్మికులందరికీ జేజేలు తెలిపారు. రూ.14 వేలు



ఇతర అనేక సౌకర్యాల వేతన ఒప్పందం సాధించడం, వీడీఏ పెంచడం, రిటైర్మెంట్ బెనిఫిట్లు, అనేక కొత్త, కొత్త సౌకర్యాలు సాధించుకున్నట్టు చెప్పారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు సీఐటీయూలో చేరాలని.. కనీస వేతనాలను ఇచ్చేలా పరిశ్రమ యాజమాన్యాలతో మాట్లాడి సాధించుకుందామన్నారు. వేతన ఒప్పందం సందర్భంగా ఈ అభినందన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. అనంతరం కార్మికులు ముఖ్య అతిథులను శాలువా మేమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి జగన్నాథ్, పరిశ్రమలో సీఐటీయూ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జీ.శ్రీధర్‌రావు, జాయింట్ సెక్రటరీ టి.నరసింహగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.దేవేందర్, ట్రెజరర్ బి.రవి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్.వీరేశం, డి.హుస్సేన్, బి.గోపాల్ రెడ్డి, ఎ.కృష్ణయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభ తగ్గుతోందా?

బీజేపీ విజయానికి 56 అంగుళాల ఛాతీ అక్కర్లేదా?

మోడీ, షా ద్వయం ప్రాబల్యం తగ్గుముఖం!

కర్నాటక ఓటమి, హర్యానా గెలుపు ఇచ్చే సంకేతాలివే

అగ్రనాయకుల కంటే క్షేత్రస్థాయి బలాన్నే నమ్ముతున్న పార్టీ

మహారాష్ట్రలోనూ నరేంద్రుడి పాత్ర పరిమితమే?

బీజేపీ అంటే నరేంద్ర మోడీ, అమిత్ షా అన్నట్టుగా వ్యవహారాలు నడిచాయి. ఎక్కడ ఏ సీఎంను మార్చాలన్నా.. ఎవరికి టికెట్ ఇవ్వాలన్నా.. ప్రతీది వారిద్దరి సమ్మతంతోనే జరిగేవి. బీజేపీ పూర్తిగా మోడీ ఇమేజ్ పైనే ఎన్నికల బరిలో దూకేది. నరేంద్ర మోడీ పార్టీ గెలుపును తన భుజాలపై వేసుకుని ప్రచారం చేసేవారు. ఏ ఎన్నికల రాష్ట్రంలో చూసినా ఆయన ప్రసంగాలు, ఆయన ఫొటోలే దర్శనమిచ్చేవి. ఒకరకంగా ఈ ద్వయం పార్టీని పూర్తిగా తమ గుప్పెట్లోకి తీసుకున్నట్టే అనిపించేది. కానీ, ప్రస్తుత పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. మోడీ ప్రభ మసకబారుతున్నట్టుగా కనిపిస్తున్నది. ఓట్ల మెషిన్ అలసిపోయిందనే విశ్లేషణలు వస్తున్నాయి.

న్యూఢిల్లీ: మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో 75 రోజుల క్యాంపెయినింగ్‌లో మోడీ 200 ర్యాలీలు, రోడ్ షోలు చేపట్టారు, 80 ఇంటర్వ్యూలు ఇచ్చారు. మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో మోడీ, షాలు 26 రోజుల్లో 108 ర్యాలీలు, రోడ్ షోలు చేపట్టారు. కానీ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నడత మారింది. పార్లమెంటు ఎన్నికల సమయంలో హర్యానాలో మోడీ 10 ర్యాలీలు చేపడితే అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం నాలుగుకే పరిమితం అయ్యారు.

క్షేత్రస్థాయిలో బీజేపీ బలం చాలు

మోడీ హవా, ఆయన సంక్షేమ పథకాలపై ఎన్నికలకు పోకుండా స్థానిక సమస్యలు, కుల సమీకరణలను ప్రధానం చేసుకుని ఆ రాష్ట్ర బీజేపీ నాయకులు బరిలో పోరాడారు. ఒక రకంగా చెప్పాలంటే హర్యానా ఎన్నికల విజయం రాష్ట్ర నాయకులు సాధించినదే. హర్యానా సీఎం అగ్రనాయకుల కంటే కూడా స్థానిక బీజేపీ యంత్రాంగంపై ఎక్కువ ఆధారపడ్డారు. అగ్నివీర్ పథకం, సాగు చట్టాల కారణంగా మోడీ, షాలపై నెలకొన్న వ్యతిరేకతను ఆయన సమర్థవంతంగా అధిగమించగలిగారు. జాట్ల ప్రాబల్యంతో ఇతర వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై బీజేపీ నేతలు పని చేశారు. అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. హర్యానా బీజేపీ నాయకులు పార్టీకి ఒక కొత్త పాఠాన్ని కూడా నేర్పారు. అగ్రనాయకులు లేకున్నా ప్రతికూల పరిస్థితుల్లో కూడా పార్టీ విజయం సాధించగలదని చూపించారు. హర్యానా విజయం బీజేపీ అంతర్గత పరిణామాలను ప్రతిబింబిస్తున్నదని, మోడీ వ్యక్తిగత ప్రచారంపై కంటే పటిష్టమైన పార్టీ స్థానిక నెట్‌వర్క్‌పై ఎక్కువ ఆధారపడుతున్నట్టు వెల్లడవుతున్నదని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ పరిశోధకురాలు జ్యోతి మిశ్రా విశ్లేషించారు.

దశాబ్దకాలంగా పార్టీలో ఏ నిర్ణయమైనా మోడీ, షా ద్వయం కనుసన్నల్లోనే జరిగాయి. ఎందుకంటే పార్టీకి ఓట్లు మోడీ ముఖం చూసే పడుతాయని, కాబట్టి, ఆయన నిర్ణయాలే ఫైనల్ అనే ధోరణి ఉన్నది.

పార్టీ స్థానిక నాయకులంతా ఆయనకు ఉపకరించే పనిముట్లుగా మాత్రమే ఉండారు. వీరి హయాంలో సీఎం పోస్టుపై పోటీ ఎక్కడా ఉండేది కాదు. అనిల్ విజయ్, రావు ఇందర్జిత్ సింగ్‌లు పోటీ పడగా.. అమిత్ షా స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందంటే పరిస్థితులు ఎంతలా మారాయో అర్థం చేసుకోవచ్చు.

కర్నాటక చెప్పిందిదే

గతేడాది కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా స్థానిక సమస్యలే ప్రధాన భూమిక పోషించే సంకేతాలు వచ్చినా మోడీ అవేమీ పట్టించుకోకుండా విస్తృతంగా ప్రచారం చేశారు. మోడీ 19 ర్యాలీలు, తొమ్మిది రోడ్ షోలు చేయగా, అమిత్ షా 16 ర్యాలీలు, 15 రోడ్ షోలు చేపట్టారు. కానీ, బీజేపీ దారుణంగా ఓడిపోయింది.

మోడీ ప్రచార వివరాలు


లోక్ సభ ఎన్నికల్లో **200** ర్యాలీలు, రోడ్ షోలు

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో **4** ర్యాలీలకు పరిమితం

అప్పుడు హర్యానాలో **10** ర్యాలీలు, రోడ్ షోలు


మహారాష్ట్రలో కూడా పరిమితస్థాయిలోనే ప్రచారం

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో **19** ర్యాలీలు, రోడ్ షోలు పార్టీ ఓటమి...



గ్రాఫ్ పడిపోతున్నదా?

వచ్చే నెలలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి ఇక్కడ బీజేపీ మహావికాస్ అఘాడీ కూటమిని చీల్చి.. రెండు పార్టీల భాగాలను వెంట తెచ్చుకుంది. ఫలితంగా ఐదు ప్రధాన పార్టీలు ఇక్కడ హోరాహోరీగా పోటీ పడనున్నాయి. ఇక్కడ మోడీ అవసరం పెద్దగా కనిపించడం లేదు. గత లోక్ సభ ఎన్నికల్లో ఆయన విస్తృత ప్రచారం చేసినా ఇక్కడ ప్రతిపక్ష కూటమే ఎక్కువ సీట్లు సాధించింది. మోడీ మాటల్లో తరచూ వినిపించే కుటుంబ పాలన, అవినీతి, పాకిస్తాన్, రాహుల్ పై విసుర్లు వంటివన్నీ పెద్దగా ప్రభావం చూపడం లేదు. లోక్ సభ ఎన్నికల్లో 400ల సీట్ల టార్గెట్ పెట్టుకుని చేతులు కాల్చుకున్న మోడీ ద్వయం టీడీపీ, జేడీయూలపై ఆధారపడక తప్పనిస్థితి ఏర్పడింది. మొదట్లో ఆయన ఇచ్చిన హామీలతో ఉప్పొంగిన ప్రజలు ఇప్పుడు అవి నీటిమూటలేనని తేలిపోవడంతో ఆసక్తి చూపడం లేదు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం పెట్టుకుని ఇంకా కలలు కనే పరిస్థితుల్లో ప్రజలు లేరు. దైనందిన జీవితంలో నిత్యం ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాల కోసం చూస్తున్నారు. పదేళ్ల పాలన తర్వాత సహజంగా ఏర్పడే వ్యతిరేకతతోపాటు అన్ని చోట్లా ఆయనే కనపడ్డా మార్పు పెద్దగా లేకపోవడంతో ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నదనే విశ్లేషణలు ఉన్నాయి. ఫలితంగానే మోడీ గ్రాఫ్ పడిపోతున్నదనే చర్చ జరుగుతున్నది.



వెదురువనం మరలా పుష్పిస్తుంది

అనుభవించే ఆకలి దప్పులకన్నా
ఆశ్రయమిచ్చే అడవి తల్లి నీడే మిన్నంటూ
తలపోసే ఆదివాసీ సమూహాలను
తమ సొంత పౌరులని తలవక!
అభివృద్ధి సాకుతో విధ్వంసక విధానాలతో
చెట్టుకొకటి పుట్టకొకటిగా చెల్లాచెదురు చేస్తున్నారు
నిలువనీడలేకుండా నిరాశ్రయులను గావిస్తూ
నిధి నిక్షేపాలను నిలువునా దోచేస్తున్నారు



ఇదేమని ప్రశ్నించిన పాపానికి రక్తపుటేరులు పారిస్తున్నారు!
ఆశ్రమ వాతావరణం నెలకొన్న తపోవనాల్లో అరాచకం సృష్టిస్తున్నారు
కనీస మానవహక్కులను కాలరాస్తున్నారు!
కూలిన గోడలతో కునారిల్లుతున్న దండితారణ్యం
కుమిలి కుమిలి శోకిస్తోంది
మధురగానాలకు పులకించే బృందావనం
నెత్తుటి గాయాలతో కుమిలి కుమిలి రోదిస్తోంది
పుల్లలు పుల్లలుగా విరువబడ్డ పూర్వ వేణువు!
కంటికి మింటికి ధారగా కన్నీటితో జ్వలిస్తోంది
బెదురులేని వెదురువనం మరలా పుష్పించడానికి
కాలమెంతో పట్టదని సహనంతో నిరీక్షిస్తోంది!
ఢంకామోత వినే క్షణం దగ్గర్లోనే ఉందని
మాయాజూదం మరిక మానుమని పాచికల్ని మరిమరి హెచ్చరిస్తోంది!!

- కరిపె రాజ్‌కుమార్, 8125144729

సమాజ చైతన్య దీప్తి



'సభలచే రాణించిన వాడు కాదు, సభలను రాణింపజేసిన మనిషి. వాడు చరిత్రకారుడే కాదు వాడు స్వయంగా ఒక చరిత్ర' అంటూ కాళోజీచే కీర్తించబడిన తెలంగాణ వైతాళికుడు వట్టికోట ఆళ్వార్ స్వామి. నిరంకుశ ప్రభువులను జయించడానికి ప్రజా విప్లవం మినహా మరో దారేది లేదని, భావజాల వ్యాప్తి ద్వారానే ప్రజావిప్లవం రాగలదని, అందుకు అధ్యయనమే బలమైన పునాది వేయగలదని, అధ్యయనశీలురే ప్రాపంచిక బోధనలు చేయగలరని ప్రగాఢంగా నమ్మి గ్రంథ ప్రచురణ, పంపిణీలను పూనికతో చేపట్టిన మహనీయుడు వట్టికోట ఆళ్వార్ స్వామి.

అఖండ భారతంలో హైదరాబాదు రాష్ట్రంలో రాచరికం కొనసాగడాన్ని నిరసించి తదనుగుణ ఇతివృత్తాలనెంచుకొని ఉత్కృష్ట రచనలు వెలువరించిన మహా సృజనకారుడు వట్టికోట ఆళ్వార్‌స్వామి. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులు మరల ఆ చీకటి రోజులనే తలపిస్తున్నాయి. పురోగమనంలో అభివృద్ధి ఫలాలు అందుకోవాల్సిన దేశాన్ని తిరోగమనంలోకి నెడుతున్న పాలకుల తీరుకు వ్యతరేకంగా ప్రజా సాంస్కృతిక విప్లవం తీసుకురావడమే ఇప్పుడు మనముందున్న కర్తవ్యం. దీనికి వట్టికోట మనకెంతో ప్రేరణనిస్తారు.

తెలంగాణ గ్రామీణ గర్భంలో ఒక చారిత్రక సందర్భంలో జరిగిన పరిణామాలను అత్యంత వాస్తవికంగా ప్రతిభావంతంగా రెండు నవలల్లో చిత్రించిన వట్టికోట ఆళ్వారుస్వామి, క్షేత్రస్థాయి సామాజికార్థిక సంబంధాలను ప్రతిఫలింపజేశారు. నవలా రచయితగా 'రామప్ప రభస' లాంటి రచనలు ఆళ్వారుస్వామి ఆలోచనల్ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. 'జైలు లోపల కథలు'లో నేరం - శిక్ష, నేరాన్ని చూసే పద్ధతి, నేరస్తులలో వచ్చే సంక్షోభం గురించి అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రస్తుత పాలకులలో కూడా నేరాన్ని చూసే పద్ధతి వేరుగానే ఉంది. అంతేకాదు అన్యాయమైన ఆరోపణలతో ప్రజాజీవితంలో ఉండే వారిని జైలు లోపలికి పంపుతున్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. ప్రశ్నించడం కూడా నేరంగా మారిపోయిన దుర్భర వ్యవస్థలోకి మనం నెట్టబడి ఉన్నాం.

వట్టికోట రచయితగానే కాదు, నిత్యం ప్రజల సమస్యలపై పోరాటాం చేసేవారు. నగర ప్రాంతంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శ్రమించారు. 1944లో గుమస్తాల సంఘాన్ని నెలకొల్పి వెట్టి చాకిరీకి దగ్గరగా బతుకులీడుస్తున్న కార్మికులకోసం వారానికొక సెలవు దినాన్ని, ఇతర రాయితీలను పోరాటం చేసి సాధించారు. వారి కోసం 'గుమాస్తా' పత్రికనైతం నడిపారు. 1946లో హైదరాబాదులోని రిక్షాలను నిజాం సర్కారు రద్దు చేయడానికి సిద్ధమైందని తెలిసిన వెంటనే రిక్షా కార్మికులందరిని ఏకం చేసి, ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే దాక పోరాటం చేశారు. రైల్వేశాఖ తాత్కాలిక ఉద్యోగులను తీసివేసినప్పుడు ఆళ్వార్‌స్వామి వారితో కలిసి ఉద్యమం కొనసాగించారు. వట్టికోట కేవలం రచయితే కాదు పోరాటశీలి కూడా. ఏదైనా ఒక ప్రజాసమస్య ముందుకు వస్తే కేవలం దాన్ని తమ రచనలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావడం ఒకటే తన పని అని ఆళ్వార్ స్వామి భావించలేదు. ఆ భాధితుల పక్షాన నిలబడి పోరాటలకూ వెనుదీయలేదు.

1938 నుంచి 1961లో చనిపోయే వాటి వరకు తెలంగాణ చైతన్యానికి, పోరాటానికి అనునిత్యం పాటుబడ్డ నిస్వార్థత్యాగి ఆళ్వారుస్వామి. ఆయన కథలు, నాటికలు, నవలలు రాశాడు. మొదటి నవల దేశోద్ధారక గ్రంథమాల తరపున 1955 జనవరిలో ప్రచురితమయింది. దాని పేరే 'ప్రజల మనిషి'. ఈ

> ప్రజాస్వామ్య భావన, దోపిడీ దురాగతాలపై తిరుగుబాటు, స్వాతంత్ర్యేచ్ఛ ఆళ్వారు స్వామి రచనల్లో త్రివేణీ సంగమంలా అమరాయి. రచన కోసమే రచనలు చేసినవాడు కాదు, రాజకీయాల కోసమే రాజకీయాలు మాట్లాడినవాడు కాదు. ప్రజల దీన, హీనస్థితిని కళ్లారా చూసి హృదయం చలించి ప్రజల పక్షాన పెన్ను, గన్ను పట్టిన వాడాయన. దొడ్డి కొమురయ్య అమరత్వం, కడివెండి సంఘటన ఆయనలో మరింత సమరశీలతను నింపినై. అభ్యుదయ రచయితల సంఘ స్థాపనలో ఆళ్వార్‌స్వామి కృషి విస్మరించరానిది.

నవలలో తెలంగాణ జనసామాన్యంతో పాటు, సర్వ సామాన్యంగా అందరూ మాట్లాడే భాషను సంభాషణల్లో రాశారు. 'గంగు' నవల 'ప్రజల మనిషి'కి కొనసాగింపు, గంగు నవలలో కమ్యూనిస్టు పార్టీ తెచ్చిన చైతన్యం, పోరాట స్ఫూర్తి వర్ణించబడినాయి. వట్టికోట వారు ఎక్కడ ఉన్నా అక్కడి దుర్వ్యవస్థను_బాగు చేయాలని తపన పడ్డాడు. జైలులో వున్న పరిస్థితులను చూసి స్పందించారు. ఆయన జైలులో ఉన్న ఖైదీల జీవిత నేపథ్యం చేత చలించిపోయి వట్టికోట 'జైలు లోపల' కథలను రచించారు. ఈ కథలు నిజంగా జరిగిన సంఘటనలు. నిజమైన జీవితాల చేత ప్రేరణను పొంది రాసిన కథలే. కొన్ని కథల్లో ఖైదీల సామాజిక జీవితం నేపథ్యం అయితే, కొన్ని కథల్లో రాజకీయ పరిణామాలు నేపథ్యంగా వున్నాయి. 1946-51లో జైలులో వున్నప్పుడు రాసిన కథలను 1952లో 'జైలు లోపల' పేరుతో దేశోద్ధారక గ్రంథమాల 13వ ప్రచురణగా అంటే జైలు నుంచి విడుదల కాగానే గ్రంథమాలను పునరుద్ధరించి, దాని తరుపున ఈ కథల సంపుటిని ప్రచురించారు. దీనిలో ఆరు కథలు ఉన్నాయి. ఇవి గాక 'సుజాత స్రవంతి, తెలుగుతల్లి' మొదలైన పత్రికల్లో 'ధర్మారాజు' వంటి కలం పేర్లతో వట్టికోట రాసిన కథలు 15 దొరుకుతున్నాయి.

ప్రజాస్వామ్య భావన, దోపిడీ దురాగతాలపై తిరుగుబాటు, స్వాతంత్ర్యేచ్ఛ ఆళ్వారు స్వామి రచనల్లో త్రివేణీ సంగమంలా అమరాయి. రచన కోసమే రచనలు చేసినవాడు కాదు, రాజకీయాల కోసమే రాజకీయాలు మాట్లాడినవాడు కాదు. ప్రజల దీన, హీనస్థితిని కళ్లారా చూసి హృదయం చలించి ప్రజల పక్షాన పెన్ను, గన్ను పట్టిన వాడాయన. దొడ్డి కొమురయ్య అమరత్వం, కడివెండి సంఘటన ఆయనలో మరింత సమరశీలతను నింపినై. అభ్యుదయ రచయితల సంఘ స్థాపనలో ఆళ్వార్‌స్వామి కృషి విస్మరించరానిది. 'గోలకొండ, మీజాన్, తెలుగు తల్లి, తెలంగాణ' పత్రికలకు పని చేసిన అనుభవం ప్రజాసమస్యలను ఎట్లా ఎత్తి చూపాలో నేర్పింది. పరిసరాలు, పరిస్థితులు వ్యక్తులను ప్రభావితం చేస్తాయి. పేదరికం పోరాట పటిమను నేర్పుతది అనడానికి వట్టికోట మనకో మంచి ఉదాహరణ. ఒక విద్యావంతుడు తన సమాజం గురించి ఎలా ఆలోచించాలో అలా ఆలోచించారు. ఒక ప్రజా పక్షపాతి సమాజానికి ఏమేం చేయవలసి ఉంటుందో అవన్నీ చేసారు. తెలంగాణ సాంస్కృతిక వైతాళికుడు మన వట్టికోట.

(నవంబర్ 1న వట్టికోట ఆళ్వార్ స్వామి 109వ జయంతి సందర్భంగా)



- అనంతోజు మోహన్ కృష్ణ
8897765417

చరిత్ర బాటలో కవిత్వ చరణాలు

డా॥ సి.నారాయణరెడ్డి ప్రజా సంబంధాలను, మానవ బంధాలను గౌరవించిన వ్యక్తి. సినారె తమ సమకాలికులైన రచయితల మీద, నెహ్రూ వంటి గొప్ప రాజకీయ నాయకుల మీద, సినీ ప్రముఖుల పట్ల అవినాభావ అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ రాసిన 55 కవితా ఖండికలను గంగ, డా॥జె.చెన్నయ్య సంయుక్తంగా సంకలనం చేసి 'సమన్వితం' అన్న పుస్తకాన్ని వారి 93వ జయంతి సందర్భంగా వెలువరించడం అభినందనీయం.

ఈ కవితాఖండికలు చదివిన ఎవరికైనా రెండు అంశాలు స్ఫురిస్తాయి. ఒకటి - కవితా వస్తువుగా మారిన సాహితీమూర్తి మూర్తిమత్వం. రెండు - వారి పట్ల వ్యక్తమైన భావాల మాధ్యమంగా సినారె మూర్తిమత్వం. దాశరథి, సినారె అన్నదమ్ములుగా మెలిగినవారు. ఆయనమీద 1953లో రాసిన 'కవితాలోక ప్రభానీరధీ' అన్న కవితను సినారె పద్యాలలో రాయడమే సముచితం. ఎందుకంటే దాశరథి పద్యకవిగానే సుప్రసిద్ధులు. పద్యకవిత్వ ప్రాగల్భ్యం వల్లనే 'మహాకవి' బిరుదును పొందగలిగారు. ఉర్దూ మాధ్యమంలో డిగ్రీ వరకు చదువుకున్న సినారె దాశరథి కవితలను 'మహోల్కా సముజ్వలకాంతి స్ఫురదగ్ని గీతికాలు' అంటూ ప్రౌఢ సమాసం ద్వారా కవిత్వ ధ్యేయమైన సమాజ ప్రయోజన కాంక్షను ప్రకటించడం అద్భుతం. 'అగ్ని' శబ్దం 'అగ్నిధార'ను గుర్తుచేస్తుంది.

'అతిమసృణమైన నీ/ అమృత హృదయములోని/ సంగీతమే చెంగలించు' అంటూ విశ్వనాథ 'కిన్నెరసాని' ప్రవాహంలో తన రసగంగను సమ్మిళితం చేశారు సినారె. మరోమాట - కిన్నెరసాని ఏరు తెలంగాణ ప్రాంతంలో ప్రవహించే నది. అందుకే ఈ అభినందన కవితలో ఆత్మీయ స్పర్శ అనుభూతమవుతున్నది.

'అరుణార్కుడు గోర్కీ' అన్న గేయ కవితలో కమ్యూనిస్టు భావజాలాన్ని స్ఫురింపజేసే 'విప్లవసాహితికి ఓనమాలు దిద్దిన' వాడిగా, 'నిరుపేదల నిట్టూర్పులను సుడిగాడ్పులుగా మార్చి'న వాడిగా ఆ మహా రచయితకు నివాళులర్పించారు సినారె.

శ్రీశ్రీ షష్టిపూర్తి సందర్భంగా రాసిన 'సరిసిరిపాప' గేయకవితలో 'ధనస్వామ్య మల్లాడిపోవగా/ జనస్వామ్యమర్రెత్తి చూడగా/ ఘనఘనాఘన స్వనగళమ్ములో/ గర్జించిన ప్రళయోర్జితమూర్తికి 'షష్టిపూర్తి'యట' అంటూ 'మహాప్రస్థానం'లో ప్రకటితమైన శ్రీశ్రీ సామ్యవాద కవిత్వ స్వరూప స్వభావాలకు అక్షరరూపమిచ్చారు సినారె. మరోకవితలో - 'అతడు నడిస్తే నడిచాయి వేయి ఊళ్లు/ అతడు అరిస్తే అరిచాయి కోటి నోళ్లు' అంటూ శ్రీశ్రీకి వున్న అపారమైన జనాదరణను గూర్చి పేర్కొన్నారు. మగ్దూం మహియుద్దీన్ మరణించినప్పుడు రాసిన సంతాపగీతంలో 'సమీరకాహళీస్వరాలలో/ సమరగీతం మ్రోగినప్పుడల్లా నీవు వినిపిస్తావు మక్దూం' అంటూ ఆ మహాకవి జీవలక్షణాన్ని ఎలుగెత్తి చాటారు.



ప్రజాగాయకుడు గద్దర్ మీద హత్యాయత్నం జరిగినప్పుడు 'పాటను కాల్చేస్తారా' అన్న కవిత రాశారు. గద్దర్‌ను పాటగా భావించి 'ఎక్కడ దోపిడి వుంటే/ అక్కడ తొడగొట్టింది' అని అనడమే కాక, 'ఏ చెరలో తొక్కేసిన/ ఎర్రగ ఎగిరే పతాక' అంటూ నిర్బంధాలకు జంకని సమున్నత వీరునిగా గద్దర్‌ను వర్ణించారు. పై కవితలే కాదు భగత్‌సింగ్ వంటి వ్యక్తిత్వాల మీద రాసిన కవితలలో కూడా సినారె వామపక్ష భావజాల పక్షపాతిగా కనిపిస్తారు. అందుకే 'భగత్‌సింగు చరితం ప్రగతి శీల భరితం/ తిరుగబడిన క్రాంతిసేన తీసుకున్న శపథం'.

'అతడు ప్రతాపరెడ్డి...' అన్న పద్యంలో సురవరం వారిని సూర్యునిగా అని అనగలిగారు. స్నేహితునిగా నిరూపించిన సినారె పద్యం అనితర సాధ్యం.

జవహర్‌లాల్ నెహ్రూ పట్ల సినారెకు వున్న అభిమానం దేశభక్తి ప్రేరితం. ఆయన మరణవార్తకు తట్టుకోలేక రాసిన గేయకవితల పరంపర ఆ తర్వాత 'జాతిరత్నం' (1967) పేరిట ఒక సంపుటిగా వెలువడింది.

'గాంధీజీ స్వప్నఫలం/ గంగలో కలిసెనయ్యా/ విశ్వంభర కంటిపాప/ వెలుగే మాసినదయ్యా' (పిడుగుపాటు) అంటూ నెహ్రూ రాజకీయ విశ్వాసాలలోని సగభాగం శాంతి అహింసల గాంధేయవాదం ఆయన మరణంతో ప్రమాదంలో పడ్డదంటున్నారు. ఇక మరో సగభాగం రష్యా ప్రభావంతో రూపుదిద్దుకున్న సోషలిజం జీవలక్షణంగా అభివృద్ధి ప్రణాళికలు రచించిన సంగతి విదితిమే.

'ఆ పడమర ఈ తూరుపు/ నీ పలుకుల పందిరిలో/ కొంగులు ముడివేసుకున్న/ బంగరు కామ్మమాది' అంటూ దిగంతాల దాకా శాంతిదూతగా వెలిగిన నెహ్రూ శకాన్ని స్వర్ణయుగంగా భావించడం గొప్ప నివాళి.

కాళోజీ, గోపీచంద్, బుచ్చిబాబు, మాధవశర్మ వంటి అగ్రేసరులను గూర్చి చలన చిత్ర నటులను గూర్చి, సంగీత విద్వాంసులను గూర్చి రాజకీయ నాయకులను గూర్చి సందర్భానుసారంగా సినారె రాసిన కవితలు చరిత్రకారులకు కూడా పనికివస్తాయి. సినారెను సమన్వయవాదిగా నిరూపించే ఈ కవితలను వెతికిపట్టుకుని కాలక్రమంలో పేర్చి పుస్తకంగా ప్రచురించిన సంపాదకులది మంచి పరిశోధన.




- అమ్మంగి వేణుగోపాల్,
9441054637

పిల్లల కోసం రంగుల కథల జండా

'దేశమంటే మట్టి కాదోయ్ - దేశమంటే మనుషులోయ్!' అన్న గురజాడ వారి గేయం పసి మనస్సుల్లో సైతం దేశం పట్ల ప్రేమను, గౌరవాన్ని కలిగిస్తుంది. మువ్వన్నెల జెండాకు సలాం కొట్టిస్తుంది. చేయి చేయి పట్టుకుని కలిసి నడిచే స్ఫూర్తిని కలిగిస్తుంది. మనిషి అంటే ఇలా నడుచుకోవాలన్న మార్గాన్ని చూపిస్తుంది. కారణాలు ఏవైనా నేడు మనం ఇలాంటి గేయాల్ని పాడుకోవటం ఆపేశాం. దేశమంటే మనుషులన్న సంగతి కూడా మర్చిపోయామేమో అనిపిస్తుంది. 'దేశమంటే వ్యవస్థ'గా చూసే స్థాయికి మనం పురోగమించాం. వ్యవస్థలో పని చేసే యంత్రాలుగా కాలచక్రంలో పడి తిరుగుతున్నాం. ఏ అసాంఘిక ఘటనో, ప్రకృతి వైపరీత్యాలో, ఉగ్రవాద దాడులో జరిగినప్పుడు మాత్రమే ఉలిక్కిపడతాం. మనకేదైనా అయితేనన్న భయమే మనం మనుషులమన్న సంగతి గుర్తుచేస్తుంది. అప్పుడు సమాజంలో మంచిచెడుల గురించి, దేశ స్థితిగతుల గురించి, ముఖ్యంగా పిల్లల భవిత గురించి మాట్లాడతాం. అప్పుడు మాత్రమే దేశమంటే మట్టి కాదని... మనుష్యులని గుర్తుకొస్తుంది. ఆ మనుష్యులలో మనం కూడా ఉన్నామని మరిచిపోతాం. దేశ పౌరుల హక్కుగా ప్రభుత్వాల్ని దుయ్యబడతాం. వ్యక్తుల్ని దూషిస్తాం. దేశం పట్ల మన బాధ్యతని మాత్రం విస్మరిస్తాం.

మహావృక్షాలు సైతం మొక్క దశ నుండే ఎదుగుతాయి. సమాజంలో మంచిచెడులు కూడా అంతే! నేటి దేశ భవితను నిర్ణయించేది నిన్నటి బాల్యమే. బాల్యమే భావి జీవితానికి పునాది. అందమైన బాల్యం అంటే అడిగినవన్నీ కొనివ్వడం కాదు. రేపటి జీవితాన్ని స్వతంత్రంగా, బాధ్యతగా జీవించే భరోసానిచ్చే బాల్యాన్ని అందివ్వగలగాలి. అందుకే గురజాడ వంటి మహాకవులు బాల్యంలోనే పిల్లల మనస్సులో దేశభక్తికి బీజం వేసి, మువ్వన్నెల జెండాను చేత పట్టే పౌరులుగా చేయడం కోసం గేయాల రూపంలో బాలసాహిత్య సృజన చేశారు. బాల సాహిత్యం నేటి బాల్యంలో వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచితే రేపటి భవితలో విలువలను, విషయజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ఈ విషయాలన్నీటినీ దృష్టిలో పెట్టుకుని డా. అమరవాది నీరజ 'ఏడు రంగుల జెండా' కథల సంపుటిని బాలల చేతిలో పెట్టారు. దీనిని రచయిత్రి బాలల కోసం 'వినోదం, విజ్ఞానం, విద్య, వికాసం, విలువలు, వినయవిధేయతలు, విశాల దృక్పథం' అనే అంశాలను ఏడు రంగులుగా ఎంచుకుని ఈ కథల సంపుటిని ముస్తాబు చేశారు.



తెలుగునేల మీదే కాదు ఇవ్వాళ్ళ దేశ వ్యాప్తంగా అన్ని భారతీయ భాషల్లో బాల సాహిత్యం ఇప్పుడు బాగా వస్తోంది. ఇది బాలలకు, బాలల గురించి ఆలోచించే వారికి శుభవార్తే కాదు, చక్కని సందర్భం కూడా. ఇతర భాషల్లో ముఖ్యంగా ఇంగ్లీష్, బెంగాళీ, మలయాళం, మన పక్కనే ఉన్న కన్నడ భాషల్లో వస్తున్న వాటిలో ఎక్కువగా ఫాంటసీలను దాటి వాస్తవ సంఘటనలు, పిల్లలు ప్రతి రోజు వారివారి నిజ జీవితాల్లో చూస్తున్న సంఘటనలు ఇతివృత్తాలుగా ఉండడం వంటివి ఉంటున్నాయి. మానసిక శాస్త్రవేత్తలు, బాల సాహితీవేత్తల అభిప్రాయం ప్రకారం ఈ కోవలోని రచనలు బాలలను ఎక్కువగా ఆలోచింప జేయడమే కాక దృఢపరుస్తాయి కూడా. తెలుగులోనూ ఈ ట్రెండ్ ఇటీవల బాగా కనిపిస్తోంది.

కథ అంటే తమను నవ్వించాలని, మురిపించాలని, ముచ్చట్లు చెప్పాలని పిల్లలు ఆశ పడతారు. పేజీలో ఎనభై శాతం బొమ్మలతో పిల్లల్ని ఆకట్టుకునే చక్కని కథల పుస్తకం ఇది. కథలో వస్తువు పిల్లల మనసుని మెప్పించాలి. ఉగ్గుతో రుచి చూపిస్తేనే కదా అన్నానికి అలవాటు పడేది. కథను వినోదభరితంగా నడిపిస్తూ విషయ జ్ఞానాన్ని కలిగించేలా రాయడంలో రచయిత్రి నేర్పరితనం కనిపిస్తుంది. 'ఆటల్లో అరటిపండు' కథా శీర్షికతో పిల్లల్ని ఆకర్షించి కథలో ఒక పిల్లవాడి మనస్తత్వాన్ని ఆవిష్కరించారు. ఆటల్లో వచ్చే సమస్యను ఎదుర్కొనే రీతిని తార్కికంగా తెలియపరిచారు. ఇదే కదా నేటి పిల్లలు ప్రధానంగా నేర్చుకోవలసినది! ఆట పట్టిస్తూ ఏడిపించే వాళ్ళను ఎదుర్కోలేక, నలుగురితో కలవలేక అమ్మ కొంగుచాటున కన్నీళ్ళతో నిలబడుతున్న చిన్నారులెందరో ఉన్నారు. వాళ్ళకు ఇలాంటి కథల ద్వారా ధైర్యాన్నివ్వాల్సిన బాధ్యత మనపై ఉంది.

పిల్లల మనోవికాసానికి చదువుతో పాటు ఆటలూ అంతే ముఖ్యమనే విషయం అందరికీ తెలుసు. కానీ పిల్లల్ని ప్రోత్సహించే సంస్కృతి మాత్రం మన దగ్గర లేదు. ఒలింపిక్స్‌లో గెలిచిన వాళ్ళకు చప్పట్లు కొడతాం గానీ మనతో పాటు 'గెలుపు చప్పట్లు' వింటున్న పిల్లల గుండె చప్పుడు మనకు వినపడదు. వాళ్ళకు ఏ ఆట ఇష్టమో తెలియదు. ఎందులో నైపుణ్యం ఉన్నా మనకు అనవసరం. కాగితాల్లో కనపడే రాతలే వాళ్ళ రాతను నిర్ణయిస్తాయని ఈ సాంకేతిక యుగంలో కూడా నమ్ముతున్నాం. పిల్లల ఇష్టాన్ని ఒక్కసారి నమ్మి వాళ్ళను ఆటల్లో కూడా ప్రోత్సహించాలని తెలిపే 'గెలుపు చప్పట్లు' కథకు మనస్ఫూర్తిగా చప్పట్లు. మన కళ్ళ ముందు పుట్టిన పిల్లలకు ఏమీ తెలియదనే భ్రమలో గడపడానికే మనం ఓటేస్తాం. కానీ పెద్దవాళ్ళకు కూడా లేని సునిశిత పరిశీలన పిల్లలకుంటుంది. వాళ్ళ వ్యక్తికరణలో స్పష్టత ఉండదేమో గానీ ఆలోచనలు మాత్రం చాలా స్పష్టంగా ఉంటాయి. కుటుంబం అంటే అమ్మానాన్న మాత్రమే కాదు తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు కూడా ఉండాలనే ఒక పిల్లాడి ఆలోచనని కథగా మలిచి 'బహుమతి' రూపంలో పిల్లలకు అందించారు రచయిత్రి. ఉమ్మడి కుటుంబాల ఉనికి మన దేశ సంస్కృతికి పునాది అని పిల్లల్లో నాటుకుపోయే కథ.

రచయిత్రి నీరజ తెలుగు సాహిత్యంలో ఆధునిక అంశాలపై పరిశోధనలు చేసినప్పటికీ ప్రాయికంగా బాల సాహితీవేత్త. మాంటిస్సోరి నిపుణురాలు. తల్లిగా పిల్లల గురించి వాళ్ళ మనస్తత్వం గురించి అనుభవైకమే అయినప్పటికీ తాను చదివిన మనోవైజ్ఞానిక దృష్టి కోణాన్ని తన ప్రతి కథలో చూపిస్తారు. అంబాడే వయసులో పిల్లల్ని ముద్దు చేసినట్టు ఆడుకునే వయసులో గారం చేయం. వయసును బట్టి పెంపకంలో మార్పులు చోటు చేసుకుంటాయి. మనకు అవి పెద్ద మార్పులుగా అనిపించవు గానీ పిల్లల మనస్సులో పెను తుఫాన్లే సృష్టిస్తాయి. లేత మనసుల్ని ఒత్తిడి చేసి వాళ్ళను ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటి చిన్న చిన్న అభద్రతా భావాలను స్పృశిస్తూ సృజించిన కథ 'ఏడు రంగుల జెండా'. ఇందులో ఒడిదుడుకులను తట్టుకుని నిలబడితే ఇంద్రధనుస్సులా జీవితం మెరుస్తుందని చెప్పడం చాలా బాగుంది. ఇంకా ఎదుగుతున్న పిల్లల ఆలోచనలు, అపోహలు, భయాలు అన్నీటినీ విశ్లేషించి వాటికి సమాధానాలను కథల రూపంలో చెప్పిన నేర్పు మనకు ప్రతీ కథలోనూ కనిపిస్తుంది. రచయిత్రి ఉపాధ్యాయురాలు కావడంతో పిల్లల మనసుల్ని బాగా అర్థం చేసుకుని ఈ కథల సంపుటిని రూపొందించాంనడానికి నిదర్శనం.

ఎవరికివారే యమునా తీరే అన్న రీతిలో గడుస్తున్న మన దైనందిక జీవితాల వలన పిల్లలు కూడా ఒక్కరే గడపడానికి ఇష్టపడుతున్నారు. ఇతరులతో కలవలేకపోవడం, వాళ్ళ మాటే నెగ్గాలన్న పట్టుదలతో స్నేహలను కోల్పోయి ఒంటరితనంలో దొరకని సంతోషాన్ని వెతుకుతూ నీరసపడుతున్నారు. 'కలసి ఉంటే కలదు సుఖం' అనే పాత సామెతలో సారాన్ని 'మ్యాజిక్ పుస్తక' కథలో గమ్మత్తుగా చెప్పారు. పదేళ్ళు దాటిన పిల్లల సమగ్ర వికాసానికి అవసరమయ్యే ప్రతీ అంశాన్ని కథా వస్తువుగా ఎంచుకుని 'ఏడు రంగుల జెండా'ను అందంగా అలంకరించారు. ఏడేళ్ల వయసులో ఈ 'ఏడు రంగుల జెండా'ను చేత బట్టిన బాలలు రేపు మువ్వన్నెల జెండాను పట్టే బాధ్యతగల పౌరులవుతారానడంలో సందేహం లేదు. ఈ దిశగా తన అక్షరాన్ని, ఆలోచనలను, ఆశలు, ఆశయాలను బాలల పరం చేసిన, చేస్తున్న డా. అమరవాది నీరజ కథలు బాలలకు అచ్చంగా వెన్నుతట్టే మాటలు... దారిచూపే చుక్కలు.... రేపటి కోసం చూపునిచ్చే సులోచనాలు.



- డా. హారిక చెరుకుపల్లి
9000559913

సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంకలనానికై రచనలకు ఆహ్వానం

సోమేపల్లి వెంకటసుబ్బయ్య గారి వర్ధంతి సందర్భంగా వెలువరించబోయే ప్రత్యేక సంకలనానికై రచనలను ఆహ్వానిస్తున్నాం. సోమేపల్లితో వున్న అనుబంధాల్ని, సందర్భాలను వ్యాసాలుగా, కవితలుగా చేసిన రచనలను, ఫొటోలను నవంబరు 20 లోపు ఈమెయిల్: svsomepalli@gmail.com లేదా 8074779202 నెంబరుకు వాట్సాప్ లేదా రమ్యభారతి, పి.బి.నెం.5, 11-57/1-32, జె.ఆర్.కాంప్లెక్స్, రెండవ అంతస్తు, రజక వీధి, విజయవాడ-520001 చిరునామాకు పంపగలరు. **- సోమేపల్లి లిటరరీ ఫౌండేషన్**

నవంబర్ 3న కవిసమ్మేళనం

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు, తెలుగు భాషా సంస్కృతి శాఖ సంయుక్త నిర్వహణలో నవంబర్ 3న మధ్యాహ్నం 2గం.లకు రవీంద్ర భారతిలో కవి వారం-కవిత్వ తరగతి, కవి సమ్మేళనం జరుగుతుంది. ఈ సభలో నందిని సిధారెడ్డి 'వర్తమాన జీవితం - వచన కవిత నిర్మాణం' అంశం మీద ప్రసంగిస్తారు. కందుకూరి శ్రీరాములు, మామిడి హరికృష్ణ, బెల్లంకొండ సంపత్ కుమార్ పాల్గొంటారు. 39 మంది కవులు తమ కవిత గానాన్ని వినిపిస్తారు.

- కందుకూరిశ్రీరాములు, అధ్యక్షుడు, తెలంగాణ రచయియల సంఘం

మండల స్వామి సంస్మరణ సభ

దివంగత కవి రచయిత డా.మండల స్వామి సంస్మరణ, మిత్రులచే స్వామి కవిత్వ పఠనం ఈ నెల 30న సాయంత్రం 6.00 గం.లకు హైదరాబాద్ కవుల వేదిక సమావేశ మందిరం, విజయశ్రీ కాలనీ కమ్యూనిటీ హాల్, వనస్థలిపురంలో జరుగుతుంది. మండల స్వామి మిత్రులందరికీ ఆహ్వానం.

- ఏనుగు నరసింహారెడ్డి, 8978869183

కలలోనన్నా వచ్చి పో

పోత పోత నాయనా ఇంటి బాధ్యత నంతా
నా గుండెకు సిలలా కొట్టి పోయిండు
ఒక్కొక్కసారి దాన్ని పట్టుకొని వేలాడుతుంటే కొంచెం బాధ అయితుంది
ఐదేళ్లు ఒక్క తీరుగా ఉండయని చెప్పి
నా కంటి నిండా నీళ్లు నింపి పోయిండు
అందరికీ తెలివి ఉండదు బిడ్డ కలుపుకుపోవాలనే బోడు
ఎంత కలుపుతున్న విచ్చళ్ళ చేస్తున్రు గాని
ఒక్క పిండి అయి రొట్టె అయితలేదు
నలుగురు నాలుగు మాటలు అయినప్పుడు చెవిన పెట్టినట్టే ఉంటది
తర్వాత దురిపేసుకుంటరు నాతోని అయితలేదు నాయనా
నువ్వే ఒక్కసారి వచ్చిపో ఏమన్నా చెప్పిపో
నీ భయం లేకుండా పోయింది
నువ్వు లేవుగా అమ్మ కూడా లేదుగా ఎట్ల చేయాలనో ఏమో
పెత్తరమాస దినాలలో చెబుదామనుకొని
నువ్వు రాగానే సంతోషంలో అన్ని మర్చిపోయిన
కొంచెం కలలోనన్నా వచ్చి ఒక్క మాట చెప్పి పోరాదు

- గుండెల్లి ఇస్తారి, 9849983874

'నకిలీ'లతో క్వాలిఫైడ్ వైద్యుల కుమ్మక్కు..!

- అనుమతి క్వాలిఫైడ్.. వైద్యం నకిలీ..!
- ఉప్పల్, బోడుప్పల్‌లో తెలంగాణ వైద్య మండలి తనిఖీలు
- ఆర్ఎంబీ హాస్పిటల్, పలు క్లినిక్‌లపై వరుస దాడులు
- రిజిస్టర్ వైద్యులు.. నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్నట్టు గుర్తింపు
- మెడికల్ కౌన్సిల్ నుంచి పేర్లను తొలగించేంచే యోచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ వైద్య మండలి ఆదివారం ఉప్పల్, బోడుప్పల్‌లో తనిఖీలు చేపట్టింది. ఈ మేరకు పలు హాస్పిటల్స్, క్లినిక్‌లపై వరుసగా దాడులు నిర్వహించింది. నకిలీ వైద్యులతో చేతులు కలిపి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కొందరు క్వాలిఫైడ్ వైద్యుల బాగోతాన్ని బట్ట బయలు చేసింది. ఆర్ఎంబీ హాస్పిటల్‌లో అనస్థీషియా వైద్యుడు గుండె డాక్టర్‌గా చెలామణి అవుతున్న మోసాన్ని తెలంగాణ వైద్య మండలి వెలుగులోకి తీసుకొచ్చింది. మెడికల్ ఎథిక్స్ పాటించకుండా నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్న పలువురు క్వాలిఫైడ్ వైద్యులపై తెలంగాణ వైద్య మండలి చైర్మెన్ డాక్టర్ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేస్తున్న పలు హాస్పిటల్స్ అనుమతుల రద్దుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సిఫార్సు చేయనున్నట్టు తెలిపారు. పలు ఫిర్యాదులు అందడంతో తెలంగాణ వైద్య మండలి చైర్మెన్ డాక్టర్ మహేష్‌కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు వైద్య మండలి సభ్యులు డాక్టర్ నరేష్‌కుమార్, డాక్టర్ ప్రతిభాలక్ష్మితో కూడిన వైద్య బృందం శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

బోడుప్పల్ ఆర్ఎంబీ హాస్పిటల్‌లో..

బోడుప్పల్‌లోని ఆర్ఎంబీ హాస్పిటల్‌లో డాక్టర్ సుదర్శన్‌రావు అనస్థీషియాలో స్పెషలిస్ట్‌గా పని చేస్తూ, కార్డియాలాజిస్ట్ వైద్యునిగా చెలామణి అవుతున్నారు. అంతటితో ఆగకుండా గుండె సంబంధించిన స్కానింగ్‌లు చేయడమే కాక, ఆంజియోగ్రామ్ చేసి స్టంట్లు కూడా వేస్తునట్టు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ తనిఖీలు చేపట్టి ఆధారాలను సేకరించారు. ఆర్ఎంబీ హాస్పిటల్ యాజమాన్యం వద్ద డాక్టర్ సుదర్శన్‌రావుకు సంబంధించిన ఎలాంటి సర్టిఫికెట్స్ లేకపోవడం, హాస్పిటల్ సిబ్బంది కూడా ఆ డాక్టర్ పేరు తెలియదని తెలపడం గమనార్హం. గుండె సంబంధిత వైద్యులు డాక్టర్ కె.కె.రెడ్డి ఆధ్వర్యంలో 7 ప్రొసీజర్స్ చేసినట్టు స్వయంగా డాక్టర్ సుదర్శన్‌రావు ఒప్పుకోగా, రికార్డు బుక్‌లో గుండెకు సంబంధించిన 15 ప్రొసీజర్స్ ఉండటాన్ని విచారణ బృందం గమనించడంతోపాటు కేసు షీట్స్‌లో సంబంధిత గుండె వైద్య నిపుణుని పేరు లేకుండా డాక్టర్ సుదర్శన్ రావు రాసినట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించారు. అలాగే ఆర్ఎంబీ హాస్పిటల్‌లో స్కానింగ్ సంబంధిత రిపోర్టు, రికార్డులు కూడా సరిగ్గా లేవనీ, కొన్ని రిపోర్టులు రికార్డుల్లో లేకుండా తొలగించారనీ, ఇది పీసీపీఎన్‌డీటీ చట్ట వ్యతిరేకమని డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు.

పలు క్లినిక్‌లపై దాడులు.. నోటీసులు

బోడుప్పల్‌లోని పలు క్లినిక్‌లపై తెలంగాణ వైద్య మండలి దాడులు నిర్వహించింది. విజయ హెల్త్ క్లినిక్ అనుమతిని డాక్టర్ వంశీ పేరు మీద తీసుకుని హెూమియోపతి వైద్యులు డాక్టర్ శంకర్ ప్రాక్టీస్ చేస్తున్నట్టు గుర్తించారు. బుద్ధనగర్‌లో మహలక్ష్మి క్లినిక్‌లో డాక్టర్ రుషికేష్ పేరు మీద అనుమతి తీసుకుని నకిలీ వైద్యులు సత్యనారాయణ ప్రాక్టీస్ చేస్తున్నట్టు గుర్తించారు. అనుమతి లేకుండా హ్యాప్పీ చిల్డ్రన్స్ క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ పరమేష్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ మరో నకిలీ వైద్యులు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి సెంటర్ నిర్వహిస్తునట్టు తనిఖీల్లో గుర్తించినట్టు డాక్టర్ ప్రతిభాలక్ష్మి తెలిపారు. ఈ తనిఖీల్లో సేకరించిన ఆధారాలను కౌన్సిల్‌కి పంపించి డాక్టర్ సుదర్శన్‌రావుకు నోటీసు, నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్న టీజీఎంసీ రిజిస్టర్డ్ వైద్యులకు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నారు. విజయ హెల్త్ క్లినిక్, మహలక్ష్మి క్లినిక్‌లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి సిఫార్సు చేయనున్నట్టు తనిఖీ అధికారులు తెలిపారు.

కౌన్సిల్ నుంచి పేర్లు తొలగిస్తాం

రిజిస్టర్డ్ వైద్యులు నకిలీ వైద్యులను ప్రోత్సహించడం సరికాదు. వీరికి షోకాజ్ నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్టు నిర్ధారణ అయితే మెడికల్ కౌన్సిల్ నుంచి పేరు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న క్వాలిఫైడ్/రిజిస్టర్డ్ వైద్యులకు షోకాజు నోటీసులు ఇస్తాం.

తెలంగాణ వైద్య మండలి చైర్మెన్ డాక్టర్ మహేష్‌కుమార్



మరో 50 విమానాలకు బెదిరింపులు

14 రోజుల్లో 350 ఘటనలు

న్యూఢిల్లీ : విమాన బెదిరింపులను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నప్పటికీ... అవి కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం మరో 50 విమానాలకు బెదిరింపులు వచ్చాయి. గత 14 రోజుల్లో మొత్తంగా 350కిపైగా విమానాలు ఈ తరహా బెదిరింపులు ఎదుర్కొన్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తమ సంస్థకు చెందిన 15 విమానాలకు ఆదివారం బెదిరింపులు వచ్చాయని, పూర్తిస్థాయి తనిఖీల అనంతరం సర్వీసులు కొనసాగాయని ఆకాశ ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఇండిగోకు చెందిన 18 విమానాలకు, 17 విస్తారా విమానాలకు ఇటువంటి మెసేజ్‌లు వచ్చాయి. కొన్నిరోజులుగా భారత్‌కు చెందిన విమానాలకు బూటకపు బాంబు బెదిరింపులు పెరగడంతో సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటి మంత్రిత్వశాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది.

వీటి వెనుక ఉన్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మరోసారి స్పష్టం చేశారు. బాంబు బెదిరింపు హెచ్చరికలు చేస్తున్న వ్యక్తులు విమానాల్లో ప్రయాణించకుండా చేసేందుకు నో ఫ్లయిర్ జాబితాలో చేర్చేందుకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ చట్టంలో మార్పులు చేయబోతున్నట్టు సమాచారం.

లౌకికవాదం, సామాజిక న్యాయమే మా సిద్ధాంతం

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తాం. పెరియార్ ఇవి రామస్వామి, కె.కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలి అమ్మాళ్ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకెళ్తాం. రాజకీయాల్లో ఫెయిల్యూర్స్, సక్సెస్ స్టోరీలు చదివాక.. నేను నా కెరీర్‌ని పీక్‌లో వదిలేసి మీ అందరిపై అచంచలమైన విశ్వాసాన్ని ఉంచి మీ విజయ్‌గా ఇక్కడ నిలబడ్డా. రాజకీయ అనుభవం లేదంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ అమితమైన ఆత్మవిశ్వాసంతో మనం సర్పం (రాజకీయం)తో ఆడుకునే పిల్లల్లాంటివాళ్లం" అని అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అరియలూరులో నీట్ విద్యార్థిని అనిత ఆత్మహత్య ఉదంతాన్ని గుర్తు చేస్తూ నీట్‌పై తమ పార్టీ వ్యతిరేక వైఖరిని ఈ సందర్భంగా ప్రకటించారు. సినిమా కెరీర్‌లో అత్యున్నత స్థాయిని వదిలేసి ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చా. నేను సినిమాల్లోకి వచ్చినప్పుడు కూడా నన్ను అవమానించారు. అయినా, కఠోర శ్రమ, ధైర్యంతో ఈ స్థాయికి చేరుకున్నా. ఎంజీఆర్, ఎన్టీఆర్ సైతం ఇదే విధమైన విమర్శలను ఎదుర్కొన్నారు. కానీ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వారు ప్రభంజనం సృష్టించారు. ప్రతి ఓటు ఎంతో శక్తిమంతమైనది.. మా పార్టీ తమిళనాడు రాజకీయాలపై బలమైన ప్రభావం చూపుతుంది" అని అన్నారు. "రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపిస్తారని పూర్తిగా విశ్వసిస్తున్నాం. ఒకవేళ ఏవైనా పార్టీలు పొత్తు పెట్టుకోవాలనుకుంటే.. వారికి అధికారంలో భాగస్వాముల్ని చేస్తాం" అన్నారు.

సభా వేదికపై ఆ పార్టీ నేత ప్రొఫెసర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తమిళగ వెట్రి కళగం పార్టీ సిద్ధాంతాలు, విధానాలను వివరించారు.. "పుట్టుకతోనే మనుషులంతా సమానం. సమ సమాజాన్ని సష్టించడమే పార్టీ లక్ష్యం. దీంతో పాటు సెక్యులరిజం, రాష్ట్ర స్వయంప్రతిపత్తి, సమ్మిళిత అభివృద్ధి, ద్విభాషా విధానం, అవినీతిపై పోరాటం, తిరోగమన ఆలోచనల తిరస్కరణ, డ్రగ్స్ రహిత తమిళనాడు వంటివి ప్రధాన అంశాలు"గా పేర్కొన్నారు. అనంతరం మరో నేత కేథరిన్ మాట్లాడారు.

సీపీఎస్‌ను రద్దు చేయండి

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వానికి ఆర్థికభారం కాని సీపీఎస్‌ను రద్దు చేయాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం కోరింది. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, రాష్ట్ర కోశాధికారి వెంకట్ నారాయణ రెడ్డి, సహాధ్యక్షులు మధు బాబు కోదండరాంకు విన్నవించారు. ఆర్థికభారం లేని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దుతో ఉద్యోగులకు ప్రతి నెల కట్టవలిసిన కంట్రిబ్యూషన్ ఉండదనీ, దీనితో ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల లాభం ఉంటుందని వారు చెప్పారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు సహకరించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57/4, 57/5 ప్రకారం 01.09.2004 కు ముందే విడుదలైన ఉద్యోగ ప్రకటనల ద్వారా నియమించబడిన డీయస్సీ-2003 ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేసే విధంగా ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. దీని అమలుతో కేంద్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగుల వాటా ఉద్యోగులకు, ప్రభుత్వం వాటా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు వస్తాయని వారికి తెలిపారు.

కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కలెక్టర్‌కు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ బ్యూరో హైదరాబాద్

సంగారెడ్డి కలెక్టర్‌పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయటం తగదనీ, వెంటనే కలెక్టర్‌కు క్షమాపణలు చెప్పాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన వ్యక్తులే మహిళా అధికారుల పట్ల అసభ్య పదజాలంతో మాట్లాటం తగదని హితవు పలికారు.

చట్టం తన పని తాను చేస్తోంది

- అబ్కారి శాఖ మంత్రి జూపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చట్టం తన పని తాను చేస్తోందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జన్వాడ వద్ద కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌పై దాడి కేసుకు సంబంధించి మంత్రి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిర్యాదు వచ్చినప్పుడు సోదాలు చేయడం పరిపాటేనని తెలిపారు. ఫామ్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఎలాంటి అనుమతి ఎక్సైజ్ శాఖ నుంచి తీసుకోలేదని చెప్పారు. ఈ దాడుల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (విదేశీ మద్యం) స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

ఎడిటర్స్ గిల్డ్ అధ్యక్షుడిగా అనంత్‌నాథ్

న్యూఢిల్లీ : ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కారవాన్ మ్యాగజైన్ ఎడిటర్ అనంత్‌నాథ్ వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మాజీ ఔట్‌లుక్ ఎడిటర్ రూబెన్ బెనర్జీ, కోశాధికారిగా ది ట్రిబ్యూన్ మాజీ సీనియర్ అసోసియేట్ ఎడిటర్ కెవి ప్రసాద్ ఎన్నికైనట్లు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు

- హామీలు అమలు చేయలేకనే మా కుటుంబాలపై దాడులు
- గృహ ప్రవేశ ఫంక్షన్ రేవ్ పార్టీ ఎలా అవుతుంది
- సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక



నవతెలంగాణ బ్యూరో హైదరాబాద్

ఎన్ని కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటం ఆగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తన బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్ దాడి కేసుకు సంబంధించి ఆయన ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 11 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, మూసీ సుందరీకరణ, ఆరు గ్యారెంటీల అమలు, బంధువులకు అక్రమ కాంట్రాక్టులు కట్టబెట్టడం లాంటి అంశాలపై తమ పార్టీ నేతలు, కార్యకర్తలు చేస్తున్న పోరాటం తట్టుకోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలో నడుస్తామే తప్ప ఎవరికి తలవంచమని స్పష్టం చేశారు. తాము లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పలేక కుటుంబ సభ్యులు, బంధువుల మీద కేసులు పెట్టి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "రాజ్ పాకాల ఉంటున్నది ఫామ్‌హౌస్ కాదు. ఆయన కట్టుకున్న సొంత ఇల్లు. గృహప్రవేశం చేసి బంధువులకు చిన్న దావత్ ఇచ్చారు. 70 ఏండ్ల వయసున్న వారి నుంచి రెండేండ్ల పసిపిల్లలున్నారు. అలాంటప్పుడు అది రేవ్ పార్టీ ఎలా అవుతుంది. ఉదయం అబ్కారీ శాఖ అధికారులు ఎలాంటి డ్రగ్స్ దొరక లేదని స్వయంగా చెప్పారు. 14 మందిలో ఒకరికి పాజిటివ్ వచ్చింది. ఆయన ఎక్కడ డ్రగ్ తీసుకున్నారో విచారణ చేయాల్సింది పోయి అందరికి అంటగట్టడం దుర్మార్గం. రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ సర్కార్ చౌకబారు చర్యలకు పాల్పడుతున్నది" అని కేటీఆర్ విమర్శించారు.



దేశ సంస్కృతికి వేదిక స్వదేశీమేళా

- పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ సంస్కృతి, సంప్రదాయాలకు వేదిక స్వదేశీమేళా అని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వదేశీమేళాలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అపారమైన చారిత్రక వైభవాన్ని, ఘనమైన సాంస్కృతిక వైరుధ్యాన్ని ఒకే చోట ఏర్పాటు చేయడం వల్ల ప్రజల్లో సుహృద్భావ వాతావరణం పెంపొందడానికి దోహద పడుతుందని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ కళావృత్తులు, చేతివృత్తులు ఒకే వేదిక పంచుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి పలు స్టాళ్లను సందర్శించి, వివిధ రాష్ట్రాలకు చెందిన వారితో ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీశ్‌బాబు, భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ జి రమేష్‌గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేన్‌రెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత కో కన్వీనర్లు సిద్దుల అశోక్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

- అక్కడే ట్విట్టర్ టిల్లు, కుటుంబసభ్యులున్నట్టు సమాచారం
- సుద్దపూసను తప్పించారనే వార్తలు
- సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాజీధోరణి ఎందుకు? : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బామ్మర్ది జన్వాడ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీలా సుద్దపూస ట్విట్టర్ టిల్లు ఇదేంది? అని కేటీఆర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఆ ఫామ్‌హౌస్ లోనే కేటీఆర్, అతని కుటుంబ సభ్యులున్నట్టు సమాచారముందని తెలిపారు. ఆ సుద్దపూసను కావాలనే కేసు నుంచి తప్పించారనీ, తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాజీరాజకీయాలకు పాల్పడటమని సిగ్గుచేటని విమర్శించారు. సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాష్ట్ర సర్కార్‌కు రాజీధోరణి ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతోసహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలనీ, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

సీసీ ఫుటేజీ సమాచారం ధ్వంసం కాకుండా చూడాలని కోరారు. ట్విట్టర్ టిల్లు నాచారంలో సొంత డ్రైవింగ్ స్టంటేంది? డ్రైవర్‌ను 20 కి.మీల దూరంలో ఉంచి సొంత డ్రైవింగ్ స్టంట్ ఎందుకు? అని ప్రశ్నించారు. ఆదివారం ఈ మేరకు బండి సంజయ్‌కుమార్ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడానేతలతో సహా రేవ్ పార్టీలో ఉన్నవాళ్లందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్న కొందరు అందులో ఉన్నట్టు తెలిసిందన్నారు. హెూంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌తో ఉన్న దోస్తీ వల్లే ట్విట్టర్ టిల్లును వదిలేశారా? అని నిలదీశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా? అని ప్రశ్నించారు. ట్విట్టర్ టిల్లుకు, ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే తెలంగాణలో డ్రగ్స్ తీసుకునే స్వేచ్ఛ నిచ్చారా?అని నిలదీశారు.

అక్కడున్న టవర్ లొకేషన్స్ ను గుర్తించాలనీ, కేటీఆర్‌సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిని తప్పించిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, గొర్రెల స్కామ్‌ల మాదిరిగానే 'రేవ్ పార్టీ' కేసును నీరుగారుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర సర్కార్‌కు దమ్ముంటే రేవ్ పార్టీలో పాల్గొన్న 35 మంది పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలంటూ పేదల ఇండ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన కేటీఆర్ ఫాంహౌస్‌ను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్‌లో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హెూటల్ కు తరలించారని ఆరోపించారు.

ఇంటర్ పరీక్ష ఫీజులు పెంచొద్దు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇంటర్ పరీక్ష ఫీజులను వంద శాతం పెంచాలనే ఇంటర్‌బోర్డు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి, కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతమున్న రూ. 500 ఉన్న ఫీజును 1500 వరకు పెంచాలని ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో ఈ పరీక్షలు రాస్తున్న 9 లక్షల మంది విద్యార్థులకు ఇది భారంగా మారుతుందని తెలిపారు. ఫీజును పెంచకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఇంటర్ విద్యార్థులతో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బెటాలియన్ పోలీసులపై సస్పెన్షన్ ఎత్తేయాలి

వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బెటాలియన్ పోలీసులపై సస్పెన్షన్ ఎత్తేయాలనీ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేశ్, ఆనగంటి వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, టి.నాగరాజు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుళ్లపై పనిభారం పెంచుతూ తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని వారి కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి బాధలు చెప్పుకుంటే కానిస్టేబుళ్లపైనా, వారి కుటుంబ సభ్యులపైనా నిర్బంధాలు ప్రయోగించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. తాజా ప్రభుత్వ జీవోతో టీజీఎస్పీ సిబ్బందిపై పనిభారం పెరుగుతున్నదనీ, దీనివల్ల వారి కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ బెటాలియన్ పోలీసుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ, వారిపై సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

బెటాలియన్లలో నిరసన తారాస్థాయికి..

39 మంది కాదు.. మమ్మలందరినీ సస్పెండ్ చేయండి

- మా ఆందోళనకు రాజకీయాలతో సంబంధం లేదు : 12,17వ బెటాలియన్‌లలో కానిస్టేబుళ్ల నిరసన



నవతెలంగాణ - నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి/సిరిసిల్ల

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు కుటుంబాల నిరసనతో ప్రారంభమైన ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పనివేళలు లేకుండా వెట్టిచాకిరి చేపిస్తున్నారని, బందోబస్తు పేరిట నెల రోజులు కంపెనీకి అటాచ్ చేస్తారని, తమ హక్కుల్ని కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ కానిస్టేబుళ్ల నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న 13 బెటాలియన్లలో 8 బెటాలియన్లలో ఈ ఆందోళనతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న 39 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. తమ సమస్యల మీద ఆందోళన చేసిన వారిని సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని, వారిపై సస్పెండ్ ఎత్తివేయాలని, లేదా తమనూ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పలు జిల్లాల్లో నిరసనలకు దిగారు. నల్లగొండ, సిరిసిల్ల జిల్లాల్లోని 12, 17వ బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆదివారం ఆందోళనకు దిగారు. నల్లగొండ జిల్లాలోని 12 వ బెటాలియన్ గేటు ఎదుట కానిస్టేబుళ్లయూనిఫాం వేసుకుని నిరసనకు దిగారు. అనంతరం ఆ బెటాలియన్ కమాండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు రక్షకులుగా పోలీసులు ఉంటారని విధుల్లో చేరితే నిత్యం మట్టి పని, కూలీచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు 17వ బెటాలియన్ పోలీసులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వంపై తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, మా ఆందోళనకు రాజకీయాలతో సంబంధం లేదని తెలిపారు. పోలీసులందరికీ ఒకే విధానం ఉండాలని కోరుతున్నామని అన్నారు.

హారిస్ ఎన్నికైతే మూడో ప్రపంచ యుద్ధమే : ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష పదవికి కమలా హారిస్ గనుక ఎన్నికైతే అమెరికాను మూడో ప్రపంచ యుద్ధం వైపు నెడతారని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5 తేదీ దగ్గర పడుతుండడంతో ట్రంప్, హారిస్ మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చింది. శనివారం సాయంత్రం పెన్సిల్వేనియాలో ఓ ఎన్నికల ప్రచారసభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హారిస్‌ను అధ్యక్షురాలిని చేస్తే లక్షలాది జీవితాలతో జూదం ఆడినట్టే అవుతుందని, అమెరికా పిల్లలను యుద్ధానికి సిద్ధం చేసినట్టే అవుతుందని, ఆమె అసమర్థురాలని ట్రంప్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

ఎప్పటి మాదిరిగానే ఆయన అమెరికన్ జాతీయ వాదాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు కూడా చేశారు. అమెరికాపై దాడి జరిగితే అమెరికాలోని విదేశీ పౌరుల లక్ష్యంగా మిలిటరీ దాడులకు తాను ఆదేశిస్తానని అన్నారు. ఇదిలా వుండగా కమలా హారిస్‌కు హాలీవుడ్ నటుడు ఆస్కార్ విజేత లియోనార్డో డికాప్రియా మద్దతు తెలిపారు.

ఆందోళన చేసిన పదిమంది టీజీఎస్పీ సిబ్బంది డిస్మిస్

- ఉత్తర్వులు జారీ చేసిన ఏడీజీ

హైదరాబాద్: ఆందోళన చేసిన టీజీఎస్పీ సిబ్బందిని పోలీస్ శాఖ తొలగించింది. 10 మంది టీజీఎస్పీ సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తూ పోలీసుశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఏడీజీ సంజయ్ ఉత్తర్వులు జారీచేశారు.17వ బెటాలియన్(సిరిసిల్ల)కు చెందిన ఆరుగురు,12వ బెటాలియన్(అన్నేపల్లి)కుచెందిన ఇద్దరు,ఆరవ,మూడో బెటాలియన్‌కు చెందిన మరో ఇద్దర్ని తొలగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

టీజీఎస్పీ కానిస్టేబుళ్లసస్పెన్షన్లకు వ్యతిరేకంగా బెటాలియన్లలో నిరసనలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

39 మంది టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయటాన్ని వ్యతిరేకిస్తూ వివిధ బెటాలియన్లలో కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. గత వారం పాటు 'ఏక్ స్టేట్-ఏక్ పోలిసింగ్' నినాదంతో టీజీఎస్పీ కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే. కాగా, ఈ ఆందోళనలను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు.. టీజీఎస్పీలోని వివిధ బెటాలియన్లకు చెందిన 39 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీజీఎస్పీకి చెందిన వివిధ బెటాలియన్లలో కానిస్టేబుళ్లు, వారి కుటుంబీకులు ఆందోళన చేశారు. ముఖ్యంగా, బెటాలియన్ల కమాండెంట్ల కార్యాలయాల ముందు వీరి ఆందోళనలు కొనసాగాయి. చేస్తే.. తామందరినీ సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా కానిస్టేబుళ్లు చేసిన నినాదాలతో బెటాలియన్లు మార్మోగాయి. ఈ సందర్భంగా సస్పెన్షన్లను ఎత్తివేయాలని కోరుతూ తమ బెటాలియన్ల కమాండెంట్లకు వినతి పత్రాలనూ సమర్పించారు.

నేరుగా ఎదుర్కోలేక కుటుంబాలపై దాడులు

- మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీని నేరుగా ఎదుర్కోలేక కుటుంబాలు లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ క్యాడర్‌ను అక్రమంగా అరెస్టు చేయడంతో సహా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రతీకార రాజకీయాలు, ఫిరాయింపు వ్యూహాలను ఖండిస్తున్నాను. రాహుల్ గాంధీ 'మొహబ్బత్ కా దుకాన్' అసలు ముఖం పూర్తిగా బట్టబయలైంది" అని విమర్శించారు.

బాణసంచా దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

- హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో ఘటన

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



హైదరాబాద్ అబిడ్స్‌లో ఆదివారం రాత్రి ఓ టపాసుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గులకుంట మయూర్ పాన్‌షాప్ సమీపంలోని ఓ టపాసుల హోల్‌సేల్ షాప్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో 4 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొస్తున్నారు. మంటలు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ట్రాఫిక్ పోలీసులు వాహనాల మళ్లింపు చేపట్టారు. కాగా, బాణసంచా దుకాణానికి పక్కనే ఉన్న హోటల్‌కు మంటలు వ్యాపించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10కి పైగా ద్విచక్రవాహనాలు దగ్ధమయినట్టు సమాచారం. ఓ మహిళ గాయపడగా, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది.

పంజాబ్‌లో 105 కిలోల డ్రగ్స్ సీజ్

చండీగఢ్: పంజాబ్‌లో 105 కేజీల డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. సముద్ర మార్గంలో పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను తరలిస్తున్నట్టు ఇంటెలిజన్స్ వర్గాలకు సమాచారం అందడంతో .. పోలీసులు ఆపరేషన్ నిర్వహించినట్టు డీజీపీ గౌరవ్ పేర్కొన్నారు. స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని పెద్ద రబ్బరు ట్యూబ్‌లు, తుపాకులు, 105 కేజీల హెరాయిన్, 31.93 కేజీల కెఫిన్ అన్‌హైడ్రస్, 17 కేజీల డీఎంఆర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన డ్రగ్ స్మగ్లర్‌తో సంబంధం ఉన్న నవజ్యోత్ సింగ్, లవ్‌ప్రీత్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

అందరికీ ఆరోగ్యంలో కేరళకు తొలిస్థానం

- ప్రజారోగ్యం రూపురేఖలు మార్చుచేశాం : సీఎం విజయన్




అలప్పుజ : ఆధునిక చికిత్సా విధానాలు, పరికరాలను గుణాత్మకంగా మార్చడం ద్వారా అందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. కేరళలో ప్రజారోగ్య రంగం రూపురేఖలు మారిపోయాయని అన్నారు. అలప్పుజ జనరల్ హాస్పిటల్‌లో రూ.117 కోట్లతో నిర్మించిన బహుళ అంతస్తుల ఓపీ భవనం, పరికరాల వ్యవస్థలను ప్రారంభించిన సందర్భంగా సిఎం మాట్లాడారు. కోవిడ్ - 19 సమయంలో రాష్ట్రంలో అందించిన సేవలు, తమ ప్రభుత్వం గతంలోనూ, ఇప్పుడు కల్పించిన మౌలిక సదుపాయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేన్సర్ చికిత్స సౌకర్యాలు కల్పించడం ద్వారా సామాన్యులకు చికిత్స ఖర్చు తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ వైరాలజీలో ఇప్పటికే లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు భవనాలు, 14 అత్యాధునిక ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. భవన నిర్మాణం, వైద్య పరికరాలు, ఫర్నీచర్ కోసం ప్రభుత్వం కెఎఫ్‌బి నుంచి రూ.117 కోట్లు కేటాయించిందన్నారు. ఎంఆర్ఐ స్కాన్, సీటీ స్కాన్, మామోగ్రామ్, ఆధునిక పరికరాలతో కూడిన మెడికల్ ల్యాబ్ తదితరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ అధ్యక్షత వహించి ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రాన్ని మత్స్యశాఖ మంత్రి సాజి చెరియన్ ప్రారంభించారు. వ్యవసాయ శాఖ మంత్రి పి.ప్రసాద్ సిటి స్కానింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు.

జగన్‌కు బాబు పిచ్చి వీడలేదు : షర్మిల

అమరావతి : మాజీ సీఎం జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదని ఏపీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా ఆయనకు చంద్రబాబే కనిపిస్తున్నట్లుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా ఆమె ఆదివారం స్పందించారు. వైఎస్ఆర్ మరణానికి చంద్రబాబు కారణమైతే మీరు ఐదేళ్ల అధికారంలో ఉండి గాడిదలు కాశారా? అంటూ ప్రశ్నించారు. దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదన్నారు. దోషులను ఎందుకు శిక్షించలేదన్నారు. చంద్రబాబుతో నాకు ఎటువంటి వ్యక్తిగత సంబంధాలు లేవని, ప్రతిపక్ష నేతగా బాబును నా బిడ్డ పెళ్లికి పిలిస్తే... నా చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసిన మీలాంటి వాళ్లకు సభ్యతా సంస్కారం ఉందని ఎలా అనుకోవాలన్నారు.

మెట్రో రెండోదశకు లైన్‌క్లియర్

- డీపీఆర్‌కు మంత్రివర్గం ఆమోదం
- కేంద్ర ఆమోదమే తరువాయి..
- రూ.24,269 కోట్ల అంచనా వ్యయం
- 5 కారిడార్లలో 76.4 కిలోమీటర్ల నిర్మాణం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ మెట్రోరైల్ రెండోదశ ప్రాజెక్ట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. నగరం విస్తరిస్తున్న కొద్దీ ట్రాఫిక్ రద్దీ పెరగటంతో ఇప్పుడున్న మెట్రోరైల్‌ను ఇతర మార్గాలకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దానికోసం రూపొందించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను తాజాగా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేరకు రూ.24,269 కోట్ల అంచనాలతో నిర్మించనున్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం రాగానే పనులు మొదలుపెట్టి, వచ్చే నాలుగేండ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో మూడు కారిడార్లలో 69 కిలోమీటర్లు దూరం వరకు విజయవంతంగా సేవలు అందిస్తున్నది. దీన్ని రూ.22వేల కోట్ల వ్యయంతో ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో నిర్మించారు. ప్రస్తుత మెట్రో కారిడార్లలో రోజుకు దాదాపు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారు. రెండో దశ అందుబాటులోకి వస్తే, రోజుకు మరో 8 లక్షల మంది అదనంగా మెట్రోలో ప్రయాణిస్తారని అంచనా వేశారు.

మెట్రో రూట్ ఇలా...

ప్రస్తుతం మెట్రోరైల్‌లో మూడు కారిడార్లు ఉన్నాయి. రెండో దశలో ఐదు కొత్త కారిడార్లు ఉంటాయి.

- నాలుగో కారిడార్‌లో నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు 36.8 కి.మీ దూరం మెట్రోరైల్ నిర్మాణం చేపడతారు.
- ఐదో కారిడార్‌లో రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపొలిస్ వరకు 11.6 కి.మీ., నిర్మాణం జరుగుతుంది.
- ఆరో కారిడార్‌లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ., నిర్మాణమవుతుంది.
- ఏడో కారిడార్‌లో మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కి.మీ., నిర్మిస్తారు.
- ఎనిమిదో కారిడార్‌లో ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ., నిర్మాణం జరుగుతుంది.

నిధులు ఇలా...

మెట్రో రెండవ దశను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంతో చేపడతారు. ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.24.269 కోట్లు. దానిలో 30 శాతం అంటే రూ.7,313 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. 18 శాతం అంటే రూ.4,230 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. మిగతా 52 శాతం నిధులను నిర్మాణ సంస్థ రుణాలు ఇతర మార్గాల ద్వారా సమకూర్చుకుంటుంది.

మూసీ పేరిట రేవంత్‌రెడ్డి దోపిడీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- నాచారంలోని సివరేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సందర్శన



నవతెలంగాణ-కాప్రా

మూసీ సుందరీకరణ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం నాచారంలోని సివరేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మూసీ కలుషిత నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారో మీడియా ముఖంగా ప్రజలకు చూపించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. పేదల ఇండ్లను కూల్చివేసి, బస్టాండ్, మెట్రో స్టేషన్ ఎలా ఉంచుతారని ప్రశ్నించారు. మూసీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా, ఇండ్లను కోల్పోతున్న పేదలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.దక్షిణాసియాలోనే మొదటగా వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేసిన నగరంగా హైదరాబాద్ నిలిచిందని, ఇది కేసీఆర్ ఘనతేనని తెలిపారు. గతంలోనే రూ. 3800 కోట్లు ఖర్చు చేసి ఎస్టీపీలను నిర్మించామన్నారు. నగరంలో 57.5 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీకి పునరుజ్జీవం తేవాలంటే ముందుగా నీటిని శుద్ధి చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ సంకల్పించారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ మూసీ ద్వారా నల్లగొండకు మురుగు నీరు పంపితే, బీఆర్ఎస్ హయాంలో శుద్ధజలాలను పంపించే ప్రణాళికలను అమలు చేశామని చెప్పారు. బీఆర్ఎస్ కట్టిన ఇండ్లకు సున్నం వేసి తానే కట్టినట్టుగా గుంపు మేస్త్రీ సీఎం చెప్పుకొంటున్నారని విమర్శించారు. మూసీని శుద్ధి చేసేందుకు కొండ పోచమ్మ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను మూసీ నదికి అనుసంధానం చేయాలని నిర్ణయించినట్టుగా తెలిపారు. దీనికి 2023లోనే రూ. 1100 కోట్లతో మూసీ అనుసంధాన పనులు చేపట్టినట్టు చెప్పారు. ఇక ఎస్టీపీలు, బ్రిడ్జీలు, గోదావరి అనుసంధానంతో మూసీకి పునరుజ్జీవం పోసిందే బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. మూసీ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మెన్‌గా సుధీర్‌రెడ్డి ఉన్నప్పుడే పనులన్నీ దాదాపు పూర్తి చేశామని అన్నారు. అన్నింటికీ కలిపినా రూ. 25వేల కోట్లతో మూసీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. పేదల ఇండ్లను కూల్చి, అవినీతి మూటలు ఢిల్లీకి తరలిస్తామంటే ఊరుకునేది లేదన్నారు.

మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు

మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని, పేదలను రోడ్డుపై పడేసే లూటిఫికేషన్‌కు మాత్రమే తాము వ్యతిరేకమని కేటీఆర్ స్పష్టం చేశారు.బఫర్‌జోన్‌లో అనుమతులతో ఇండ్లు కట్టుకున్నవారిని కబ్జాదారులుగా సీఎం రేవంత్‌రెడ్డి ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మందిని రోడ్డున పడేసి, కోట్లాది రూపాయలు దోచుకుంటామంటే బీఆర్ఎస్ ఎలా మద్దతునిస్తుందని ప్రశ్నించారు.మూసీ పేరిట లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని సీఎంను ప్రశ్నించారు. అవసరమైతే రెండు దిక్కుల కరకట్టలు కట్టి,ఎవరికీ నష్టం లేకుండా చేయాలి గానీ, బఫర్ జోన్ జోలికి వెళ్లకూడదని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్య క్రమం అనంతరం 100కుపైగా ఎంబీబీఎస్ విద్యార్థు లకు ఫీజు మొత్తం చెల్లించి అండగా నిలబడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. ఎంబీబీఎస్ విద్యార్థులందరికీ కేటీఆర్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమ్మద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కేపీ.వివేకా నంద, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర రెడ్డి, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్‌పై దాడికి పలు దేశాల ఖండన

- పశ్చిమ దేశాలు మౌనం

టెహ్రాన్ : ఇరాన్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణపూరిత దాడిని పలు దేశాలు ఖండించాయి.పశ్చిమ దేశాలు మాత్రం మౌనం వహించాయి. ఫ్రాన్స్ వంటి దేశం స్పందించినా ఇజ్రాయిల్ దాడిని నేరుగా ఖండించలేదు.శనివారం వేకువ జామున ఇరాన్ రాజధాని టెహ్రాన్ నైరుతి ప్రాంతంపై ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిని సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఈజిప్టు, యెమెన్,మలేసియా, సిరియా, జోర్డాన్, లెబనాన్ తదితర దేశాలు తీవ్రంగా ఖండించాయి. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ఇజ్రాయిల్ దాడి ఇరాన్ సార్వభౌమత్వాన్ని,అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇజ్రాయిల్ చర్యను ఇరాన్ సార్వభౌమత్వంపై దాడిగానే పరిగణించాలని ఖతార్ వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రాంత భద్రత, సుస్థిరతను సవాల్ చేసే ఏ చర్యను అంగీకరించబోమని ఈజిప్టు స్పష్టం చేసింది.

ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయి యుద్ధంలోకి లాగుతున్నదని టర్కీ పేర్కొంది. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని రష్యా కోరింది.జర్మనీ చాన్సలర్ ఒలాఫ్ షల్జ్ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేయకుండా చూడాలని ఇరాన్‌ను కోరారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా ఇదే విధంగా స్పందించారు. వివాదాన్ని నివారించడానికి ఇరు పక్షాలు ప్రయత్నించాలని ఫ్రాన్స్ హితవు పలికింది.

ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం: ఇరాన్

ప్రతీకార దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇజ్రాయిల్‌ను ఇదివరకే హెచ్చరించిన ఇరాన్ శనివారం నాటి దాడికి తగు రీతిలో సమాధానమిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్ నైరుతి, పశ్చిమ ప్రాంతాల్లోని వైమానిక, సైనిక స్థావరాలపై ఇజ్రాయిల్ చేసిన దురాక్రమణ పూరిత దాడిని తమ దళాలు చాలా వరకు నిర్వీర్యం చేశాయని , దాడి ప్రభావం చాలా పరిమితమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరాగ్చి తెలిపారు. తమ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకు నేందుకు ఇరాన్ తీసుకునే చర్యలకు హద్దంటూ ఏమీ ఉండదని ఆయన అన్నారు. ఈ దాడి తరువాత కూడా తమ చమురు, విద్యుత్ గ్రిడ్‌లు మామూలుగానే పనిచేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. పశ్చిమ దేశాలు, వాటి ఆధ్వర్యంలోని మీడియా ఇరాన్ కోలుకోలేని విధంగా దెబ్బతినిపోయిదని అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఇజ్రాయిల్‌లో నెతన్యాహు ప్రభుత్వం అంతర్గతం, బాహ్యంగా ఎదుర్కొంటు న్న సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు నిర్వహించిన పబ్లిక్ స్టంట్‌గా ఆయన పేర్కొన్నారు.



యుద్ధ విస్తరణను నిలిపివేయాలి : ఐరాస

పశ్చిమ దేశాలలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ విస్తరణ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆయన కోరారు. పశ్చిమాసియా అంతటికీ యుద్ధం విస్తరించకుండా నిరోధించాలని ఆయన అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటాపోటీ

వాల్‌స్ట్రీట్ జర్నల్ పోల్

కొత్త వాల్‌స్ట్రీట్ జర్నల్ పోల్ ప్రకారం, మాజీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్ రేసులో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌తో సమానంగా ఉన్నాడు. ఇది రిపబ్లికన్‌కు సర్వే మార్జిన్ ఆఫ్ ఎర్రర్‌లో స్వల్ప ఆధిక్యం చూపిస్తుంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ వార్తాపత్రిక నిర్వహించిన జాతీయ సర్వే ట్రంప్ తన డెమోక్రాటిక్ ప్రత్యర్థి కంటే కేవలం రెండు శాతం పాయింట్ల ముందు ఉంచింది. ఇది ఆగస్టులో దాని మునుపటి పోల్ ఫలితాలను మార్చిందని వాల్‌స్ట్రీట్ జర్నల్ బుధవారం రాసింది. ఎన్నికల రోజుకు రెండు వారాల కంటే తక్కువ సమయం మిగిలి ఉంది.

హారిస్ అనుకూలత, ఆమె ప్రజామోదం రేటింగ్‌లో ప్రతికూల మార్పు ఉంది. తాజా అధ్యయనంలో, పోల్ చేసిన ఓటర్లలో 42 శాతం మంది హారిస్ మంచి వైస్ ప్రెసిడెంట్ అని అన్నారు. ఇది జూలై నుంచి అత్యల్ప స్థాయి. దీనికి విరుద్ధంగా, అధ్యక్షుడిగా ట్రంప్ సేవను 52 శాతం మంది ప్రజలు ఆమోదించారు.

వాల్‌స్ట్రీట్ జర్నల్ వార్తాపత్రిక అభ్యర్థికి అనుకూలంగా బ్యాలెన్స్‌ని సూచించే అనేక అంశాలను సూచించింది. ట్రంప్ వైపు మొగ్గు చూపే యువకులు, హారిస్‌ను ఇష్టపడే యువతులంతా సులభంగా పోలింగ్ స్టేషన్‌లకు రాకపోవచ్చు.ఎన్నికల రోజున నమోదును అనుమతించే మిచిగాన్, విస్కాన్సిన్, నెవాడాతో సహా అనేక పోటాపోటీ వున్న రాష్ట్రాల్లోని ఓటర్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నమూనాలో ప్రతిబింబించరని కథనం హెచ్చరించింది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అక్టోబరు 19-22 వరకు 1,500 మంది ఓటర్లను సర్వే చేసింది. నమూనా కోసం లోపం మార్జిన్ ప్లస్ లేదా మైనస్ 2.5 శాతం పాయింట్‌ల్లో ఉంటుందని పేర్కొన్నారు.ఆర్థిక వ్యవస్థను నిర్వహించడానికి ట్రంప్‌ను అమెరికన్లు మంచి అభ్యర్థిగా భావిస్తున్నారు. అయినప్పటికీ అతను హారిస్ కంటే దేశానికి అత్యంత తీవ్రమైన, ప్రమాదకరమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడని వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసింది. అబార్షన్ సమస్యపై హారిస్ బలమైన ఆధిక్యాన్ని కలిగి ఉన్నది. ఇది డెమొక్రటిక్ పార్టీకి కీలక ప్రయోజనంగా విస్తృతంగా పరిగణించబడుతుంది.



దేశంలో అత్యుత్తమ బ్యాంక్‌గా ఎస్‌బీఐ

- గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఎంపిక



న్యూఢిల్లీ : భారతదేశంలో అత్యుత్తమ బ్యాంకుగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నిలిచింది. 2024 సంవత్సరానికి గాను ఎస్‌బీఐని బెస్ట్‌బ్యాంక్‌గా అమెరికాలోని గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఎంపిక చేసింది. వినియోగదారులకు అసాధారణ సేవలను అందించడం, వారి నమ్మకాన్ని సాధించడం, ఆర్థిక సేవల్లో నిబద్ధత తదితర అంశాల ఆధారంగా ఈ గుర్తింపు లభించినట్టు ఎస్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా వాషింగ్టన్‌లో నిర్వహించిన 31వ వార్షిక బెస్ట్ బ్యాంక్ అవార్డుల కార్యక్రమంలో ఈ అవార్డును సంస్థ చైర్మెన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అందుకున్నారని పేర్కొంది. ప్రపంచంలోని ఆర్థిక సంస్థల సేవల ఆధారంగా గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ బెస్ట్ బ్యాంక్ అవార్డును దశాబ్దాలుగా ప్రదానం చేస్తోంది.

ట్రంప్‌కు ఓటేస్తే మహిళలకు వ్యతిరేకంగా ఓటేసినట్టే

- ఎన్నికల ర్యాలీలో మిచెలీ ఒబామా



మిచిగాన్: మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఓటేస్తే, మహిళలకు వ్యతిరేకంగా ఓటేసినట్టేనని మిచిగాన్‌లోని పురుష ఓటర్లనుద్దేశించి మిచెలీ ఒబామా అన్నారు. అబార్షన్, ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్)కు సంబంధించిన చట్టాలను ట్రంప్ అధికారంలోకి వస్తే మరింత కఠినతరం చేస్తారని, ఆయన స్త్రీ వ్యతిరేకి అని మిచెలీ ఒబామా విమర్శించారు. పునరుత్పత్తి సమయంలో మహిళలు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటారని, ప్రసవ సమయంలో రక్త స్రావమైతే అది స్త్రీ మరణానికి దారి తీస్తుంది. గుర్తించబడని గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న వారి పరిస్థితి గురించి వేరే చెప్పనక్కర్లేదు. అబార్షన్ అనేది స్త్రీల హక్కు, దీనికి ట్రంప్ వ్యతిరేకి కాబట్టి ఆయనను ఓడించాలని మిచెల్ ఒబామా పిలుపునిచ్చారు.. శనివారం మిచిగాన్‌లోని కలమజూలోని వింగ్స్ ఈవెంట్ సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో హారిస్‌తో కలసి పాల్గొన్న ఈ మాజీ అమెరికన్ ప్రథమ మహిళ ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. వైట్ హౌస్‌కి డెమొక్రాటిక్ అభ్యర్థి హారిస్‌ను పంపాలని ఆమె పిలుపునిచ్చారు. రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌కు ఓటేస్తే వచ్చే పర్యవసానాల గురించి ఆమె హెచ్చరించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు5న జరగనున్న సంగతి తెలిసిందే. పురుషులలో ముఖ్యంగా యువకుల్లో ట్రంప్‌కు మొగ్గు ఉండగా, మహిళలు, ముఖ్యంగా యువతుల్లో హారిస్‌కు మద్దతు ఎక్కువగా ఉన్నట్లు ఎన్నికల విశ్లేషకులు భావిస్తున్నారు.

గాజాపై ఇజ్రాయిల్ భయానక దాడులు

- 22 మంది మృతి
- లెబనాన్ సరిహద్దుల్లో ఇండ్లు పేల్చివేత



గాజా : గాజాపై ఇజ్రాయిల్ భయానక దాడులకు పాల్పడింది. ఉత్తర, దక్షిణ గాజాపై శనివారం రాత్రి నుంచి ఉధృతంగా జరుపుతున్న ఈ దాడుల్లో పెద్దయెత్తున ప్రాణ నష్టం ఉంటుందని భావిస్తున్నారు. ఒక్క ఉత్తర గాజాలోనే 22 మంది చనిపోయారు. దక్షిణ గాజాలోను, గాజా సరిహద్దు గ్రామాలపైన యథేచ్ఛగా సాగిస్తున్న దాడుల్లో ఎంత మంది చనిపోయారన్నది ఇంకా తెలియరాలేదు. లెబనాన్ సరిహద్దు గ్రామాల్లోని ఇళ్లను డైనమైట్‌లతో ఇజ్రాయిల పేల్చివేసినట్లు లెబనీస్ మీడియా తెలిపింది. సరిహద్దు గ్రామమైన అడైసేలో ఇజ్రాయిల్ సైన్యం తెల్లవారుజామున దాడి చేసి పౌర ఆవాసాలను పేల్చివేసిందని లెబనీస్ నేషనల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. మరో సరిహద్దు గ్రామమైన పార్ కిలాలో కూడా పెద్దయెత్తున పేలుళ్ల శబ్దాలు వినిపించాయని, దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా కమ్ముకుందని ఎన్ఎఎన్ తెలిపింది. అంతకుముందు దక్షిణ లెబనాన్‌లోని వ్యూహాత్మక భూగర్భ సదుపాయాన్ని 400 టన్నుల పేలుడు పదార్థాలను ఉపయోగించి పేల్చివేసినట్టు ఇజ్రాయిల్ మిలిటరీ ప్రతినిధి అవిచాయ్ ఆడ్రే చెప్పారు. ఇదిలా వుండగా టెల్ అవీవ్ సమీపంలోని బస్‌స్టాప్ పైకి ట్రక్కు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా, మరో 30 మంది గాయపడ్డారు. దాడి చేసిన వ్యక్తి ఇజ్రాయిల్‌లోని అరబ్ పౌరుడని ఇజ్రాయిల్ పోలీసులు తెలిపారు. ఇజ్రాయిల్ గూఢచారి సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఈ దాడి చోటుచేసుకుంది. ఉత్తర గాజాలో మారణ కాండ పట్ల ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

సాగర తీరంలో 'విక్టరీ ఎట్ సీ' లేజర్ షో



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం సాయంత్రం జీవిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులోని వైఎంసిఎ సమీపాన ఉన్న 'విక్టరీ ఎట్ సి' స్తూపంపై ఏర్పాటు చేసిన సౌండ్, లేజర్ ప్రదర్శన వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఈ షోను చూసేందుకు ప్రజలు పోటెత్తారు. 1971 నౌకాదళం యుద్ధం, విశాఖ నగరం పాత్ర, యుద్ధ వీరుల సాహసాలు, దేశ చరిత్ర అంశాలను అందరికీ తెలియజెప్పేలా ఈ షోను చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జీవిఎంసి ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు మాట్లాడుతూ.. ఈ షో మూడేళ్లపాటు ప్రతి ఆదివారం ప్రజలు వీక్షించేలా జీవిఎంసి కాంట్రాక్టు కుదుర్చుకుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com



మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పి.7 రోడ్డుపై చెత్త వేస్తున్న వ్యక్తిని, అతని వాహనాన్ని సమాజ సేవకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండు నర్సింగ్ పట్టుకున్నారు. తర్వాత అతన్ని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఎప్పుడు వెలుగుతూనే ఉంటుంది



నవతెలంగాణ-హయత్‌నగర్
రాత్రి పూట వాహన దారులకు, కాలనీ వాసులకు చీకటి లేకుండా ఉండేందుకు గాను వీధి దీపాలను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అవి రాత్రి వేళల్లో మాత్రమే వెలగాలి. కానీ చాలా చోట్ల మాత్రం వీధి దీపాలు 24గంటలూ వెలుగుతూనే ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ బకాయిలు పెరిగిపోతున్నాయని పలువురు వాపోతున్నారు.



ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల డిమాండ్
- ఉద్యమకారులను విస్మరించినందుకే ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్

నవతెలంగాణ-తుర్కయంజాల్
కాంగ్రెస్ సర్కార్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్‌లోని నందిని రెస్టారెంట్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బలదేవరెడ్డి, ఇతర నేతలు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడి, తమ ఆస్తులను, ప్రాణాలను పోగొట్టుకున్న ఉద్యమకారులను, వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో పేర్కొన్న విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పెన్షన్లు, ఉచిత బస్సు సౌకర్యం, వారి పిల్లలకు ఉచిత విద్య వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. హామీల అమలుపై దీపావళిలోపు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారని, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కూడా అదేవిధంగా వ్యవహరించొద్దని ఆయన హితవు పలికారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై దీపావళి లోపు ప్రభుత్వం ప్రకటన చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఇకపై రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్, దక్షిణ తెలంగాణ అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, టీయూఎఫ్ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నక్క జంగయ్యగౌడ్, నాయకులు గౌని వీరస్వామిగౌడ్, టీఎన్ దాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అంబర్‌పేట్ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం'



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్
పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆదివారం వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, 21 వార్డు కౌన్సిలర్ ఓరుగంటి సుజాత కిషన్ గౌడ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు మాట్లాడుతూ హనుమాన్ నగర్ జెడ్పీ రోడ్ నుండి ముప్పై ఫీట్ల సీసీ రోడ్డుకు రూ.ముప్పై లక్షలు, వికర్ సెక్షన్ కాలనీ నలభై ఫీట్ల రోడ్డు, ఐతగోని వెంకటేష్ గౌడ్ ఇంటి నుండి బిక్షపతి చారి ఇంటి వరకు చేపట్టిన సీసీ రోడ్డుకు రూ.35 లక్షలు, శ్రీనగర్ కాలనీ నుండి హనుమాన్ జెడ్పీ రోడ్ ఒక ఫీట్ పైపులతో డ్రైనేజ్ లైన్ కోసం రూ.18 లక్షలు, వీకర్ సెక్షన్ కాలనీ నుండి ఒక ఫీట్ డ్రైనేజ్ పైపులు అవుట్ లైట్ తెలంగాణ కాలనీ జడ్పీ రోడ్డు కోసం రూ.12లక్షలు, వీకర్ సెక్షన్ కాలనీ దుర్గ మాత ఆలయం నుండి మూడు పిట్ ఆర్, సి, సి పైపులతో, కలువట్ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్‌ను రూ.5 లక్షలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట్ యూత్ ప్రెసిడెంట్ ఓడుగంటి కొండల్ గౌడ్, కౌన్సిలర్ గీత శ్రీరాములు, హరి శంకర్, సయ్యద్, వివిధ కాలనీల ప్రెసిడెంట్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.

విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- బడ్జెట్లో రూ.250 కోట్ల నిధులు కేటాయించాలి
- తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ - మీర్‌పేట్
విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, బడ్జెట్లో రూ.250 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం మీర్‌పేట్‌లోని సుంకోజు యాదగిరిచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్వకర్మ వృత్తిదారులు కులవృత్తులు కోల్పోయి, కార్పొరేట్ స్థాయి కంపెనీలు రావడం వలన గ్రామీణ ప్రాంతంలో కులవృత్తులు చేసుకుంటున్నటువంటి విశ్వకర్మ వృత్తిదారులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైదరాబాదు నగరాలకు వెళ్లి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ వస్తువులు మార్కెట్లోకి రావడం వలన ఎక్కడ పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విశ్వకర్మ వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ వృత్తిదారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర బడ్జెట్లో సంవత్సరానికి రూ.250 కోట్లు నిధులు కేటాయించి వృత్తిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిదారుల కుటుంబాలలో చదువుకున్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంటోజు భీష్మాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటోజు శ్రీనివాసాచారి, రాష్ట్ర నాయకులు ఇడుకోజు జగదీశ్వర చారి, నారోజు నరసింహ చారి, తాటిపాముల కృష్ణమాచారి, యాచారం నారాయణ చారి శ్రీరామోజు రామాచారి, పుట్టోజు సంతోష్ కుమార్, శివకోటీ విష్ణు చారి పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - మీర్‌పేట్
రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ గౌడ్, బాలాపూర్ మండల కన్వీనర్ వి. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల భవన నిర్మాణం కార్మిక సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.
కమిటీ అధ్యక్షులుగా గట్టు వీరయ్య, ఉపాధ్యక్షులు పి. సురేష్, శీను నాయక్, బక్కయ్య శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ. సత్యం, సహాయ కార్యదర్శులు స్వామి, అమ్ములు, బుచ్చిబాబు, కాలిబ్ సురేష్, కోశాధికారిగా టి. స్వామి, ట్రెజరర్ సిహెచ్ జగ న్, కమిటీ సభ్యులు తేజ, అంజి, మల్లేష్, రమణ, సోముల రెడ్డి, నాయక్ శంకర్, బాలయ్య, చెన్నయ్య, భాగ్యమ్మ, జమున, ఆనంద్, శ్రీనివాస్, రాములమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీకాశీ విశ్వనాథ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో సబితమ్మ

నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్, వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో నూతనంగా నిర్మించిన శ్రీకాశీ విశ్వనాథ స్వామి దేవాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జెనిగ భారతమ్మ కొమరయ్య యాదవ్‌తో పాటు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కౌన్సిలర్ జిట్టా సంధ్యారాణి రాజు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సిల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టరాజు, జెనిగ శ్రీనివాస్ యాదవ్, దండు శ్రీనివాస్, మేకల మల్లేష్ కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్లబండి కుమార్ గౌడ్, తోట్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు వెంకట్ రెడ్డి చేసిన కృషి మరువలేనిది

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి స్వర్గీయ మాజీ అధ్యక్షులు పెద్దబావి వెంకట్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో పెద్దబావి వెంకట్ రెడ్డి మొదటి వర్ధంతిని మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి చిత్ర పటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



అనంతరం మేయర్... పెద్దబావి వెంకట్ రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. పార్టీ అధికారంలోకి రావాలని ప్రతినిత్యం పార్టీ బలోపేతం కోసం ఎంతో పని చేసేవారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బాలింగని జంగయ్య, గట్టు బాలక్రిష్ణ, రంజిత్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, సుర్జగంటి విజయ్, దిండు శ్రీనివాస్ గౌడ్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి (బాబు), కుమార్, క్యారగారి శ్రీధర్, గిరి ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

31న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్
ఈ నెల 31న నిర్వహించనున్న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి కోరారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆజ్మీరా హరిసింగ్ అధ్యక్షతన ఆదివారం ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హాజరై మాట్లాడారు. ఈ నెల 31వ తేదీన జరిగే ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. భారతదేశంలో 1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలోనే ఏఐటీయూసీ కార్మిక సంఘం ఏర్పడిందని.. ఆ రోజు నుంచి ఈరోజు వరకు నిరంతరం కార్మికుల పక్షాన, కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప చరిత్ర ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. ఈ నెల 31న అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, బీకేఎంయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, బి ఓ సి నాయకులు డావుల రాములు, సాయిలు, ఈశ్వరయ్య, మధు, కాసిం, కుర్మయ్య, నన్నేసాబ్, మల్లెపల్లి రవి, లాలప్ప, బాలస్వామి, వెంకటేష్, శీను, లక్ష్మి, శ్రీనివాస్ సాగర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి కమిషనర్‌గా వెంకట్రాం





నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా బి.వెంకట్రాంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన వాణిరెడ్డి బదిలీపై తుక్కుగూడ కమిషనర్‌గా వెళ్లారు.

ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- నాగోల్
ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన పడిగం జంగయ్య(56) అనే వ్యక్తి ఈ నెల 25న సాయంత్రం ఆరున్నర గంటల ప్రాంతంలో పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై బొంగులూరుకు వెళ్లాడు. తిరిగి ఘట్కేసర్‌కు వస్తుండగా సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో గౌరెల్లి చౌరస్తా దగ్గరలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనంపై నుండి జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. అది గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా బీఎన్‌రెడ్డి నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో మృతి చెందాడు. దీంతో మృతుని భార్య పడిగం కృష్ణవేణి తన భర్త ప్రమాదవశాత్తు వాహనంపై నుండి జారిపడి తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడని.. ఆయన మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన





నవతెలంగాణ- మలక్‌పేట్
ఆల్ ఇండియా యునాని టిబ్బి కాంగ్రెస్ ఆధ్వర్యంలో చంచల్‌గూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు స్థానిక ప్రజలకు వైద్యం చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ కార్పొరేటర్, ఓల్డ్ మలక్ పేట్ కార్పొరేటర్, నియోజకవర్గ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



- గత కొంతకాలంగా నిలిపివేసిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల భర్తీ ప్రక్రియ
- నలుగురు చేయాల్సిన పనిని ఒక్కరే చేస్తున్న వైనం..
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్‌లో

ఖాళీగా టీపీఎస్ కుర్చీలు

నవతెలంగాణ - ఎల్బీనగర్
జీహెచ్ఎంసీ ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్‌కు టీపీఎస్ అధికారులు కావలెను. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు లేకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత తీవ్రంగా ఉంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పని ఒత్తిడి వలన అసిస్టెంట్ సిటీ ప్లానర్లు పనిచేయలేకపోతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ అధికారులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం గత కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల భర్తీ ప్రక్రియను నిలిపి వేసింది. దీంతో జీహెచ్ఎంసీలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత నెలకొన్నది.

జీహెచ్ఎంసీకి రెండు మార్గాల్లో ఆదాయం..

జీహెచ్ఎంసీకి రెండు మార్గాల్లో ప్రధానంగా ఆదాయం వస్తుంది. రెవెన్యూ విభాగంలో ఆస్తిపన్ను ద్వారా, అదే విధంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీకి ఆదాయం వస్తుంది. కొంత కాలంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల భర్తీని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో జీహెచ్ఎంసీలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత తీవ్రంగా నెలకొన్నది. ఎల్బీనగర్ సర్కిల్లో ఇద్దరు టీపీఎస్‌లు పనిచేయవలసి ఉండగా.. ఒక్క అధికారి కూడా లేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సరూర్ నగర్ సర్కిల్లో ఇద్దరు టీపీఎస్ అధికారులు పనిచేయాల్సి ఉండగా.. ఒక్క అధికారి కూడా లేక కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. ఉన్న అధికారి కృష్ణయ్యను ముషీరాబాద్‌కు బదిలీ చేయడంతో ఒక్క అధికారి లేకుండా పోయింది. కొత్తగా టీపీఎస్ రామచందర్‌ను సరూర్ నగర్‌కు బదిలీ చేశారు. ఆ అధికారి సరూర్ నగర్ సర్కిల్ లో జాయిన్ కావడానికి నిరాకరించినట్లు తెలిసింది. సరూర్ నగర్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక్క అధికారి కూడా లేకుండా పోయారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలో ఇద్దరు అధికారులు పనిచేయవలసి ఉండగా ఉన్న అధికారి శ్రీదేవిని బదిలీ చేశారు. దీంతో ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలో ఒక్క టీపీఎస్ అధికారి కూడా లేకుండా పోయారు. హయత్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్బర్ టీపీఎస్ అధికారి పనిచేస్తున్నారు. అక్కడ కూడా ఇద్దరు అధికారులు పనిచేయాల్సిన చోట ఒక్కరే పని చేస్తున్నారు. టీపీఎస్ అధికారి అక్బర్‌కు ఎల్బీనగర్ సర్కిల్ టీపీఎస్‌గా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.

నలుగురు చేయాల్సిన పని ఒక్కరే...

నలుగురు చేయాల్సిన పనిని ఒకే అధికారి చేయడంతో పని భారం పెరిగిపోయింది. ప్రభుత్వానికి దూర దృష్టి లేకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులను వెంటనే భర్తీ చేయలేదు. ఇప్పుడు అధికారులు కొరత ఏర్పడినది. ఎల్బీనగర్, సరూర్ నగర్, సర్కిల్ కార్యాలయంలో టీపీఎస్ అధికారులు లేక కుర్చీలు ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తున్నా..పట్టించుకునే పరిస్థితి లేదు. ఇండ్ల నిర్మాణం కోసం వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేయలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో జీహెచ్ఎంసీకి సకాలంలో రావాల్సిన ఆదాయం రాకుండా పోతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో సరూర్‌నగర్, ఎల్బీనగర్ సర్కిల్‌కు టీపీఎస్ అధికారులను వెంటనే నియమించి.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

గిరిజన చట్టాలను

పగడ్బందీగా అమలు చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్

నవతెలంగాణ - మీర్‌పేట్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల సమావేశం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివ నాయక్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్‌లో రమావత్ చత్రు నాయక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, తత్ఫలితంగా గిరిజనులపై దాడి చేసే దోషులకు శిక్షలు పడడం లేదని ఆరోపించారు. పగడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు దక్కవలసిన భూములు దక్కకపోగా గిరిజనులు దున్నుకున్నటువంటి భూములపై ప్రభుత్వ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసులు భూముల నుండి వెళ్లగొట్టి.. గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆరోపించారు. గిరిజనులకు దక్కాల్సిన భూములను వారికే ఇచ్చి, ప్రభుత్వం తరపున పట్టా మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ఎస్టీలకు జనాభా పరంగా కేటాయించినటువంటి నిధులను వారికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా నిధులను దారి మళ్లిండం వలన గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని, గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. లేకపోతే గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.
సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందంగారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 265 కోట్ల గిరిజన కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను 32,122 మంది లబ్ధిదారులకు వెంటనే విడుదల చేసి.. నూతన యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల నూతన కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జటావత్ రెడ్యా నాయక్, కార్యదర్శిగా రమావత్ చత్రు నాయక్, ఉపాధ్యక్షులుగా రవి నాయక్, సహాయ కార్యదర్శిగా కేతావత్ బాలు నాయక్, కోశాధికారిగా నేనావత్ కిషన్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా హన్మా నాయక్, కౌన్సిల్ సభ్యులుగా దత్తు నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, శాఖ కార్యదర్శులు పిచ్చి రాజు, శంకరయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి జాజాల అంజయ్య, కిరణ్ నాయక్, నవీన్ నాయక్, మధు నాయక్, నాగరాజు నాయక్, రాజేష్ నాయక్, మధు చారి, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



OFFER OPENING ANNOUNCEMENT UNDER REGULATION 18(7) OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TALEOVERS) REGULATIONS, 2011, AS AMENDED ("TAKEOVER REGULATIONS") AND CORRIGENDUM TO THE DETAILED PUBLIC STATEMENT AND THE LETTER OF OFFER FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

CIGNITI TECHNOLOGIES LIMITED

Registered Office: Suite No.106 & 107, 6 - 3 - 456 / C, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana, 500082
Tel: +91 40 3070 2255; **Fax:** +91 40 3070 2299
Website: www.cigniti.com; **CIN:** L72200TG1998PLC030081
Contact Person: Ms. A Naga Vasudha, Company Secretary & Compliance Officer

OPEN OFFER FOR ACQUISITION OF UP TO 71,62,210 (SEVENTY ONE LAKHS SIXTY TWO THOUSAND TWO HUNDRED AND TEN) EQUITY SHARES OF FACE VALUE OF INR 10/- (INDIAN RUPEES TEN ONLY) EACH ("EQUITY SHARES") REPRESENTING 26.00% (TWENTY SIX PERCENT) OF THE EXPANDED VOTING SHARE CAPITAL OF CIGNITI TECHNOLOGIES LIMITED ("TARGET COMPANY"), AT A PRICE OF INR 1,415.00/- (INDIAN RUPEES ONE THOUSAND FOUR HUNDRED AND FIFTEEN ONLY) PER EQUITY SHARE FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY BY COFORGE LIMITED ("ACQUIRER") ALONG WITH COFORGE PTE. LTD. ("PAC ") IN ACCORDANCE WITH TAKEOVER REGULATIONS ("OFFER" OR "OPEN OFFER").

This offer opening public announcement and corrigendum to the DPS and the LOF (*as defined below*) ("**Offer Opening Public Announcement and Corrigendum**") is being issued by IIFL Securities Limited, the manager to the Open Offer ("**Manager to the Offer**" or "**Manager**"), for and on behalf of the Acquirer and PAC, pursuant to and in accordance with Regulation 18(7) of the Takeover Regulations in respect of the Open Offer.

This Offer Opening Public Announcement and Corrigendum should be read in continuation of and in conjunction with: (a) the Public Announcement dated May 2, 2024 ("**PA**"); (b) the Detailed Public Statement dated May 8, 2024 that was published in Financial Express- English (all editions), Jansatta - Hindi (all editions), Navshakti - Marathi (Mumbai edition) and Nava Telangana – Telugu (Hyderabad edition) on May 9, 2024 ("**DPS**"); and (c) the Letter of Offer dated October 21, 2024, along with Form of Acceptance–cum-Acknowledgement ("**LOF**"). This Offer Opening Public Announcement and Corrigendum is being published in all the newspapers in which the DPS was published.

Capitalized terms used but not defined herein have the meaning ascribed to such terms in the LOF.

1. **Offer Price:** The Offer Price is INR 1,415.00 /- (Indian Rupees One Thousand Four Hundred and Fifteen only) per Equity Share payable in cash. There has been no revision in the Offer Price. For further details relating to the Offer Price, please refer to paragraph 5 (*Offer Price and Financial Arrangements*) of the LOF.
2. **Recommendations of the committee of independent directors of the Target Company:** The recommendation of committee of independent directors of the Target Company ("**IDC**") in relation to the Open Offer was approved on October 22, 2024 and was published on October 24, 2024 in the same newspapers in which the DPS was published. The relevant extract of the recommendation of IDC is set out below:

Members of the IDC	1. Mr. D.K.Singh 2. Mr. Manish Sarraf 3. Ms. Mohua Sengupta
Recommendation on the Open Offer, as to whether the Open Offer is fair and reasonable	Based on the review of the PA, DPS and DLOF, IDC Members believe that the Offer is fair and reasonable and in line with the regulations and offer price of Rs. 1,415/- per equity share is in accordance with the Takeover Regulations
Disclosure of the voting pattern	All the IDC members unanimously voted in favor of recommending the Open Offer proposal.
Details of independent advisors, if any	None

For further details, please see the recommendations of the IDC as available on the website of SEBI (www.sebi.gov.in) and the Stock Exchanges (www.bseindia.com and www.nseindia.com).

3. **Other details of the Open Offer**

3.1. The Open Offer is a mandatory offer being made under Regulations 3(1) and 4, and other applicable regulations of the Takeover Regulations to the Public Shareholders of the Target Company.

3.2. The Open Offer is not a competing offer in terms of Regulation 20 of the Takeover Regulations. Further, there is no competing offer to this Open Offer. The Open Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of the Takeover Regulations.

3.3. The dispatch (through electronic mode and physical mode) of the LOF to the Public Shareholders, as on the Identified Date (i.e. October 15, 2024), in accordance with Regulation 18(2) of Takeover Regulations, was completed on October 22, 2024. It is clarified that all the Public Shareholders (even if they acquire Equity Shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Open Offer during the Tendering Period except: (i) the Acquirer and PAC; (ii) the parties to the Share Purchase Agreement (as mentioned in paragraph 2) of the LOF; and (iii) the persons deemed to be acting in concert with the persons set out in (ii) above).

3.4. Please note that a copy of the LOF (which *inter alia* includes detailed instructions in relation to the procedure for acceptance and settlement of the Open Offer in Paragraph 7 ("*Procedure for Acceptance and Settlement*") and the Form of Acceptance–cum-Acknowledgement along with Form SH-4 is also available for downloading on the websites of SEBI, the Stock Exchanges and the Registrar to the Offer at www.sebi.gov.in, www.bseindia.com, www.nseindia.com and www.linkintime.co.in respectively.

3.5. Non-receipt / non-availability of the LOF and the Form of Acceptance-cum-Acknowledgement does not preclude a Public Shareholder from participating in the Open Offer. Please see the manner of participating in the Open Offer briefly described below. Kindly note that the Open Offer is being implemented by the Acquirer through the stock exchange mechanism made available by Stock Exchanges in the form of a separate window ("**Acquisition Window**") in accordance with Takeover Regulations, other applicable SEBI circulars and guidelines issued by the Stock Exchanges and the Clearing Corporation.

(a) <u>In case of Public Shareholders holding Equity Shares in dematerialized form</u>: Public Shareholders who hold Equity Shares in dematerialized form and who desire to tender their Equity Shares in dematerialized form under the Open Offer would have to do so through their respective Selling Brokers by giving the details of Equity Shares they intend to tender in the Open Offer. Public Shareholders should tender their Equity Shares before market hours close on the last day of the Tendering Period. The Selling Broker would be required to place an order/bid on behalf of the Public Shareholders who wish to tender Equity Shares in the Open Offer using the Acquisition Window of the Stock Exchanges. Before placing the bid, lien will be required to be marked on the tendered Equity Shares. Please also read the detailed procedure described in paragraph 7.11 of the LOF.

(b) <u>In case of Public Shareholders holding Equity Shares in physical form</u>: Physical copies of the LOF will be dispatched to all Public Shareholders holding shares in physical form. Public Shareholders who hold Equity Shares in physical form and intend to participate in the Open Offer will be required to approach their respective Selling Broker along with the complete set of documents for verification procedures to be carried out, including the (i) original share certificate(s), (ii) valid share transfer form(s), i.e. Form SH-4, duly filled and signed by the transferors (i.e., by all registered shareholders in same order and as per the specimen signatures registered with the Target Company) and duly witnessed at the appropriate place, (iii) self-attested copy of the shareholder's PAN Card, (iv) Form of Acceptance-cum-Acknowledgement duly completed and signed in accordance with the instructions contained therein, by sole/joint Public Shareholder(s) whose name(s) appears on the share certificate(s) in the same order in which they hold Equity Shares, and (v) such other documents described in paragraph 9.7.2 of the LOF. Selling Broker shall place the bid on behalf of the Public Shareholder holding Equity Shares in physical form who wishes to tender Equity Shares in the Open Offer, using the Acquisition Window of the Stock Exchanges. Upon placing the bid, the Selling Broker shall provide a TRS generated by the bidding system of the Stock Exchanges to the Public Shareholder. The Selling Broker/ Public Shareholder has to deliver the original share certificate(s) and documents (as mentioned above) along with the TRS either by registered post/speed post or courier or hand delivery to the Registrar to the Offer i.e., Link Intime India Private Limited, so as to reach them no later than the Offer Closing Date (by 5:00 p.m. Indian Standard Time). The envelope should be superscribed as "Cigniti Technologies Limited - Open Offer". Please also read and follow the detailed procedure described in paragraph 7.11.10 of the LOF. Please note that physical share certificates and other relevant documents should not be sent to the Acquirer, Target Company or the Manager.

4. Alternatively, in case of non-receipt of the LOF, Public Shareholders holding the Equity Shares may participate in the Open Offer by providing their application in plain paper in writing signed by all shareholder(s), stating name, address, number of shares held, client ID number, DP name, DP ID number, number of shares being tendered and other relevant documents as mentioned in the LOF. Such Public Shareholders have to ensure that their order is entered in the electronic platform to be made available by the Stock Exchanges before the closure of the Tendering Period. Physical share certificates and other relevant documents should not be sent to the Acquirer, the Target Company or the Manager to the Offer.
5. In accordance with Regulation 16(1) of the Takeover Regulations, the draft letter of offer dated May 16, 2024 ("**DLOF**") was submitted to SEBI on May 16, 2024. SEBI issued its observations on the DLOF vide its letter bearing reference no. SEBI/HO/CFD/CFD-RAC-DCR1/P/OW/2024/32159/1 dated October 11, 2024. SEBI's observations have been suitably incorporated in the LOF.
6. **Material Updates**

6.1. There have been no material changes in relation to the Open Offer since the date of the PA and the DPS save as otherwise disclosed in the LOF and/ or in this Offer Opening Public Announcement and Corrigendum. Public Shareholders are requested to note the following material updates (and the updated status of statutory approvals set out in paragraph 7 of this Offer Opening Public Announcement and Corrigendum):

<u>Amendment Agreement to SPA 1</u>:

6.2. The Acquirer, Promoters of the Target Company and the Target Company entered into an Amendment Agreement (*as defined in the LOF*) on July 5, 2024 in order to amend SPA 1.

6.3. Pursuant to the Amendment Agreement, the Acquirer, Promoters of the Target Company have agreed to (a) reduce the purchase price per Equity Share for the purpose of the Initial Tranche Closing (*as defined in the LOF*) from INR 1,415.00 to INR 1,398.50; and (b) change the constitution of Promoters participating in the Initial Tranche Closing from Mr. Srikanth Chakkilam earlier selling 6,88,674 Equity Shares to selling nil Equity Shares and Mr. CV Subramanyam earlier selling 6,88,674 Equity Shares to selling 13,77,348 Equity Shares.

6.4. Names of certain Identified Public Shareholders were mistakenly mentioned in separate rows in the table provided in paragraph 2 of the DPS, while their PAN being the same. The same has been corrected in the LOF to clarify that these Identified Public Shareholders (from sr. no. 6 to 76) are the same individuals holding one PAN despite their names appearing in separate rows. Basis this clarification, the revised table can be referred at paragraph 3.3.2 of the LOF and is also set out below:

Sr. No.	Name	Part of promoter group (Yes/ No)	Address	Details of shares/ voting rights held by the selling shareholders		
				No. of shares	% of total share capital	% of Expanded Voting Share Capital
1	Chakkilam Venkata Subramanyam	Yes	6-3-663/A/15/A, Jaffar Ali Bagh Somajiguda, Hyderabad-500082	27,98,427	10.25%	10.16%
2	Rajeswari Chakkilam	Yes	6-3-663/A/15/A, Jaffar Ali Bagh Somajiguda, Hyderabad-500082	86,849	0.32%	0.32%
3	Chakkilam Srikanth	Yes	6-3-663/A/15/A, Jaffar Ali Bagh Somajiguda, Hyderabad-500082	25,00,000	9.16%	9.08%
4	Pennam Sudhakar	Yes	6-3-663/A/15/A, Jaffar Ali Bagh Somajiguda, Hyderabad-500082	1,127	0.00%	0.00%
5	Sapna Pennam	Yes	6-3-663/A/15/A, Jaffar Ali Bagh Somajiguda, Hyderabad-500082	35,58,892	13.04%	12.92%
6	Kukunuru Madhava Lakshmi	No	15 6 6 Kotireddy Factory St, Tenali, Guntur - 522201	15,49,954	5.68%	5.63%
7	Kukunuru Kumar Bapuji	No	Hn/115 Stone Creek Dr,Irving Txusa, USA	3,13,549	1.15%	1.14%
8	Abhishek Kedia	No	514 5Th Floor, Swapnalok Complexs D Road Secunderabad, Hyderabad-500003	12,438	0.05%	0.05%
9	Sushil Lahoti	No	27/1A Harish Mukherjee Road Ne,Bhawanipore, Circus Avenue 1, St Floor, Kolkata-700025	1,50,000	0.55%	0.54%
10	Shashi Lahoti	No	27/1A Harish Mukherjee Road, Kolkata-700025	1,35,000	0.49%	0.49%
11	Naresh Agarwal Aayush Agarwal HUF	No	8-2-293/82/90 Road No 15,Prashashan Nagarshaikpet Near Andra Bank, -500033	79,555	0.29%	0.29%
12	Naresh Kumar Agarwal	No	Plot No 90 Prashasan Nagar Opp Union,Bank Prashasan Nagar Branch Road No15 Shaikpet, Hyderabad-500033	12,000	0.04%	0.04%
13	Vinod Kumar Bangad	No	5-9-30/1/17/17A/302 Palace, Colony Basheer Bagh, Hyderabad-500029	87,240	0.32%	0.31%
14	Vinod Kumar Bangad HUF	No	H No 4-1-309 Bank Street, Hyderabad-500012	7,146	0.03%	0.03%
15	Kunal Jajodia	No	S/O Mahendra Kumar Jajodia Cf-,Sector-I Bidhannagar (M) Kolkata-700064	59,100	0.22%	0.21%
16	Prity Agarwal	No	W/O Mayank Agarwal Ideal Tower,Diamond Harbour Road Ekbalpore hospital CMRI, Kolkata-700023	57,034	0.21%	0.21%
17	Akshat Jajodia	No	C/Omahendra Kumar Jajodia Cf-3,Purtho Bhawan Sector-1 Bidhann, Kolkata-700064	53,723	0.20%	0.20%
18	Rajesh Partani	No	27032,Yashoda Nagarkodangal Road,Tandur-501141, Telangana	40,060	0.15%	0.15%
19	Soumya Lahoti	No	D O Sushil Lahoti 27 1A Harish,Road Oppsite Petrol Pump Bhawanipore Circus Aven, Kolkata-700025	18,000	0.07%	0.07%
20	Sushil Lahoti (HUF)	No	25 D Harish Mukherjee Road,1St Floor, Kolkata-700025	17,000	0.06%	0.06%
21	Kiran Kumari Lahoti	No	1-54/1,Kodangal Mahabubnagar-509338	17,000	0.06%	0.06%
22	Nandkishore Partani	No	S O Late Bankatialpartani 3 1,Kodangalroad Yashoda Nagar Tantandur Rangareddi Andhra Pradesh, Ranga Reddy-501141	62,008	0.23%	0.23%
23	Kavita Kedia	No	5-9-24/70 1St Floor Abhista, Hill Fort Opp Hope Hospital Ba Hyderabad-500029	23,479	0.09%	0.09%
24	Ankita Jajodia	No	Flat 1903 Bridgewater House,96 Lookout Lane, London	17,715	0.06%	0.06%
25	Mansi Partani	No	H.No 3-1-74,Yashoda Nagar, Tandur-501141, Telangana	15,255	0.06%	0.06%
26	Namrata Partani	No	3-1-75/2,Yashoda Nagarkodangal Road,Tandur-501141, Telangana	15,403	0.06%	0.06%
27	Ganga Devi Loya	No	3-6-693 2Nd Floor,Sree Kunj Apts Street No 12 Himayatnagar, Hyderabad-500029	10,057	0.04%	0.04%
28	Shubham Bangad	No	5-9-30/1/17A Flat No-302,Us Residency Palace Colony basheer Bagh Himayath Nagar, Hyderabad-500029	23,971	0.09%	0.09%
29	Shobha Bangad	No	5-9-30/1/17/17A 302 Palace, Colony Basheer Bagh Hyderabad-500029	19,186	0.07%	0.07%
30	Ankita Bangad	No	5-9-30/1/17/A Flat No-302 Us R,Palace Colony Basheer Baghhimayath nagar, Hyderabad-500029	11,155	0.04%	0.04%
31	Naval Kishore Loya	No	H No 3-6-692 And 693/2 Flat No 201,2Nd Floor Shri Kunj Street No 11 Himayat Nagar, Hyderabad Telangana 500029	34,270	0.13%	0.12%
32	Pavan Kumar Vijayawargiya Huf	No	H No 3-4-174/Af/65 Guddiguda,R K Nagar Kantha Reddy Nagarhyderguda Rajendernagar Ranga Reddy, Hyderabad-500048	1,07,875	0.40%	0.40%
33	Rajesh Devji Karani (HUF)	No	H.No:11-25-798/1, Luv-Kush,,Shanti Nagar, Kothawada, Warangal,-506012	87,300	0.32%	0.32%
34	Ravi Devji Karani (HUF)	No	H.No:11-25-798, Luv-Kush, Shanti Nagar, Kothawada, Warangal-506002	84,505	0.31%	0.31%
35	Seema Vijaywargiya	No	24 Ambience Fort, Piller No 125 Attapurhyderguda, Hyderabad-500048	40,413	0.15%	0.15%
36	Kirthi Vijayawargiya	No	Villa No 1 Symphony Villas, Pillar No 141 Attapur Lane Adj Topai International Rajendranagar, Hyderabad-500048	34,666	0.13%	0.13%
37	Aditya Vijaywargiya	No	24 Ambience Fort, Opposite Pillar No 125 Attapur, Hyderabad -500048	34,339	0.13%	0.12%
38	Pooja Vijayawargiya	No	H O 14-10-1491 First Floor, Jinsi Chowrahabegum Bazar Mangalhat, Hyderabad -500012	31,893	0.12%	0.12%
39	Samita Vijayawargiya	No	H No 3-4-174/65, Ambince Fortattapur, Hyderabad-500048	19,148	0.07%	0.07%
40	Sunita Vijaywargiya	No	Villa No 1 Symphony Villas, Pillar No 141 Attapurlane Adj To Pai International, Rajendranagar Hyderabad-500048	26,565	0.10%	0.10%
41	Pravinchandra Meghji Karani	No	3-4-310/172 Kachiguda Opp Nrup, Degree College Kachigudahi-mayatnagar, Hyderabad -500027	20,103	0.07%	0.07%
42	Pravinchandra Meghji Karani HUF	No	3-4-310/172 F No 204 2Flr Kach, Siddarth Shanti Niketan Aptmnt, Hyderabad-500027	27,484	0.10%	0.10%
43	Chandanben Pravinchandra Karani	No	3 4 172 F 204,Raghavendra Temple 3 4 153 Toall Bye Numbers Himayathnagar, Hyderabad-500027	23,047	0.08%	0.08%
44	Roopal H Karani	No	3-4-310/172 Kachiguda Opp Nru,College Kachigudahimayath Nagar, Hyderabad-500027	13,000	0.05%	0.05%
45	Sravan Kumar Vijaywargi	No	Plot No 65 Opp Pillar No 125, Ambience Fort Colony Attapurrajendranagar, Hyderabad-500048	21,261	0.08%	0.08%

Sr. No.	Name	Part of promoter group (Yes/ No)	Address	Details of shares/ voting rights held by the selling shareholders		
				No. of shares	% of total share capital	% of Expanded Voting Share Capital
46	Swarnima Vijaivergiya	No	H No 3-4-174 Plot No 65, Ambience Fort Colony Hydergudapillar No 125 Attapur Rajendranagar, K V Rangareddy-500048	15,485	0.06%	0.06%
47	Bhavini Nilesh Karani	No	3-4-310/172 Kachiguda, Opp Nrupatunga Degree Collegekachiguda, Hyderabad-500027	12,075	0.04%	0.04%
48	Sonal Ravi Karani	No	H.No:11-25-798, Luv-Kush, Shanti Nagar, Kothawada, Warangal., Warangal-506002	13,200	0.05%	0.05%
49	Bharat Kunverji Kenia	No	343 Devashish 1St Flr, Chandavarkar Cross Lanematunga, Mumbai-400019	5,000	0.02%	0.02%
50	Hitesh Pravinchandra Karani	No	3-4-172 /F 204 Raghavendra Tem, 3-4-153 To 3-4-224 All Bye Numhimayathnagar, Hyderabad-500027	13,000	0.05%	0.05%
51	Meenakshi Vijaywargi	No	H No 21 2 434 1 Char Kaman,Mittika Kasher ,Hyderabad-500002	11,500	0.04%	0.04%
52	Rajesh Darak	No	4-7-710-1 Esahiya Bazar, Sultan,Bazar, Nampally Hyderabad, Hyderabad Telangana-500027	39,666	0.15%	0.14%
53	Ghansham Das Gilada	No	3-5-141/1A,,Eden Baugh Rd, Ramkote, Hyderabad-500001	1,19,627	0.44%	0.43%
54	Sarika Sharma	No	15 2 40/41 Gowiguda, Chamannampally, Hyderabad-500012	76,113	0.28%	0.28%
55	Komal Sharma	No	5-1-157 Jambagh Nampally, Hyderabadandhra Pradesh, Hyderabad -500012	95,067	0.35%	0.35%
56	Vineeta Girish Somani	No	W O Girish Somani 656 New Radh, Opposite Main Hospital Akola A., Akola-444001	70,000	0.26%	0.25%
57	Seetha Bai	No	5-9-29/16,Basheer Baghhyderabad, Hyderabad-500029	43,684	0.16%	0.16%
58	Kruti Darak	No	No 1-5-1157 1St Floor New Maruthi, Nagar Opp Rajdhani Function Hallkothapet Saroornagar, Rangareddy Telangana-500060	57,911	0.21%	0.21%
59	Srinarayan Attal	No	D No 14-5-18/19 Bedar Wadi, Begum Bazarhyderabad, Telangana India-500012	49,024	0.18%	0.18%
60	Ramesh Chandra Jhawar	No	41 Kiser Lane, Bridgewater, USA	39,123	0.14%	0.14%
61	Uma Jhawar	No	4 4 933 935 Apartment 302,Royal Plaza Apartments sultan Bazar Nampally, Hyderabad-500001	32,471	0.12%	0.12%
62	Sanjay Shrikant Karwa	No	Fla No 804, A Wing Spring Bloom, Opp Bharat Forgemundhwa B G Shirke Road, Pune-411038	31,590	0.12%	0.11%
63	Manju Devi Sharma	No	5-1-157 Jambagh Pusal Basti,Ward 5 Circle Iv ,Hyderabad Andhra Pradesh-500095	9,003	0.03%	0.03%
64	Vaishali Sanjay Karwa	No	Flat No 804 A Wing Spring Bloo, B G Shirke Road Opp Bharat Formundhwa, Pune-411038	12,305	0.05%	0.04%
65	Ajit Kumar Jain Dugad	No	H No 16 Wellington Enclave, Rukmini Devi Colony Phase 2 Weaoc Gate Secunderabad-500026	1,51,285	0.55%	0.55%
66	Aarti Nirmal Tanna	No	Geetanjali Apartments, 3-5-141/E/7/15 Ram Kotenarayanaguda, Hyderabad- 500029	80,984	0.30%	0.29%
67	Gopal Sharma Doba	No	14-2-179 / K Hari Om Colony, Gosawami Mandirbegum Bazar, Hyderabad -500012	13,575	0.05%	0.05%
68	Mahesh Sharma	No	Hno 14-2-179/K Hari Om Colony, Near Goswamymandirbe-gumbazar, Hyderabad -500012	27,747	0.10%	0.10%
69	Mukundlal Doba	No	Hno 14-2-179/K,Shainayat Gunjgosawami Mandir, Hyderabad-500012	77,500	0.28%	0.28%
70	Nirmalkumar Laxmikant Tanna	No	3-5-141/E/7 Eden Bagh Ram Kote, Himayathnagar, Hyderabad Telangana-500029	45,200	0.17%	0.16%
71	Prashanth Goel	No	H No 21-1-929 Flat No 406,Ghansi Bazar, Hyderabad-500002	40,000	0.15%	0.15%
72	Premlata Doba	No	Hno 14-2-179/K,Shainayat Gunggosawami Mandir Goshamahal, Hyderabad-500012	67,500	0.25%	0.25%
73	Radhe Shyam Sharma	No	Hno 14-2-179/K Hari Om Colony, Gosawami Mandirbegumbazar, Hyderabad-500012	27,500	0.10%	0.10%
74	Ramesh Kumar Doba	No	14-2-179/K Hari Om Colony, Gosawami Mandirbegumbazar, Hyderabad -500012	11,595	0.04%	0.04%
75	Sunil Siddamsetty	No	Plot No 13 P And T Colony, Behind Apollo Hospitalopp Vikrampuri Colony, Secunderabad-500009	1,42,319	0.52%	0.52%
76	Susheela Devi Agarwal	No	5-9-29/D,Basheer Bagh, Hyderabad-500063	40,850	0.15%	0.15%
	Total			**1,38,30,091**	**50.66%**	**50.21%**

Completion of SPA 1 Conditions and the Initial Tranche Closing and closing under SPA 2:

6.5. In terms of SPA 1, the Acquirer was to complete the acquisition of 10% of the Expanded Voting Share Capital from the Promoters. Initial Tranche Closing was subject to (a) receipt of Mandatory Statutory Approvals (*as defined in the LOF*) and the completion of the conditions precedent under the SPAs; (b) completion of 21 Working Days from the date of the DPS; and (c) completion of the Qualified Institutional Placement (*as defined in the LOF*).

6.6. The Acquirer issued and allotted 48,69,565 equity shares to 143 institutional buyers at an issue price of INR 4,600 per equity shares aggregating to INR 22,39,99,99,000.00.

6.7. All the SPA 1 Conditions were either completed or waived by the parties to SPA 1. In terms of its facility agreement with the Federal Bank, Target Company has received the consent of Federal Bank via a no objection letter dated May 28, 2024 in order to undertake the transactions under the Transaction Documents. The same has been made as a part of the documents available for inspection.

6.8. Accordingly, the Initial Tranche Closing and closing under SPA 2 was completed on July 5, 2024 by way of various on-market transactions, including acquisition through block deal window, whereby the Acquirer acquired 76,39,492 Equity Shares amounting to 27.98% of the paid-up share capital and 27.73% of Expanded Voting Share Capital of the Target Company. On July 4, 2024, the Acquirer acquired 30,21,293 Equity Shared by placing on-market orders in the open market at various prices ranging between INR 1,392.90 and INR 1,415.00. Additionally, on July 5, 2024, certain Identified Public Shareholders and the Promoters on one hand and the Acquirer on the other hand, undertook on-market trade through the block deal window for 46,18,199 Equity Shares at a price of INR 1,398.50 per Equity Share. Other than the above acquisition, the Acquirer has not acquired any Equity Shares of the Target Company between the date of the Public Announcement till date.

Change in composition of the Board of the Target Company:

6.9. On July 6, 2024, (a) the Promoters (other than Mr. CV Subramanyam) and other directors resigned from the Board of the Target Company; (b) and the Acquirer appointed such number of directors as deemed appropriate; and (c) Mr. Srikanth Chakkilam resigned as the chief executive officer of the Target Company and subject to the mutual agreement between the Acquirer or its affiliates and Mr. Srikanth Chakkilam, Mr. Srikanth Chakkilam shall be employed with the Acquirer.

6.10. On October 1, 2024, Mr. CV Subramanyam voluntarily resigned as the chairperson of the Board and a non-executive director from the Board of the Target Company. Accordingly, as on the date hereof, none of the nominee directors of the existing Promoters are represented on the Board and the Acquirer has sole control over the Target Company. Please refer to paragraph 4.13 of the LOF for the current composition of the Board of the Target Company.

Financial Arrangements:

6.11. The total consideration for the Offer Size at the Offer Price, assuming full acceptance of this Offer is INR 10,13,45,27,150 (**"Maximum Consideration"**).

6.12. The Acquirer, the Manager to the Offer and the Escrow Bank (*as defined in the LOF*) entered into an escrow agreement dated May 2, 2024, pursuant to which the Acquirer opened the Offer Escrow Account (*as defined in the LOF*) and deposited INR 10,13,45,272 being 1% of the Maximum Consideration in accordance with the Takeover Regulations.

6.13. The Acquirer further deposited INR 10,03,31,81,879 on May 31, 2024 in the Offer Escrow Account which together with the amount already deposited therein constitutes 100% of the Maximum Consideration. Bank guarantee provided by the Escrow Bank of INR 1,77,28,00,000/- has been revoked post the deposit made by the Acquirer on May 31, 2024. The current balance of the Offer Escrow Account (including fixed deposit linked to Offer Escrow Account) is INR 10,33,99,38,743.

6.14. PAC had been granted a committed line of financing on May 2, 2024 for an amount not exceeding USD 250 million by the Hongkong and Shanghai Banking Corporation, GIFT City branch to fund the acquisition of the Equity Shares of the Target Company. However, given that the Offer Escrow Account was funded with 100% of the Maximum Consideration by the Acquirer, such committed line of funding has been revoked.

Additional disclosures in the LOF:

6.15. Additional disclosures in relation to the Open Offer or the Acquirer, Promoters of the Target Company and the Target Company that have been adequately incorporated in the LOF are set out below:

(a) The erstwhile promoters of the Target Company, i.e. Mr. Kukunuru Kumar Bapuji and Kukunuru Samba Siva Rao held approximately 6.83% of the share capital of the Target Company and the incumbent promoters of the Target Company held approximately 33% of the share capital of the Target Company. Since the Promoters held approximately 33% of share capital of Target Company, the Acquirer, in addition to SPA 1, also entered into SPA 2 in order to acquire a majority shareholding in the Target Company;

(b) Prior to the date of the Initial Tranche Closing, the Acquirer and the PAC were not associated with the Target Company in any capacity. As of the date hereof, the Acquirer and the PAC are not associated with the Identified Public Shareholders (*as defined in the LOF*) or the Promoters of the Target Company in any capacity, other than with respect to the transaction under the Transaction Documents. Further, the Promoters of the Target Company are not associated in any capacity with the Identified Public Shareholders except Kukunuru Kumar Bapuji and Kukunuru Madhava Lakshmi. The erstwhile promoters, i.e. Mr. Kukunuru Kumar Bapuji and Kukunuru Samba Siva Rao were declassified as the promoters of the Target Company in 2018. Further clarifications regarding the relationship between the parties are set out in paragraphs 2.1.22 and 2.1.23 of the LOF;

(c) The Acquirer, PAC and the Target Company, along with their respective promoters, or directors are not categorized as willful defaulters in terms of Regulation 2(1)(ze) of the Takeover Regulations;

(d) The Acquirer, PAC and the Target Company, along with their respective promoters, or directors are not categorized or declared as fugitive economic offenders in terms of Regulation 2(1)(ja) of the Takeover Regulations;

(e) Update in relation to the financial information of the Acquirer and the Target Company to include un-audited limited reviewed financials of three months ended June 30, 2024. Further, the financial information of the PAC was updated to include the financials of Financial Year ended March 31, 2024. For more information on the updated financials, please refer to paragraphs 3.1.15, 3.2.12, and 4.14 of the LOF;

(f) A note has been made to read the shareholding pattern of the Target Company set out in paragraph 4.15 of the LOF basis the completion of the Initial Tranche Closing and closing under the SPA 2 and the same can be referred at paragraph 4.15 of the LOF; and

(g) Clarification that the copies of the documents for inspection mentioned in paragraph 9 of the LOF will be available for inspection to the Public Shareholders electronically during the Tendering Period along with the procedure to be followed in order to access the same is mentioned in paragraph 9.1 of the LOF. Additionally, further documents including *inter alia* the documents in relation to the Mandatory Statutory Approvals (*as defined in the LOF*), Amendment Agreement to SPA 1, observation letter on the DLOF as issued by SEBI are also available to Public Shareholders for inspection.

7. Status Of Statutory Approvals

7.1. The completion of the transactions under the SPAs was subject to the satisfaction of certain conditions precedent, including the receipt of Mandatory Statutory Approvals which included the CCI Approval and the HSR Approval.

7.2. Pursuant to the notice dated May 21, 2024, bearing combination registration number C-2024/05/1151 filed by the Acquirer and the Target Company with the CCI under sub-section (2) of Section 6 of the Competition Act, 2002, the Acquirer received the CCI Approval on June 25, 2024. The Acquirer had filed the notification and report forms bearing premerger notification transaction number 20241240 in relation to the proposed transactions under the SPAs on May 29, 2024 and the waiting period for the HSR Approval expired on June 28, 2024.

7.3. As on the date hereof, to the best of the knowledge of the Acquirer, there are no statutory approval(s) required by the Acquirer to complete the acquisitions under the SPAs. Sr. no. 4 on the cover page of the LOF should also be read accordingly.

8. Revised Schedule of Major Activities

No.	Activity	Schedule (Day and Date)	Revised Schedule (Day and Date)[1]
1	Issue of PA.	Thursday, May 2, 2024	Thursday, May 2, 2024
2	Date of publishing the DPS in the newspapers.	Thursday, May 9, 2024	Thursday, May 9, 2024
3	Date of filing of the DLoF with SEBI.	Thursday, May 16, 2024	Thursday, May 16, 2024
4	Last date for the public announcement of competing offer(s).[2]	Friday, May 31, 2024	Friday, May 31, 2024
5	Last date for SEBI observations on the DLoF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager).	Friday, June 7, 2024	Friday, October 11, 2024[3]
6	Identified Date[4]	Tuesday, June 11, 2024	Tuesday, October 15, 2024
7	Date by which the Letter of Offer is to be dispatched to the Public Shareholders whose name appears on the register of members on the Identified Date.	Wednesday, June 19, 2024	Tuesday, October 22, 2024
8	Last date for upward revision of the Offer Price / Offer Size.	Monday, June 24, 2024	Friday, October 25, 2024
9	Last Date by which the committee of the independent directors of the Target Company shall give its recommendation to the Public Shareholders of the Target Company for this Offer.	Monday, June 24, 2024	Thursday, October 24, 2024
10	Date of publication of Offer opening public announcement in the newspapers in which the DPS has been published.	Tuesday, June 25, 2024	Monday, October 28, 2024
11	Date of commencement of the Tendering Period (Offer Opening Date).	Wednesday, June 26, 2024	Tuesday, October 29, 2024
12	Date of closure of the Tendering Period (Offer Closing Date).	Tuesday, July 9, 2024	Tuesday, November 12, 2024
13	Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders of the Target Company.	Wednesday, July 24, 2024	Wednesday, November 27, 2024
14	Last date for issue of post-offer advertisement.	Wednesday, July 31, 2024	Wednesday, December 04, 2024

Notes:

[1] *Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.*

[2] *There is no competing offer to this Offer.*

[3] *Actual date of receipt of SEBI's observations on the DLoF.*

[4] *Date falling on the 10th Working Day prior to the commencement of the Tendering Period. The Identified Date is only for the purpose of determining the Public Shareholders (as defined below) as on such date to whom the Letter of Offer would be sent. It is clarified that all the Public Shareholders of the Target Company (registered or unregistered are eligible to participate in this Offer at any time prior to the closure of this Open Offer,) except the following:(i) Acquirer and PAC; (ii) the parties to the Share Purchase Agreement (as mentioned in paragraph 2) of the LoF; and (iii) the persons deemed to be acting in concert with the persons set out in (ii) above).*

9. Other Information

9.1. The Acquirer, PAC and their directors in their capacity as directors accept full responsibility for the information contained in this Offer Opening Public Announcement and Corrigendum (other than the information pertaining to the Target Company or the Sellers, which has been obtained from publicly available sources or provided by the Target Company/ Sellers).

9.2. This Offer Opening Public Announcement and Corrigendum is expected to be available on SEBI's website at (www.sebi.gov.in).

ISSUED ON BEHALF OF THE ACQUIRER AND PAC BY THE MANAGER TO THE OFFER	REGISTRAR TO THE OFFER
IIFL SECURITIES	LINK Intime
IIFL Securities Limited 24th Floor, One Lodha Place Senapati Bapat Marg Lower Parel (West), Mumbai 400 013, Maharashtra, India **Tel:** +91 22 4646 4728 **E-mail:** ctl.openoffer@iiflcap.com **Investor grievance e-mail:** ig.ib@iiflcap.com Website: www.iiflcap.com **Contact person:** Mukesh Garg/ Pawan Jain **SEBI registration no.:** INM000010940	**Link Intime India Private Limited** C-101, 1st Floor, 247 Park L.B.S. Marg, Vikhroli West Mumbai 400 083, Maharashtra, India Tel: +91 810 811 4949 **E-mail:** Cignititech.offer@linkintime.co.in **Website:** www.linkintime.co.in **Investor grievance e-mail:** Cignititech.offer@linkintime.co.in **Contact person:** Ms. Pradnya Karanjekar **SEBI Registration No.:** INR000004058

For and on behalf of the Acquirer and the PAC

Sd/

Authorised Signatory

Place: New Delhi

Date: October 26, 2024

****

ఇంజనీరింగ్ విద్యార్థినులకు మోటివేషన్ లెక్చర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిల మోటివేషన్ లెక్చర్ నిర్వహించారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్, బిందు గొంగటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేడు గర్ల్స్ దేనిలో తక్కువ కాదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రో. పైడి మర్రి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-పూడూర్

పూడూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003కు సంబంధించిన 10వ తరగతి పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరుపుకున్నారు. తమకు చదువు చెప్పిన పూర్వ గురువులను కార్యక్రమానికి పిలిచి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నేర్పిన విద్యతో ఉన్నత స్థాయిలో ఉన్నామని పలువురు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సాయన్న, అష్టావధాని అంజయ్య, ప్రతాప్‌రెడ్డి, రాహుఫ్, కిషన్, లక్ష్మీ నర్సమ్మ, నళిని పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కమాన్ పనులకు శంకుస్థాపన

- నిర్మాణానికి రూ.లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డులోని రెండో వార్డు రసూల్ పురలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ స్వాగత ద్వార తోరణం(కమాన్) పున నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ శంకుస్థాపన చేశారు. ఆదివారం ఆలయ కమిటీ వాళ్లు నిర్వహించిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన నిర్మాణం కోసం తన వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అందులో తక్షణమే రూ. 50 వేలు అందజేశారు. కార్యక్రమంలో రాజు, రఘు రామన్, మురళీ, వినోద్, శ్యామ్, గోవర్ధన్, గోపాల్ యాదవ్, గోపాల్ రాజు, నరేందర్, హనుమంత్ రావు, సాయి, సుధ తదితరులు పాల్గొన్నారు.

పోతలింగరాజు ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం లో ఆదివారం పోతలింగరాజు ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయ ప్రధానార్చకులు వేణు మాధవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన హాజరై ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్, నాగరాజు, నాగేశ్వర్ రావు, నార్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్యారీ షరీఫ్‌లో పాల్గొన్న ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మహమ్మద్ అబ్దుల్ ఆధ్వర్యంలో న్యూ బోయిన్‌పల్లి సర్వేర్ షా ఖాద్రి గ్యారీ షరీఫ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతప్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో షకీబ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేయండి

- బీసీ నేత లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

నేటి నుంచి (అక్టోబర్) 28 నుండి నవంబర్ 13 వరకు 17 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులగణన సర్వేలో భాగంగా పర్యటన చేస్తున్న బీసీ కమిషన్‌కు ఆయా జిల్లాల నాయకులు బీసీలకు కావాల్సిన వివిధ అంశాలపై విజ్ఞప్తులను సమర్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో బీసీ కమీషన్ చైర్మెన్, సభ్యులకు విజ్ఞప్తులు సమర్పించవలసి ఉంటుంది. 28న అక్టోబర్ ఆదిలాబాద్, 29న అక్టోబర్ నిజామాబాద్, 30న అక్టోబర్ సంగారెడ్డి, నవంబర్ 1న కరీంనగర్, 2న రంగల్, 4న నల్గొండ, 5న ఖమ్మం, 7న నవంబర్ రంగారెడ్డి, 8న నవంబర్ మహబూబ్‌నగర్, 11న హైదరాబాద్, 12,13న హైదరాబాద్ లోని బీసీ కమిషనర్ కార్యాలయంలో బీసీ చైర్మెన్, కమిషన్ సభ్యులు అందుబాటులో ఉంటారని లింగంగౌడ్ తెలిపారు.

అవగాహనలేమీ, అలసత్వం క్యాన్సర్‌కు కారణం



- సినీ తారలు సంయుక్త, మీనాక్షి

నవతెలంగాణ-బంజారా హిల్స్

క్యాన్సర్ పోరాటానికి ఆత్మవిశ్వాసం ఎంత తోడ్పాటు అందిస్తుందని క్యాన్సర్‌కు కారణం మనం చేసే అలసత్వం అవగాహన లేని కూడా అంతే కారణమవుతుందని ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరిలు తెలిపారు. ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకొని రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడకను ప్రతి ఏటా అక్టోబర్ మాసాన్ని ప్రపంచ రొమ్ము క్యాన్సర్ మాసంగా ప్రపంచ వ్యాప్తంగా పాటిస్తారు. ఆదివారం బంజారాహిల్స్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన సినీ తారలు జెండా ఊపి కాలి నడక అవగాహన సదస్సును ప్రారంభించారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కలిపించడమే ప్రధాన లక్ష్యంగా సంస్థలు వివిధ రకాల కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగానే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, జిఎస్ ఆర్. ప్రసాద్‌లు ఆస్పత్రి ఆవరణలో ఉన్న స్వర్గీయ నందమూరి బసవతారకం స్వర్గీయ నందమూరి తారక రామారావులా విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వైఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన క్యాన్సర్ వైద్యం అందించాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆస్పత్రి స్థాపనకు పూనుకున్నారని వివరించారు. ఈ సంస్థ పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ క్యాన్సర్ వైద్య చికిత్సలో దేశంలోనే అత్యధిక సదుపాయాలు కలిగిన ఆస్పత్రిగా పేదలకు వైద్యం అందిస్తున్న ఆస్పత్రిగా పేరుగాంచిదాని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిపించాల్సిన అవసరం ఎంతో ఉందని అందుకోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో బసవతారకం ఎపుడూ ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ సంవత్సరపు రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం యొక్క స్లోగన్‌ను బసవతారకం నిజం చేస్తోందని రొమ్ము క్యాన్సర్ పై యుద్ధంలో ఎవరూ ఒంటరి కాకూడదనే దానిని సంస్థ నిజం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా విచ్చేసిన విశిష్ట అతిథితులుగా హీరోయిన్లు మాట్లాడుతూ.. క్యాన్సర్‌తో పోరాడటం అంత సులభం కాదన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక వైద్యం కారణంగా చికిత్స అందుబాటులోనికి వచ్చిందని చెప్పారు. కానీ ప్రజలలో క్యాన్సర్ పై అవగాహన పెరిగి వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రికి వచ్చే బదులు ముందుగానే గుర్తించి రాగలగితే తప్పక దానిని నయం చేయవచ్చన్న



విషయాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి వస్తే కృంగిపోకుండా ధైర్యంగా నిపుణులైన వైద్యుల మార్గదర్శనంలో పోరాడితే తప్పకుండా విజయాన్ని సాధిస్తారన్నారు. ముఖ్యంగా మహిళలు రొమ్ము క్యాన్సంపై అవగాహన కలిపించుకొని స్వీయ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ముఖ్యంగా ఒక వయస్సు తర్వాత ఇలాంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత మనోధైర్యంతో ఎదుర్కోవడం కూడా ఎంతో అవసరమని నటి మీనాక్షి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమాలలో సీఈఓ డా.కె కృష్ణయ్య, ఎండి డా. టియస్ రావు, ఎంఎస్ డా.ఫణికోటేశ్వరరావు, రొమ్ము క్యాన్సర్ వైద్య నిపుణులు డా.సెకె నాయుడు, డా నిషా హరిహరన్, డా.ప్రతిమా కనుమూరి, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినిలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

గ్రామ దేవతల చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ హమాలీ బస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠించి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వార్షిక పూజలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బస్తీ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. బస్తీ ప్రజలు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని, బొడ్రాయి ప్రతిష్ఠిస్తే అంతా మంచి జరుగుతుందని పండితులు సూచించారని చెప్పారు. బొడ్రాయి ప్రతిష్ఠ జరిగిన నాటి నుండి బస్తీలో అందరం ఎంతో సంతోషంగా ఉన్నామని బస్తీ వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, రమణ, సురేష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.సతీష్ కుమార్ రాసిన బుక్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ఇంజినీరింగ్ విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడేలా మెకట్రానిక్స్, అల్గారిథమ్స్‌పై సులభమైన పద్ధతిలో సహచర పరిశోధకులతో కలిసి ఓయూ అధ్యాపకుడు ప్రొఫెసర్ సతీష్ కుమార్ రూపొందించిన 'కంప్యూటేషనల్ ఇంటెలిజెంట్ టెక్నిక్స్ ఇన్ మెకట్రానిక్స్' పుస్తకాన్ని ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం ఆవిష్కరించారు. లాబోరేటరీల్‌లో జరిగే పరిశోధనలకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు ఒక రిఫరెన్స్‌గా వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా ప్రొ. కుమార్ అభిప్రాయపడ్డారు. ఆయా విభాగాల్లో పరిశోధనలను మరింత సులభతరం చేసేందుకుగాను అధ్యాపకులు, పరిశోధకులు ఇలాంటి పుస్తకాలు తీసుకు రావాలని కోరారు. ఫలితంగా ఉత్తమ పరిశోధనలకు ఓయూ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భం గా ప్రొ.సతీష్ కుమార్‌ను వీసీ అభినందించారు. మెకట్రా నిక్స్, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ అప్రోచ్‌లు, సిమ్యులే షన్, మోడలింగ్ కాన్సెప్ట్‌లు, ఆర్కిటెక్చర్‌లు, నానోటెక్నా లజీ, రియల్ టైమ్ మానిటరింగ్, కంట్రోల్, వివిధ్న యాక్యుయేటర్‌లు, సెన్సార్‌లకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ పుస్తకంలో నిక్షిప్తం చేసినట్లు రచయిత ప్రొ. సతీష్ కుమర్ తెలిపారు. మెకట్రానిక్స్ ఇంజనీరింగ్ లో కనిపించే అల్గారిథమ్‌లు, టెక్నిక్‌లు, రియల్ టైమ్ ఉదాహరణలతో బాగా వివరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పైడి మర్రి. చంద్రశేఖర్,హెడ్ ప్రొ. విద్యాసాగర్, ప్రొ. మంగు, డాక్టర్ లింగ్ స్వామి, డాక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో ప్రభుత్వం మోసం



- కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి

నవతెలంగాణ-ఓయూ

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బౌద్ధ నగర్ డివిజన్‌లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ శక్తివంతమైన పార్టీ బీజేపీ అని, ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రానున్న ఎన్నికలలో తెలంగాణలో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని సారంగపాణి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని సికింద్రాబాద్ లో నంబర్ వన్ స్థానంలో బీజేపీ సభ్యత్వం కొనసాగుతుం దని సారంగపాణి అన్నారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజ లను మోసం చేసిందని, రెక్కడితే గాని డొక్కాడని పేద ప్రజలందరూ కాంగ్రెస్‌పై పెట్టుకొని ఆశలన్నీ నీరుగారి పోయాయని అవినీతి పార్టీగా కాంగ్రెస్ పార్టీ మారిపోయిం దని ఇక జన్మలో కాంగ్రెస్‌కు ప్రజలందరూ ఓటు వేయరని సారంగపాణి అన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని తెలిపారు. సభ్యత నమోదులో అందరు కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, కందటి నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, మనోజ్, రవి యాదవ్ పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం



నవతెలంగాణ కంటోన్మెంట్

బస్తీబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ సభ్యుడు రామకృష్ణ మూడో వార్డులోని మడ్ ఫోర్ట్‌లో పర్యటించారు. స్థానికులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ బీజేపీ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పర్యటనలో బీజేపీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నా లేకపోయినా బీజేపీ నాయకులు నిరంతరం ప్రజల మధ్యలో అంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి అంతా కూడా కంటోన్మెంట్ బోర్డ్ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అరుణ్, స్థానికులు మహేందర్, యశాన్, నరేష్, రోషన్, ఇజాజ్, రేఖ, అనురాధ, ప్రవీణ్ పాల్గొన్నారు.

రెడ్ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆదివారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న'అనే నినాదంతో వాళ్లు పేదలకు అండగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిత్యం అన్నదానాలు చేస్తూ పేదల ఆకలి దాహార్తిని తీర్చుతున్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖ నటుడు శేఖర్ భాష, అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ పెద్ది శంకర్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రి లో ఉన్న రోగులకు, వారి బంధువులకు నిత్యాన్న దానం చేయాలని సంకల్పించి, నిత్య అన్నదానానికి నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ కు సహకారాలు అందించిన డాక్టర్ పి.సంతోష్, డాక్టర్ అర్చనలు అన్నదానంలో పాల్గొని మాట్లాడుతూ.. రెడి టూ సర్వ్ ఫౌండేషన్ ఆకలితో ఉన్న వారికి అన్నం అందించే సేవ చేయాలని ముందుకు వచ్చి నిరంతరం కృషి చేస్తున్న ఫౌండేషన్ టీంకు అభినందనలు తెలియజేశారు. 500 మందికి ప్రతి ఆదివారం ఫుడ్ అందజేయడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను విస్తృతంగా రెడి టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమలలో తమ వంతు సహాయన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినటర్ ప్రకాష్, లక్ష్మణ్, చైతన్య ప్రవీణ్, నితిన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుతో ఉజ్వల భవిష్యత్తు





- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆమనగల్

ఉన్నత చదువుతో ఉజ్వల భవిష్యత్తు దొరుకుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి ఆటల పోటీలను పురస్కరించుకుని నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని, నిల్వ ఉన్న కూరగాయలను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి తరగతుల నిర్వహణ, భోజనాల సదుపాయాలు తదితర విషయాలను తెలుసుకున్నారు.

పలు శుభకార్యాల్లో..

నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రముఖ నాయకుల బంధువుల వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కౌన్సిలర్ గోరటి శ్రీనివాస్ బంధువు కుర్మిద్ద మల్లేష్ నిర్మాతగా రూపొందించిన సీతమ్మ వీడియో సాంగ్ ప్రోమోను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే సమక్షంలో..

కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీ, 327 యూనియన్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, సభ్యులు శ్రీనివాస్ తదితరులను ఐఎన్‌టీయూసీ కండువాలతో ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, యూనియన్ నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీధర్ చారి, కొమ్ము కృష్ణ, ప్రసాద్, రాఘవేందర్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, రాములు, సంతు యాదవ్, పడకండి వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

నవతెలంగాణ చంపాపేట్

పారిశుధ్య నిర్వహణ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కాలనీ, బస్తీల్లో చెత్తాచెదారం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బందిని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి ఆదేశించారు. సైదాబాద్ డివి జన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. డివిజన్‌లో ముందుగా రెడ్డిబస్తీ, హరిజన్ బస్తీ, న్యూ సైదాబాద్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీల్లో వ్యర్థాలను తొలగింపుపనులను సిబ్బంది కొనసాగించాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి కాలనీ, బస్తీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జీహెచ్ఎంసీ మలక్పేట సర్కిల్ ఏఎంహెచ్ఓ అనురాధ, జవాన్ నర్సింగ్ రావు, ఎస్ఎస్ఏ చంద్రప్రసాద్, మహేం దర్, రాజు, సుధీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్‌లతో చెత్త తొలగింపు

మూసారాంబాగ్ డివిజన్ లోని అన్ని కాలనీల్లో రహదారులు, పార్కుల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సలీంనగర్‌లోని సౌత్ వెస్ట్ పార్కులో పేరుకుపోయిన చెత్తను శనివారం స్పెషల్ డ్రైవ్ ద్వారా తొలగింపజేశారు. ఈ కార్య క్రమంలో డివిజన్ నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి, ఏఎంహెచ్ఓ అనురాధ, జవాన్ రమేశ్, సూపర్వైజర్లు శ్రీను నాయక్, నర్సింగ్‌రావు, అక్షయ్, కాలనీ వాసులు ఓంప్రకాశ్, దినేశ్, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని వైస్ చైర్మెన్ పద్మారావు.. అన్న అమరుడు తుడుము మల్లేష్ సంవత్సరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. పాల్గొని మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ, నాయకులు సగ్గిడి శ్రీనివాస్, రవీందర్ నాయక్, బిక్షపతి, మల్లేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలువురి నూతన గృహ ప్రవేశ మహోత్సవాలకు హాజరై.. వారికి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు పరచాలి..



- కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ కార్యదర్శి కె.మనోచారి అధ్యక్షతన ఆదివారం సీపీఐ నాయకుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో ప్రభుత్వం అధికారం వచ్చాక ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ నిధుల లేమితో అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని తెలిపారు. ప్రధానంగా మహిళలకు రూ.2,500లు, ఆసరా పించన్ల పెంపు, రేషన్ కార్డులు, విద్యుత్, గ్యాస్ వంటి హామీలను వెంటనే వాటి అమలుకు ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జరగబోయే సీపీఐ పార్టీ, ప్రజా సంఘాల మహా సభలను కార్యకర్తలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమనికి సీపీఐ నాయకులు కె. కృష్ణాచారి, రాజు గౌడ్, దావీద్, నారాయణ, చంద్రమ్మ, ఉమారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో విఫలం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి/బాలానగర్



హైదరాబాద్ మహా నగరంలో ప్రజల బాగోగులు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్‌లు చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపా యలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకు న్నామని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ప్రెసిడెంట్ శాకయ్య, ఖాజా, సుధాకర్ రెడ్డి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి



నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్ మేళా గొప్ప అవకాశం అని ఈ అవకాశాన్ని నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. కూకట్‌పల్లి మూసాపేట్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో మ్యాజిక్ బస్, వీర్ సావర్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో.. స్థానిక కార్పొరేటర్ పర్యవేక్షణలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ మెగాజాబ్ మేళాలో 50 కంపెనీలకు పైగా పాల్గొని, ఐదు వేల మంది కి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే వారు పదవ తరగతి ఇంటర్మీడియట్, యూజీ, బిఈ, బిటెక్, ఎంటెక్, బిఎ, బిఎస్సి, బికాం, డిప్లమా హెూల్డర్స్, ఎంబిఏ, ఎంసిఈ, బి ఫార్మసీ, విద్యార్హతలు గల అభ్యర్థులు ఈ నెల 29 వ తేది మంగళవారం ఉదయం 9 గం॥ నుంచి సాయం త్రం 5గం॥ వరకు మూసాపేట్, హనుమాన్ చౌక్, గాంధీ బొమ్మ వద్ద గల వార్డ్ కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. కావున నిరుద్యోగ, యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కోరారు.

లైఫ్ స్పాన్ ఆస్పత్రికి బెస్ట్ ఎమర్జింగ్ అవార్డు అందజేత..



- ఆస్పత్రి సేవలను అభినందించిన వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-దుండిగల్

వైద్యరంగంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న లైఫ్ స్పాన్ యాజమాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తక్కువ కాలంలో మంచి పేరు తెచ్చుకొని వైద్య రంగంలో ప్రజలకు అనారోగ్య భారిన పడిన వారికి ప్రాణానష్టం లేకుండా.. ఎమర్జెన్సీ సేవలో ఎంతో ఓర్పుతో వైద్యం అందించడంలో లైఫ్ స్పాన్ ఆస్పత్రి నిష్ఠాత్మమైన సేవలందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అత్యావసర సేవలు, కార్డియాక్ అరెస్టులు, బ్రెయిన్ స్ట్రోక్‌లు ఎక్కువగా జరుగుతున్న ఈ రోజుల్లో క్రిటికల్ కేర్ విభాగంలో ప్రత్యేక దృష్టి సారించి.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి ప్రాణాలు కాపాడడంలో లైఫ్‌స్పాన్ యాజమాన్యం, వైద్య బృందం ముందంజలో ఉందని అభినందించారు. హైదరాబాద్ జంట నగరాలలో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ.. సేవల్లో ముందున్న లైఫ్ స్పాన్ ఆస్పత్రికి తెలంగాణ ప్రభుత్వం బెస్ట్ ఎమర్జింగ్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా లైఫ్ స్పాన్ ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ నరేంద్ర రామ, డాక్టర్ సురేష్ రాజు, డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్‌లు అవార్డును అందుకున్నారు. లైఫ్ స్పాన్ హాస్పిటల్ రాబోయే రోజుల్లో మరింత ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ సేవలు గుర్తించి అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

జీడిమెట్లలో 5కె రన్ పాల్గొన్న యువత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల మెయిన్ రోడ్‌లో డెకత్‌లన్ వద్ద మనోహర్ ట్రస్ట్ సభ్యులు అనంత్ కుమార్, దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో.. నిర్వహించిన 5కె రన్‌కు విశేష స్పందన లభించింది. 5కె రన్ ఫిజికల్ ఫిట్నెస్ అవార్నెస్ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి పాల్గొని ప్రారంభించారు. పలు రకాల వ్యాధుల నివారణకు రన్ చక్కటి ఔషధంగా పనిచేస్తుందన్నారు. ఈ ఈవెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా శరీరక, మానసిక, ఆరోగ్యం మెరుగుపడుతుందని భరత సింహారెడ్డి అన్నారు.

భవిష్యత్‌లో..

ప్రజా ఉద్యమాలు,పోరాటాలు చేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-దుండిగల్



ఓ వైపు మతతత్వ బీజేపీ విధానాలపై పోరాడుతూనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకై భవిషత్తులో ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్మించాలని సీపీఐ(ఎం) బాచుపల్లి మండల రెండవ మహాసభలో డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సీపీఐ(ఎం) బాచుపల్లి మండల రెండవ మహాసభలు ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ కృష్ణారావు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మొదటగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బి .శ్రీరాములు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభను ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ..అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల్లో సంక్షోభాల కాలం నడుస్తున్నదని వాటి నుంచి బయట పడడానికి సామ్రాజవాద దేశాలు ముఖ్యంగా అమెరికా సామ్రాజ వాద దేశం రష్యా ఉక్రేన్‌కు మధ్య ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య గత రెండు సంవత్సరాలుగా యుద్ధం జరుగుతుందన్నారు. దీనివల్ల ఆయా దేశాల్లో ప్రజలు వేలాదిగా మరణించారని తెలిపారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాలపై ప్రభావం పడుతుందని పేర్కొన్నా రు. నిత్యాసరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ 400 సీట్లతో అధికారంలోకి వస్తానన్న గంభీరంతో ఎన్నికల్లోకి పోయి చావు తప్పి కన్నులొట్ట పోయినట్టు 240 సీట్లు వచ్చాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మద్దతుతో.. అలాగే బీహార్లో నితీష్ కుమార్ మద్దతుతో మతతత్వ బీజేపీమూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతత్వ విధానాల్ని కొనసాగిస్తుందన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజలు బీజేపీని తిరస్కరించారన్నారు. అలాగే భవిష్యత్తులో బీజేపీని పెరగనియ్యకుండా దాన్ని విధానాలపై నిరంతరం పోరాడాలని పార్టీ సభ్యులందరూ ఉక్కు క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న అది ఇచ్చినటువంటి హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరు గ్యారంటీల అమలుకై ప్రజలను సమీకరించి ఉద్యమాలు పోరాటాలు చేయాలని అన్నారు. మండలంలో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి నీ నిర్మించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవనాన్ని నిర్మించాలన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని తెలిపారు. ఉచిత విద్యుత్తు అలాగే గ్యాస్ సబ్సిడీ అందరికీ అమలు చేయాలని మహిళలందరికి 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) బాచుపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బి.వెంకటరామయ్య కమిటీ సభ్యులుగా బాల వెంకటేశ్వరరావు, సిహెచ్ మల్లయ్య చారి, ఎం చంద్రశేఖర్ ఎం.కృష్ణయ్య, సి.సూర్యప్రకాష్ లను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో తీర్మానాలు మంచినీటి సమస్యపై అంబీర్ చెరువు సుందరీకరణ కాలుష్య నియంత్రణపై మూఢనమ్మకాల నిర్మూలనకై మండల కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరాజ్యం, మాధవి, ప్రవీణ్, ఎన్.బాలపీరు, రోజా శంకర్రావు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్వి షరీఫ్ వేడుకలు













నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, కేటీఆర్ కాలనీలో మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో.. నిర్వహించిన గార్వి షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియచేసి.. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నేత మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా.. డివిజన్‌లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, బాబాన్, గౌస్, ఇస్మాయిల్, అలీ, యాకుబ్, జఫర్, ఇర్ఫాన్, యూసఫ్, మున్ని, మెహబూబ్ పాల్గొన్నారు.

గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో జిల్లా గణేష్..

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఎన్‌టీఆర్ నగర్, కేటీఆర్ కాలనీలో.. మైనారిటీ సోదరులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, రూబెన్, శివ, ఫజల్, మజర్, గౌస్, మతపెద్దలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే

జగద్గిరిగుట్ట: ముస్లిం మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్, వివేకానంద్ నగర్‌లో (ఉర్స్ ఏ షరీఫ్)గార్వి ఉత్సవంలో పాల్గొని ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మైనారిటీల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మత పెద్దలు నరేష్, అలీ, ఆసిఫ్, మహబూబ్, చాంద్ పాషా, బాదే మస్తాన్, ఖదీర్ పాల్గొన్నారు.

ఫతేనగర్ దర్గాలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రార్థనలు..

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో ఉన్న హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్షా ఉర్స్ కార్యక్రమంలో భాగంగా.. ఆదివారం దర్గాని సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతోపాటు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆరిఫ్ బాయ్ ఆసిఫ్, అఫ్జల్, జావేద్, ఖాజా, లల్లు ఖాజా మహబూబ్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవాలు: కార్పొరేటర్ కొలుకుల జగన్..

జగద్గిరిగుట్ట: హిందూ ముస్లింల ఐకమత్యాన్ని ప్రతీకగా గార్వి షరీఫ్ ఉత్సవాలు దోహదపడతాయని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం గ్యార్మి ఉత్సవాలను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని సీసాల బస్తిలోని దర్గాను సందర్శించి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ సర్వమతాలకు నిలయమన్నారు.మతసామరస్యాలకు ప్రతీకగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ కొలుకుల జగన్ తో పాటు,యువ నాయకులు కొలుకుల జైహింద్‌ను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విట్టల్ ముదిరాజ్, సిఎస్.దాసు, పాషా బాయ్, ఖదీర్, ముంతాజ్ అలీ, షేక్ షూరే, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకోవాలి : కోలన్

జగద్గిరిగుట్ట :ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకొవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లో మైనార్టీ సోదరులు ఏర్పాటుచేసిన గ్యార్మి ఉత్సవాలకు హాజరయ్యారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మైనార్టీల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.శివ కుమార్, సుబ్బా రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉస్మాన్, తాహెర్ ఖాన్, ఇర్ఫాన్, సల్మాన్, మున్నాఅహ్మద్,ఫిరోజ్,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేస్తాం



- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో సుమారు రూ.55 లక్షలతో జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఏఈ శ్రావణితో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో ఇంకా మరి కొన్ని సీసీ రోడ్లు మంజూరు అయి ఉన్నాయని.. వాటి పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంకా సీవరేజ్ (మురుగునీటి) పైప్ లైన్లు వేయాల్సి ఉన్నాయి కాబట్టి.. సీవరేజ్ లైన్స్ పూర్తి చేయించి, మిగిలిన రోడ్లు కూడా మంజూరు చేయించి కాలనీ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఉన్నారు.

ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను ఖండించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- కూకట్‌పల్లి



ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ.. అసంబద్ధమైన కేసులు నమోదు చేయడంతో పాటు.. అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాజ్ పాకాల తన కుటుంబ సమేతంగా తన నివాసంలో జరుపుకుంటున్న ఫంక్షన్(పార్టీ)ని, చిలువలు పలువలుగా చేస్తున్న ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు. ఎక్కడో జరిగిన పార్టీని ఎక్కడో ఎవరికో ముడిపెట్టడం ద్వారా రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందననడంలో సందేహం లేదు. రాజ్ పాకాల తన నివాసంలో తన తల్లీ పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి, చేసుకున్న పార్టీని రేవ్ పార్టీ అంటూ ఫామ్ హౌస్‌లో జరిగిందంటూ.. తప్పుడు సమాచారం ఇస్తూ.. కుటుంబ సభ్యులనీ కూడా అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఉందన్నారు. పూర్తిగా కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వ డైరెక్షన్‌లో పోలీసులు వ్యవహరిస్తుండటాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయేరోజుల్లో వారే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. హైడ్రాతో పాటు మూసీనదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రదిష్ట మూటగట్టుకోవడంతో.. దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి అక్రమంగా కేసులు నమోదు చేస్తూ.. దృష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే విమర్శించారు. ఓ ఇంటిలో జరిగిన ఫంక్షన్‌ను బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు ముడిపెట్టడాన్ని ,అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను ఎంఎల్సీలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

రక్తదాన శిబిరంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

మోమిన్‌పేట్ మండలం చీమలధరీ గ్రామం మాజీ సర్పంచ్, ఉత్తమ అవార్డు గ్రహీత యం.నరసింహరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మెన్ దుర్గం చెరువు మల్లేశం సమక్షంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పాల్గొన్నారు. వికలాంగులకు వీల్‌చైర్స్ అందించారు. బంట్వారం గ్రామానికి చెందిన పి.వెంకటేశం, యేసు రక్తాన్ని అందించారు. వీరికి సర్టిఫికేట్ ఇతరులకు వీల్ చైర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో భీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా బంట్వారం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేన్ రెడ్డి మృతి



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన్ రెడ్డి(81) మృతి చెందారు. ఆదివారం సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఇంద్రసేన్ రెడ్డి అంబర్‌పేట నియోజకవర్గ నల్లకుంట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. హరినాథ్ రెడ్డి సొంత అన్న. ఇంద్రసేన్ రెడ్డి కాలేజీ రోజుల్లో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. 1960లో ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 1972లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1975లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, ఏఐసీసీ సభ్యుడిగా పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి టి.అంజయ్య మంత్రి వర్గంలో మొదటి రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా,1982-83 ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మెన్, ఏపీఐడిసి చైర్మెన్‌గా విశేష సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, ఎకనామిక్ కమిటీ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యుడుగా కొనసాగారు. ఇంద్రసేన్ రెడ్డికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బాణాసంచా నియంత్రణ చేసి పర్యావరణాన్ని కాపాడాలి

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.సీ.హెచ్ రంగయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దీపావళి పర్వదినాన వాయు, ధ్వని కాలుష్యాన్ని పెంచే మతాబులు, క్రాకర్స్ కాల్చడం ఆపేలా ప్రభుత్వాలు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అందుకు సహకరించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సీ.హెచ్ రంగయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మానవ జీవన అవసరాల కోసం అనివార్యంగా అనేక రకాల కాలు ష్యాలు పోగు పడుతున్నాయని, వాటిని నియంత్రించాల్సిన సమాజం ఇలా పండుగల పేరుతో కాలుష్యాన్ని పెంచే కార్యక్రమాలు చేయడం తగదన్నారు. కొన్ని రాష్ట్రాలు గ్రీన్ క్రాకర్స్‌కు మాత్రమే పండుగల రోజు కొద్దిపాటి సమయం కేటాయించాయని, తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆ దిశగా ఆలోచించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ రకమైన కాలుష్యాల నియంత్రణకు ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాల్సిన్న ఆ ఊసు ఎత్తకపోవడం దారుణమన్నారు. దశాబ్దాలుగా కాలుష్యాల కారణంగా ప్రకృతి విపత్తులు భయపెడుతుంటే పాలకులకు చీమ కుట్టినట్టు లేకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలుగు పాలకులు స్వయం చొరవ తీసుకుని, ఈ దీపావళికి గ్రీన్ క్రాకర్స్ మినహా మతాబులు, బాంబులు కాల్చ కుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, తమిళనాడు తదితర రాష్ట్రాల మాదిరిగా దీపావళి రోజు సాయంత్రం కేవలం 8 నుంచి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్స్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. పండుగ అంటే వెలుగులు పంచే శుభ ఘడియలు అని, అందుకు దీపాల చిరు దివ్వెలు పండుగ మొత్తం కొనసాగేలా ప్రజలకు సూచించాలని కోరారు. ప్రజలు మతాబుల కంటే దీపాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.


సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాల్లో గొప్ప పాటలు రాయగలం

- ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్



నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాల్లో గొప్ప పాటలు రాయగలమని ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఎ) 7వ తెలంగాణ రాష్ట్ర సదస్సు జరిగింది. అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం.గౌతమ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, గౌరవాతిథిగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ.. సాహిత్య అవగాహనతోనే ఇండియన్ ఫైల్స్ అనే సినిమాలో గేయం రాయగా ఎంఎం.కీరవాణి పాడిన తిరిగి చూడు తిరిగి చూడు అనే పాట నాకు ఎన్నో అవార్డులను, ప్రశంసలను తెచ్చిపెట్టిందన్నారు. నల్లా రాధాక్రిష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకుపోవడం కోసం డిసెంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో 1000 మందితో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ప్రపంచంలోని 8 దేశాల నుంచి, భారతదేశంలోని 27 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ కర్నాటక రాష్ట్ర అధ్యక్షురాలు, రచయిత ఎస్‌పి.వెంకమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఫణికుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల సంతోష్‌రెడ్డి, నాజర్ పాష, విష్ణు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



వీహెచ్ హనుమంతరావు జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ ప్రధాని కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, పాలినేని రామ్మోహన్ రావు, చందు పటేల్ నవతెలంగాణ-అంబర్‌పేట

దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలి

- బీసీ కులగణన సాధనకు డిసెంబర్ 5, 6న ఢిల్లీని ముట్టడిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర తరహాలోనే దేశ వ్యాప్తంగా జాతి జనగణనలో బీసీ కులగణనను చేపట్టాలని, బీసీ కులగణనపై బీజేపీ ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీ కులగణనను చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇప్పుడు పూర్తిగా విస్మరించిం దని, జాతి జనగణనలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలని, సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేయాల న్నారు. కేంద్రంలోని గత పది సంవత్సరాల బీజేపీ పాలన లో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకుండా, బీసీలపై క్రిమి లేయర్ విధించి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్లలో బీసీలకు అన్యాయం జరగడానికి ప్రధాన కారణం బీజేపీ పార్టీనేనని, ఆ పార్టీ దొడ్డిదారిన అక్రమంగా తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మూలంగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మూలంగానే బీసీ విద్యార్థులకు మెరిట్ ఉన్నప్పటికీ ఎక్కువ మార్కులు పొందినప్పటికీ ఉద్యోగ అవకాశాలు రావడంలేదని, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు మాత్రం పరీక్ష రాస్తే ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టబోయే జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలో జరగ బోయే మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా తక్షణమే బీసీ కులగణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళ లకు సబ్ కోటా కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో డిసెం బర్ 5, 6వ తేదీల్లో వేలాది మందితో 'చలో ఢిల్లీ' కార్యక్ర మాన్ని చేపట్టి ఢిల్లీలోని ఎర్రకోటను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జెఏసీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. దుర్గయ్య గౌడ్, గూడూరు బాస్కర్, సంధ్య, శంకర చారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొడుకునూరి సత్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శిగా పండ్ల మనోజ్

బీసీ ఉద్యమంలో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన తొడుపునూరు కృష్ణ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, హైదరాబాద్ నగరానికి చెందిన పండ్ల మనోజ్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. బీసీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తున్న ఇద్దరిని రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎన్నిక చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా తమపై ఎంతో నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాజుల శ్రీనివాస్ గౌడ్‌కు వారు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. బీసీ ఉద్యమం కోసం తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

'డబుల్' ఇండ్లలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) ముషీరాబాద్ కార్యదర్శి మద్యాల దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

మురారి పల్లిలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) ముషీరాబాద్ కార్యదర్శి మద్యాల దశరథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి మధ్యల దశరథ్ హాజరై మాట్లాడుతూ మురారిపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని కేటాయించి సంవత్సరం పూర్తయిన ఇప్పటికీ మంచినీరు, కరెంటు, డ్రయినేజీ పైపులైన్లు వేయడంలేదని బడ్జెట్ లేదని సాకులు చెప్తూ పనులు సాగదీస్తున్నారు. లబ్ధిదారులకు ఇండ్లు వచ్చిందని ఆనందం కూడా లేకుండా చేస్తున్నారన్నారు. అధికారులు పెండింగ్‌లో ఉన్న వాటర్, డ్రయినేజీ, కరెంటు పనులు వెంటనే పూర్తి చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకటేష్ కే.రమేష్, మహేందర్, హైదరా బాద్ సిటిజన్ ఫోరం నాయకులు విజయ్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్న క్రిమిలేయర్‌ను వెంటనే ఎత్తివేయాలన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ విద్యార్థులకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలని వేలాది మందితో అసెంబ్లీపై దాడి చేయడం జరిగిందని, ఈసారి బీసీల డిమాండ్ల సాధన కోసం వేలాది మందితో పార్లమెంట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. బీసీల అభివృద్ధి కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని, ఉద్యోగులు బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందని, ఇందుకు తన వద్ద ఒక ప్రణాళిక ఉందని, దీంతో దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. అన్ని రంగాల్లో బీసీ ఉద్యోగులు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్నత స్థాయి పదవుల్లో తక్కువగా ఉన్నారని, ఇప్పటి వరకు సుప్రీంకోర్టుకు ఒక్క బీసీ ప్రధాన న్యాయమూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరవాలని, బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ప్రయివేట్ సంస్థలతో పోటీగా పని చేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ ఓబీసీ ఉద్యోగుల అసోసియేషన్‌కు కేంద్ర ప్రభుత్వం వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు కె.అనిల్ కుమార్, కార్యదర్శి శివకృష్ణ మాట్లాడతూ ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, క్రిమిలేయర్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని, తమ అసోసియేషన్ ను కేంద్రం గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు విజయ్ కుమార్, ధర్మరాజు, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ కమిషనర్లను నియమించాలి

- సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి
- సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాచార హక్కు చట్టం-2005 ఆవిర్భావ దినోత్స వాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం కమిటీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు, చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో అవినీతి అంతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆర్టిఐ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్లు లేక వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను వెంటనే నియమిం చాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర సచివాలయాన్ని వేలాది మంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులను సమాచార చట్టం క్రిందికి తీసుకురావాలని, వారి సంపదను సమాచార హక్కు చట్టం క్రిందికి చేర్చాలని ప్రభుత్వంలో పని చేసే ప్రతి ఒక్కరి సమాచారం చట్టంలోకి ప్రభుత్వాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, కార్యదర్శి గుండెల రాయుడు, సినీ హీరో కిరణ్, ఫిలిం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవిఆర్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘ వేందర్, గంగా, ప్రియరెడ్డి, ఎడ్ల అనిత రెడ్డి, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంత్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, గాజుల వినయ్ కుమార్, గుండెల భాను ప్రసాద్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భాషా సాహిత్యాలలో ప్రతిభాశాలి దివాకర్ల వెంకటావధాని



నవతెలంగాణ-కల్చరల్

భిన్న భాషా సాహిత్యాలలో ప్రతిభా శాలి దివాకర్ల వెంకటావధాని అని రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు ఏస్.మధుసూదనా చారి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా దివాకర్ల వెంకటావధానీ పేరిట సంస్మరణ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని మాట్లాడుతూ దివాకర్ల సాహిత్య పరిశోధకుడు విమర్శకుడు పలు సాహితీ వ్యాస కర్త అని చెప్పారు. కీలక ప్రసంగం చేసిన రమణ వెలమకన్ని మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతిగా తెలుగు భాషా అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన శిష్యరికంలో ఎందరో ప్రముఖులుగా గుర్తింపు పొందారని వారిలో డాక్టర్ సి.నారాయణ రెడ్డి వంటి వారు ఉన్నారని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గాయకుడు ఏస్. రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనగా గాన సభ పాలక వర్గ సభ్యులు బండి శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

సామాజిక హితం వేదం లక్ష్యం



నవతెలంగాణ కల్చరల్

భారతీయ ధర్మంలో వేదాలు అతి పవిత్రమని మానవుడు సంస్కారవంతంగా మారుతున్న సందర్భంలో వేదాలు ఆవిర్భావం జరిగిందని పుష్పగిరి పీఠ అధిపతి విద్యాశంకర భారతి స్వామి అన్నారు. సామాజిక హితం వేద లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ సత్కళా భారతి 28వ వార్షికోత్సవం సందర్భంగా వంద మంది వేద పండితులకు సత్కార సభ నిర్వహించారు. వేద పండితులు సామూహికంగా నాలుగు వేదాల పఠనం లయ బద్ధంగా చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కెవి. రమణ మాట్లాడుతూ వేదాలు ఏ ఒక్కరికీ చెందినవి కావని సమాజ సంపద అన్నారు . సత్కళాభారతి వేద పండితులను సత్కరించి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. వేదిక పై పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కోలేటి దామోదర్, ఆర్ఎస్ బ్రదర్స్ రాజ మౌళి వెంకటేశ్వర్లు పాల్గొనగా సంస్థ స్థాపకుడు గంజి సత్యనారాయణ కార్యక్రమం నిర్వహించారు.

యువతలో దేశభక్తిని పెంపొందించాలి



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు, యువతలో దేశభక్తిని మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఆదివారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో దక్షిణ భారత్ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు దేశభక్తి పాటల పోటీలను భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి తరానికి జాతీయ భావజాలం , క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించేందుకు భారత్ వికాస్ పరిషత్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులు జాతీయస్థాయిలో డిసెంబర్ 15న బెంగళూరులో జరిగే దేశభక్తి బృంద గానం పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సతీష్ గౌడ్, నాగరాజులు మాట్లాడుతూ ఈ పాటల పోటీకి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాల నుంచి విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. సమావేశంలో భారత్ వికాస్ పరిషత్ రీజినల్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం శాస్త్రి, సంయుక్త కార్యదర్శి నరేంద్ర కృష్ణ, నాయకులు నాగేందర్, అంబిక , విష్ణు వర్ధన్ రెడ్డి, రాజలింగం పాల్గొన్నారు.

దేశంలో చేతివృత్తులు కనుమరుగు



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలో చేతివృత్తులు కనమరుగు అవుతున్నాయని వాటిపై ఆధారపడిన సమాజం ఉపాధి కోల్పోతున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్, లోయార్ ట్యాంకుబండ్, దోబి ఘాట్ లో కమ్యూనిటీ హల్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో చేతి వృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. చేతివృత్తులు కనమరుగవుతున్నాయని వాటిపై ఆధారపడిన సమాజం ఉపాధి కోల్పోతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పేరుతో చేతివృత్తులను ప్రోత్సాహిస్తుందని విశ్వకర్మ యోజన కింద కోట్లాది మంది ప్రజలకు నైపుణ్య శిక్షణ, పరికరాలు, ఆర్థిక సాయం మోడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా దోబీఘాట్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు కృషి చేశాను. ఇప్పుడు ఒక పార్లమెంట్ సభ్యుడిగా కూడా ఆ పరంపరను కొనసాగిస్తున్నాను. ట్యాంక్ బండ్ కింద ఉన్న దోబీఘాట్ నిర్మాణం, కమ్యూనిటీ భవనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని రజక సంఘం ఆధ్వర్యంలో నన్ను కోరారు. పార్లమెంట్ నిధుల నుంచి రూ.26 లక్షలతో దోబీఘాట్ నిర్మాణానికి భూమి పూజ చేశాం. వీలైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. చేతి వృత్తులు చేసుకునే వారికి మోడీ ప్రభుత్వం అండగా ఉంటుంది. రానున్న రోజుల్లో వేలాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు అందించడంతో పాటు ఆర్థిక సాయం కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు మహేందర్ బాబు, పూసరాజు, రజక సంఘం అధ్యక్షులు నరసింహ, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫిషర్మేంట్ సొసైటీల రిజిస్ట్రేషన్ అవగాహనా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ఫిషర్మెంట్ సొసైటీల రిజిస్ట్రేషన్ అవగాహన యాత్ర పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రజక ఫిషర్మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఫిషర్మెన్ ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫిషర్మెంట్ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రజకుల అభివృద్ధి కోసం, ఉపాధి కల్పనకు ఫిషర్మెన్ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో నీలి విప్లవాని ఉవ్వెత్తిన తీసుకపోవడానికి నా సహశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక ఫిషర్మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ వ్యవస్థాపక చైర్మెన్ ఆమనగంటి సైదులు, రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చాకలి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేర్నాకంటి రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి నేరెళ్ల కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, రాష్ట్ర నాయకులు రాగల రమేష్, రామస్వామి, మిట్టపల్లి శ్రీను పిలుట్ల సైదులు, నేర్నాకంటి చంద్రశేఖర్, పిల్లుట్ల వెంకటేశ్వర్లు, వడ్రానపు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

13
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జెఎన్ఎన్ యూఆర్ఎం) వాసులు షేక్ షరీఫ్ కుమార్తె వివాహంలో దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దనోల సంజీవ రెడ్డి ,షేక్ మహబూబ్ ,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభకార్యాల వేడుకలల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. దుండిగల్ మునిసిపల్ పరిదిలోని బౌరంపేట్ ఆర్.ఎన్.జి సుప్ర అవెన్యూలో శ్రీ మహాగణపతి ప్రతిష్ట మహెూత్సవం, కొంపల్లిలోని ఎంగేజ్‌మెంట్ వేడుకలల్లో.. మల్లంపేటలోని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం గడ్డపోతారంలోని మాజీ సర్పంచ్ మద్దూర్ అశోక్ పటేల్ నూతన గృహప్రవేశ వేడుకలు తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో
జాతీయ స్థాయి హాకథాన్ పోటీలు



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం కోడ్ స్టార్మ్ పేరిట 36 గంటలు ఏకధాటి హాకథాన్‌కు నిర్వహించారు. ఈ పోటీలకు 5 రాష్ట్రాలలో ఉన్న 45 కళాశాలల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొనగా.. అందులో విఎన్ఆర్ విజెఐటి విద్యార్థులు రూ.50 వేల నగదు బహుమతితో ప్రథమ స్థానం దక్కించుకున్నారు. గట్టి పోటీతో రూ. 30వేల రూపాయల నగదు బహుమతితో ఐఐటి మద్రాస్, కెల్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు ద్వితీయ స్థానం పంచుకున్నారు. గట్టి పోటీతో నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, సిఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రూ.20వేలు నగదు బహుమతితో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ వేడుకలో భాగంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో ప్రస్తుత యువత పోటీ ప్రపంచానికి అలవాటు పడాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సహకరిస్తాయని తెలిపారు. తద్వారా యువతలో పోటీ స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ మోహన్ బాబు, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. రాము, కార్యక్రమ సమన్వయకర్త డా.దిలీప్ రెడ్డి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తొలి దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణకు ఛాన్స్

- తొలి దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణకు ఛాన్స్
- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి
- ప్రతి ఎనిమిది మంది స్త్రీలలో ఒకరికి రొమ్ము క్యాన్సర్ : డాక్టర్ ప్రతిభాలక్ష్మీ
- రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనా వాక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తొలి దశలో రొమ్ము క్యాన్సర్‌ను గుర్తిస్తే నివారించేందుకు అవకాశం ఉంటుందని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జుమ్మిడి వెంకట్ అన్నారు. కేబీఆర్ పార్క్ వద్ద ప్రతి ఏడాదీ జరిపే రొమ్ము కాన్సర్ అవగాహనా మీద నిర్వహించిన 2కే వాక్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలితో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం, ప్రతి రోజూ వ్యాయామం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం కూడా క్యాన్సర్ నివారణకు దోహదపడతాయని తెలిపారు. ఆలస్యంగా వైద్యులను సంప్రదించడం వల్లనే, మన దేశంలో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్ బాధితులను కాపాడలేకపోతున్నామని తెలిపారు. నివారణ, తొలి దశలో నిర్ధారణకు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు చాలా అవసరం అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మెన్ ప్రొఫెసర్ రియాజ్ మాట్లాడుతూ వైద్యులు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు చేపటటడం చాలా అభినందించదగగ విషయం అనీ, ఇలాంటి వాటికి ప్రభుత్వం తరపున సహకారం అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లోని క్యాన్సర్ శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ కేవలం రొమ్ములో వాపులే కాక, రొమ్ము నుంచి నీరుకారడం, రంగు మారడం, లేదా సంకల్లో గడ్డలు కూడా రొమ్ము కాన్సర్ లక్షణాలు అయి ఉండవచ్చు అని తెలిపారు. స్త్రీలల్లో అధిక శాతం అయినప్పటికీ, పురుషుల్లో కూడా రొమ్ము కాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. వీ ఫర్ విమెన్ సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఎనిమిది మంది స్త్రీలలో ఒకరికి, తమ జీవిత కాలంలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండగా, తొందరగా గుర్తించడం వల్ల 96శాతం ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. వీ ఫర్ ఉమెన్ సొసైటీ ఫర్ ఉమెన్ ఎంపవర్మెంట్ తరపున, కాలేజ్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు చేయడానికి తాము సిద్ధమన్నారు. 20 ఏండ్లు దాటిన ప్రతి స్త్రీ తమ రొమ్ముని స్వయంగా పరిశీలించుకోవడం తెలుసుకోవాలనీ, 40 ఏండ్లు దాటిన స్త్రీలు మామ్మోగ్రామ్ పరీక్ష చేసుకోవడం వల్ల, రొమ్ము కాన్సర్‌ని తొలి దశలోనే గుర్తించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్‌మోహన్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ పవన సంధ్య, డాక్టర్ సుధక్షన, అశ్విని, అక్షయ్, శ్రవణ్, అభిరామ్, ప్రభుత్వ సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

గుదిబండగా తీసుకువచ్చిన
చట్టాలను రద్దు చెయ్యాలి



- ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆటో కార్మికులకు గుదిబండగా తీసుకువచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.ఉమర్ ఖాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆటో రిక్ష డ్రైవర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా మహాసభలు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్, గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తిలు పాల్గొని ఏఐటీయూసీ జండాను ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్‌తో కలిసి ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం హిట్ట అండ్ రన్ చట్టం తీసుకువచ్చి డ్రైవర్లను కనీసం నిరూపణ లేకుండా రూ.6 లక్షలతోపాటు జైలు శిక్ష వెయ్యడం అనగరికమని రూ.6 లక్షల రూపాయిలు ఉంటే డ్రైవర్లుగా ఎందుకు కొనసాగుతారని పునరుద్ఘాటించారు. ఇది కేవలం ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చెయ్యడేమనని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంకు పేద మధ్య తరగతి ప్రజల పై ప్రేమ ఉంటే వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఫిట్నెస్, టాక్స్ పేరిట ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వమే ప్రమాద భీమా కల్పించాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని టాక్స్‌సర్వీస్ చార్జీలను తగ్గించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లాంటి అనేక బూర్జువా పార్టీలు కేవలం వాటి అధికారం కోసం యూనియన్‌లు స్థాపిస్తాయని కానీ ఆయా పార్టీలు వారి అవసరాల కోసం పనిచేస్తాయే కాని వాటికి కార్మిక ఎజెండా ఉండవని ఆక్షేపించారు.కేవలం ఎర్రజండా అనుబంధ కార్మిక సంఘాలకు మాత్రమే కార్మిక, కర్షకుల కష్టాలను దృష్టితో పనిచేస్తాయని కావున డ్రైవర్లు ఆయా రాజకీయ పార్టీలు వాటి రాజకీయ ఎజెండా తెలుసుకొని పని చెయ్యాలని కోరారు. కార్మికుల కోసం ప్రజల కోసం విద్య, వైద్యం, నివసించడానికి ఇండ్లు, ఉద్యోగ భద్రత లాంటివి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వం లోనే సాధ్యమని తెలిపారు. ఆటో డ్రైవర్లు కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలలో కృషి కోసం పనిచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వి.హరినాథ్ రావ్, మాజీ కౌన్సిలర్ పి.నరసయ్య, ప్రజానాట్య మండలి కార్యదర్శి ఆకుబత్తిని ప్రవీణ్, నాయకులు రాములు, బాబు, ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్, రమేష్, పూర్ణచందర్, జహంగీర్, మస్తాన్, రాజమౌళి, చంద్రమౌళి, శ్రీనివాస్, కృష్ణ, శంకర్, నర్సయ్య, జిల్లాలోని పలు మండలాల నుంచి ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఐపీఎస్ ఆఫీసర్ రాహుల్ హెడ్గేకు సన్మానం



నవతెలంగాణ-అంబర్‌పేట

నగరంలోని ఏకేవై ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సదరు సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ ఆఫీసర్ రాహుల్ హెడ్గేను తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్నెబోయిన కష్ణ యాదవ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఉన్న యాదవులందరికీ రాబోయే దీపావళి, సదర్ సమ్మేళనం తెలిపారు.

'పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి'

నవతెలంగాణ-పరిగి

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఐపీఎస్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గుర్మిట్కాల్‌లో విద్యా సంస్థ ప్రారంభోత్సవానికి ఆదివారం పరిగి మీదుగా వెళ్తున్న మాజీ ఐపీఎస్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేరో నెట్వర్క్‌లో భాగంగా పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించి, వారిని అత్యున్నతమైన వివిధ రంగాలలో రాణించేలా అందరూ ప్రయత్నించాలని అన్నారు. బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, స్వేరో ఇంటర్నేషనల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్, స్వేరోస్ జిల్లా నాయకులు వెంకటయ్య, బుచ్చన్న, రాజేందర్, బోడ వెంకటేష్, నర్సింలు, కృష్ణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బసిరెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కూతురి వివాహం



- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె అను శ్రేయా, ఆదిత్యల వివాహం ఘనంగా జరిగింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ అరేనాలో జరిగిన ఈ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వినోద్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యేలు హరీష్‌రావు, చామకూర మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మాధవరం కష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాజ్‌గోపాల్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు, ఎర్రబెల్లి దయాకర్ రావు, తదితరులు పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.



'టెక్నాలజీ, టెక్నిక్, ట్రైబలజీ'
ఆర్థోపెడిక్ సర్జన్ల సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టెక్నాలజీ, టెక్నిక్, ట్రైబలజీ అంశాలపై ఆర్థోపెడిక్ సర్జన్లకు అవగాహన కల్పిస్తూ రెండు రోజుల సదస్సు ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హెూటల్‌లో ముగిసింది. శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ప్లస్ ఆర్థోపెడిక్, ప్లస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాయింట్ రీప్లేస్మెంట్‌లో ప్రస్తుతం ఉన్న కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, ఆధునిక ఇంప్లాట్స్ అనే అంశంపై నిర్వహించిన సదస్సును చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఏవీ గురువారెడ్డి, చెన్నై సిన్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ పి.సూర్యనారాయణలు సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్ర చికిత్సలో సిరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సెరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల రోగికి ఇన్ఫెక్షన్లు తగ్గడం, పాలివెర్ తగ్గి ఇంప్లాంట్ లైఫ్ టైం పెరగడం వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయనే విషయాలను తెలిపారు. విదేశాల నుంచి విచ్చేసిన ఫ్యాకల్టీలు జర్మనికి చెందిన వాగ్నర్, స్విట్జర్లాండ్‌కు చెందిన మార్టిన్ జిమర్మన్న మలేషియాకు చెందిన ఇజాన్ ఇంబ్రహీం, శ్రీలంక నుంచి విచ్చేసిన డాక్టర్ చందన ఇంప్లాంట్ టెక్నాలజీలో వస్తున్న మార్పులు, ప్రయోజనాలు, వాటిని ఉపయోగించి శస్త్ర చికిత్సలు చేయడం వల్ల రోగికి కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురువారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం యంగ్ డాక్టర్లు ఓపీడీకి వచ్చే రోగుల సమస్యలను కచ్చితంగా తెలుసుకుని మెరుగైన చికిత్సను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ అవతార్ సింగులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ల ద్వారా ఆర్థోపెడిక్ సర్జన్లు చేసిన ప్రజెంటేషన్‌లపై సదస్సులో చర్చించి, రోగికి మరింత మెరుగైన విధంగా చికిత్సలు ఎలా చేయాలనే అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సదస్సులో 100 మందికిపైగా ఆర్థోపెడిక్ సర్జన్లు పాల్గొన్నారు.

చారకొండ వెంకటేష్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్

చారకొండ వెంకటేష్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులుగా ఎంపిక అయిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వెంకటేష్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే.స్టాలిన్ కిషన్ నాయక్, మాజీ వార్డు



సభ్యులు కే.తులసి రామ్ నాయక్, కే.రమేష్ నాయక్, కే.తులసి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT:MAHESHWARAM
O.S.No.55 OF 2024
BETWEEN:
Sri.Jallela Ramaswamy ...Plaintiff
AND
B.Ramanatha Rao & others ...Defendants
To,
Defendant No.03 (Kollu Sunil Kumar, S/o.K.Venkateshwara Rao, R/o.H.No.104, Brudavan Apartments, Tilak Nagar, New Nallakunta, Hyderabad.
Please take notice that the plaintiff herein has filed the above suit for perpetual injunction for not to interfere in the suit schedule property. The above suit is posted on 14-11-2024. The Hon'ble Court has order to summon the Defendant No.03 (Kollu Sunil Kumar, S/o.K. Venkateshwara Rao) before the said Hon'ble Court at 10.30 AM on 14-11-2024 by person or through an Advocate, failing which the Hon'ble court may be constrained to decide the above suit as ex-parte.
// By order of the Hon'ble Court//
L.Srinivas Naik
Advocate
Maheshwaram, R.R.Dist
Cell No.9912711501

నోటీసు
సీనియర్ సివిల్ జడ్జి నకిరేకల్ గారి సమక్షంలో
ఇ.పి.నెం.21/2024
మధ్య:
నామిరెడ్డి కృష్ణారెడ్డి తండ్రి: నారాయణరెడ్డి, వయస్సు:57 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం:నకిరేకల్, నల్లగొండ జిల్లా.
....పిటీషనర్/డిక్రిహోల్డర్
మరియు
కాసం అచ్యుత తండ్రి: లింగయ్య,వయస్సు: 49 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం.12-78, నకిరేకల్ పట్టణం, ప్రస్తుత నివాసం:ఫ్లాట్ నెం.501,ఇం.నెం.16-2-752/121/1 టూ 14, సుమధుర ఎలిగాన్స్ బ్లాక్-ఎ, ఎస్.బి.హెచ్.కాలనీ, సైదాబాద్, హైదరాబాద్.
...రెస్పాండెంట్/జడ్జిమెంట్ డెటార్
పైన తెలిపిన పిటీషనర్‌కు మీరు ఓ.ఎస్.నెం.100/2014 డిక్రి ద్వారా రూ.4,26,349/- రుణపడి ఉన్నారు. అట్టి రూపాయలు రాబట్టుకొనుటకు మీపై ఈ ఇ.పి. దాఖలు చేసినారు. మీ హాజరు కొరకు తేది:14.11.2024 కు వాయిదా వేయనైనది. ఆ రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా కాని హాజరుకాగలరు. లేని ఎడల మీ పరోక్షంలో మీకు వ్యతిరేకంగా ఇ.పి. తీర్మాణించబడుతుంది.
(కోర్టు అనుమతితో)
పూజర్ల శంభయ్య న్యాయవాది
ఇం.నెం.12-105, బస్టాండ్ ఎదురుగా,నకిరేకల్, నల్లగొండ జిల్లా.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: MAHESHWARAM
I.A.NO.268 OF 2024
IN
O.S.NO.55 OF 2024
BETWEEN:
Sri.Jallela Ramaswamy ...Plaintiff
AND
B.Ramanatha Rao & others ...DefendantsTo,
Defendant No.03/Respondent No.3 (Kollu Sunil Kumar, S/o. K.Venkateshwara Rao, R/o.H.No. 104, Brudavan Apartments, Tilak Nagar, New Nallakunta, Hyderabad.
Please take notice that the plaintiff herein has filed the above suit for perpetual injunction for not to interfere in the suit schedule property. The above suit is posted on 14-11-2024. The Hon'ble Court has order to summon the Defendant No.03 (Kollu Sunil Kumar, S/o.K. Venkateshwara Rao) before the said Hon'ble Court at 10.30 AM on 14-11-2024 by person or through an Advocate, failing which the Hon'ble court may be constrained to decide the above suit as ex-parte.
//By order of the Hon'ble Court//
L.Srinivas Naik
Advocate
Maheshwaram, R.R.Dist
Cell No.9912711501

BEFORE THE CHAIRMAN: MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE II ADDIL., DISTRICT JUDGE CUM SPL., SESSIONS JUDGE FOR S.C.S.T. OFFENCES) AT NALGONDA
M.V.O.P.No. 338 OF 2023
Between:
Konda Srivani being minor Rep by its her natural maternal Grand mother namely Desagani Govindamma ...Claimant
AND
Sri.Pasupula Udhya Bhanu and others ...Respondents
NOTICE
To
1. Sri. Pasupula Udaya Bhanu S/o Balaswamy aged 44 years,occupation: Business cum driver of Car bearing No.T.S-09-FS-0566 R/o A F-8, Stone Valley apartments,H. No. 8-2-416, RoadNo.4, Banjara hills, Hyderabad City District, Telangana State-India Cell No. 79935 49378 (Driver of the Car bearing No.T.S-09-FS-0566).
2. Vainqueur Corporate Services Rep by its Pasupula Udhya Bhanu S/o Balaswamy aged 44 years, occupation: Business R/o 4th Floor, H. No. 6-3-249/3, Abinandan Towers, Road No.1,Banjarahills, Hyderabad City and District,Telangana State-India Pin code No. 500034 Cell No. 79935 49378 (Owner of the Car bearing No. T.S-09-FS-0566)
Please take notice that the above named Claimant have filed a above claim petition for grant of compensation against both of you and also Insurance Compnay .The above Claim petition is posted on 08-11-2024 for appearance of both of you. So both of you may appear in Person or through your Advocate on 08-11-2024 at 10-30 A.M., before this Hon'ble Court. In case of both of you absence the matter will be decided exparte.
(PUBLISHED AS PER THE ORDERS OF THE HONBLE COURT)
THUMMALA VENKAT REDDY
ADVOCATE:NALGONDA.
Cell No.9440117194.
Nalgonda,
Dt:14-10-2024.

BEFORE THE CHAIRMAN: MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE II ADDIL., DISTRICT JUDGE CUM SPL., SESSIONS JUDGE FOR S.C.S.T. OFFENCES) AT NALGONDA
M.V.O.P.No. 339 OF 2023
Between:
Desagani Govindamma and others ...Claimants
AND
Sri.Pasupula Udhya Bhanu and others ...Respondents
NOTICE
1. Sri. Pasupula Udaya Bhanu S/o Balaswamy aged 44 years,occupation: Business cum driver of Car bearing No.T.S-09-FS-0566 R/o A F-8, Stone Valley apartments,H. No. 8-2-416, Road No.4, Banjara hills, Hyderabad City District,Telangana State-India Cell No. 79935 49378 (Driver of the Car bearing No.T.S-09-FS-0566)
2. Vainqueur Corporate Services Rep by its Pasupula Udhya Bhanu S/o Balaswamy aged 44 years, occupation: Business R/o 4th Floor, H. No. 6-3-249/3, Abinandan Towers, Road No.1,Banjarahills, Hyderabad City and District,Telangana State-India Pin code No. 500034 Cell No. 79935 49378 (Owner of the Car bearing No. T.S--09-FS-0566).
Please take notice that the above named Claimant have filed a above claim petition for grant of compensation against both of you and also Insurance Compnay.The above Claim petition is posted on 08-11-2024 for appearance of both of you. So both of you may appear in Person or through your Advocate on 08-11-2024 at 10-30 A.M., before this Hon'ble Court. In case of both of you absence the matter will be decided exparte.
(PUBLISHED AS PER THE ORDERS OF THE HONBLE COURT)
THUMMALA VENKAT REDDY
ADVOCATE:NALGONDA.
Cell No.9440117194.
Nalgonda,
Dt:14-10-2024.

కాలనీల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

వివిధ కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని విద్యా మారుతీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, శుభోదయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, శివ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి మల్లేష్, శ్రీను కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికురాలు సుగుణమ్మ అకాల మరణం

- రూ.15వేలు అందజేసిన మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ సిబ్బంది కుతాడి సుగుణమ్మ శనివారం గుండె పోటుతో అకాల మరణం చెందడంతో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుగుణమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.15వేలు అందజేసి మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కుటుంబ సభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పానుగంటి బాబు, గొడుగు వేణు, జమల్పూర్ నవీన్, కార్మిక సంఘం నాయకులు, స్థానికులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న మేడ్చల్ ఎంఈవో ఆఫీసు

- పిచ్చి మొక్కలు, దోమలతో ఇబ్బందులు పడుతున్న ఆఫీసు సిబ్బంది
- పట్టింపులేని నాయకులు





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఎంఈవో ఆఫీస్ పెచ్చులుడుతూ సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. అయినా అటువైపు కన్నెత్తి చూసి పట్టించుకునే వారే కరువయ్యారు. కాగా ప్రస్తుతం ఉన్న ఎంఈవో కార్యాలయం ఉమ్మడి రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ హయంలో 2002 సంవత్సరంలో ప్రారంభించినట్టుగా ఇక్కడ శిలాఫలకం దర్శనమిస్తోంది. సరైన నాణ్యత ప్రమాణాలతో నిర్మించారో లేదో తెలియదు కానీ ప్రారంభించి 22 ఏండ్లు పూర్తి కావడంతో కార్యాలయంలోని భవనం పై పెచ్చులు ఊడుతూ ఉద్యోగులను టెన్షన్ పెడుతున్నది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి భవనానికి సరైన మరమ్మతులు చేపట్టి సిబ్బంది భయాన్ని తొలగించాలని సిబ్బంది కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఆఫీసు ముందు పిచ్చి మొక్కలు యథేచ్ఛగా పెరగడంతో ఆఫీసు సిబ్బంది గడ్డి దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసు ప్రాంగణంలో పరిశుభ్రత లోపించి చెత్తాచెదారానికి నిలయంగా మారినట్లుగా కనపిస్తోంది. ఆఫీసు ముందు గడ్డి మొక్కలు ఎపుగా పెరగడంతో పాములు, ఇతర క్రిమి కీటకాలకు నిలయంగా మారింది. గత ప్రభుత్వం మేడ్చల్-మల్కాజ్ గిరి పేరుతో నూతన జిల్లాను ఏర్పాటు చేసినప్పటికీ ఎంఈవో ఆఫీస్ బోర్డు రంగారెడ్డి జిల్లా పేరుతో ఇంకా దర్శనం ఇవ్వడం కొసమెరుపు. ఇప్పటికైనా మండల పరిషత్తు, స్థానిక మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఎంఈవో కార్యాలయ ప్రాంగణం ముందు ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.

చర్లపల్లిలో మెగా జాబ్ మేళా



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఎస్‌జీఎఫ్ ఫౌండేషన్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. జాబ్‌మేళాలో చర్లపల్లిలోని 100 కంపెనీలు పాల్గొని ఎంప్లాయిస్‌ను తీసుకున్నారు. జాబ్ మేళాకు పదివేల మంది హాజరు కాగా అందులో 300 కంటే ఎక్కువగానే జాబ్ సాధించారు. వారికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జాబ్ లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సీఐఏ గోవిందారెడ్డి, ఎస్‌జీ ఫౌండేషన్ ఫౌండర్ సుధాకర్ ఘండి, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్, జాబ్ మేళా ఇన్‌చార్జ్ శ్రీనివాస్, చైర్మెన్ రోషి రెడ్డి, సెక్రటరీ, చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాము, శ్రీనివాస్, కిషోర్ కుమార్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మహనీయులకు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టిన మహనీయుల జ్ఞానమాల కార్యక్రమం 126 వ వారానికి చేరింది. ఆదివారం జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు నర్సింహ్మా చారి, రవి నాయక్, నరేందర్ రావు, వెంకటయ్య, కొండల్, నాగేష్, తదితరులు మహాత్మ జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలతో జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బీపీ, షుగర్ మెడికల్ క్యాంప్‌ను చక్రిపురం క్రాస్ రోడ్డులోని శ్రీచక్రి విద్యా నికేతన్ హై స్కూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నాగారం 15 వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ 102 నెల మెడికల్ క్యాంపును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. కరోనా కష్ట సమయంలో కూడా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదికకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ..మెడికల్ క్యాంపును విజయవంతం గా నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక మండల కమిటీల నాయకులు, కార్యకర్తలకు, మేడ్చల్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ క్యాంప్‌నకు వచ్చిన 175 మంది పేషెంట్స్‌కు పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దసరత్, డాక్టర్ విద్యాసాగర్, శ్రీలేఖ, ప్రభురాజు, జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజ్ గిరి మండల అధ్యక్షులు పటేల్ నర్సింహులు, నరసింహారావు, ప్రధాన కార్యదర్శిలు వెంకట రమణ, ఎం.ఎల్.చౌదరి, శివప్రసాద్ నాయకులు శేషు, సోమయ్యాచారి, రవి, రమణరెడ్డి, నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

శుభోదయ, విద్యా మారుతీనగర్ కాలనీల ప్రమాణ స్వీకారం



- హాజరైన చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

నవతెలంగాణ-కాప్రాత

చర్లపల్లి డివిజన్‌లోని శుభోదయ, విద్యా మారుతి కాలనీల నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్ల నుంచి ప్రతి ఒక్క కాలనీలో అభివృద్ధి, సంక్షేమం కోసం అందించిన ఘనత తమదేనన్నారు. రాబోయే రోజులలో పెండింగ్ పనులను త్వరలో కంప్లీట్ చేస్తానన్నారు. విద్యా, వైద్యం విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. చర్లపల్లి డివిజన్‌లోని అన్ని కాలనీలు తన కుటుంబంతో సమానమని తెలిపారు. శుభోదయం కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నాగార్జున కాలనీ అధ్యక్ష, కార్యదర్శులుగా నామాల కృష్ణ, యావపురం రవి

నవతెలంగాణ-కాప్రా

నాగార్జున కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నామాల కృష్ణ, యావపురం రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కాలనీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా నామాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యావపురం రవి, కోశాధికారిగా బి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. కరుణాకర్ రెడ్డి, బి గోపాల్ యాదవ్, ఎం. మహేందర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా ఎం. శ్రీశైలం, సయ్యద్ సాధిక్, నాగరాజుగౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, జాంగిర్ పాషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల కన్వీనర్ ఉప్పల లక్ష్మీకాంతయ్య, ఎలక్షన్ ఆఫీసర్ ఎమ్ఎస్ చారిలు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. అందరం సమిష్టిగా కలిసి మెలిసి పనిచేసి నాగార్జున నగర్ కాలనీని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.తమకు బాధ్యతలు అప్పజెప్పిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, నరసింగరావు, చిత్తయ్య, వెంకటేష్ ముదిరాజ్, బాల్ నరసింహ, వెంకన్న, విజయభాస్కర్, విష్ణు సాయి ప్రసాద్, సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర చాలా కీలకమైందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధి 14వ డివిజన్ ఆర్ఎన్ఎస్ కాలనీ ఫేజ్ -3లో నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకంగా పని చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పడతం లోకేష్ లు పాల్గొన్నారు.

ఆర్ఎన్ఎస్ కమిటీ ఎన్నిక

గౌరవాధ్యక్షులుగా రాజు, అధ్యక్షులుగా డి. నర్సింగ్ సేన్, ప్రధాన కార్యదర్శిగా, వీరభత్తిని ప్రదీప్, ఉపాధ్యక్షులుగా ఎం. మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శిగా జి శంకర్ లాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సుధా, కోశాధికారిగా సత్యనారాయణలను ఎన్నుకున్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ.8,300 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి రూ.8,300 కోట్ల పైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు.సర్టిఫికెట్ల కోసం ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తీసుకుని వస్తున్నారని తెలిపారు. విద్యార్థులు పై చదువులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మొదలు ఎమ్మెల్యేల దాకా జీతాలు మాత్రం ఆగట్లేదని విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ మాత్రం ఆరు సంవత్సరాలు గడిచిన చెల్లించట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తా అని హామీ ఇచ్చి మోసం చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల కష్టాలు అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి రోడ్లపైకి వచ్చి పెద్ద పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణతో-కాప్రా

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,300 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. నాచారంలోని హెచ్ఎంటీ నగర్‌కు వచ్చిన బీఆర్ఎస్ మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆరేండ్లుగా రూ.8,300 కోట్లకుపైగా ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థుల ఫీజుల బకాయిలు గురించి జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. స్కాలర్షిప్ విడుదల చేయక పోవడంతో విద్యార్థులు సర్టిఫికేట్ కోసం ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నారని వాపోయారు. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. సీఎం, ఎమ్మెల్యేల వేతనాలు మాత్రం ఆగట్లేదన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్స్‌ను ఆరేండ్లుగా చెల్లించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ రావు, టి. అరుణ్,మనీష్, మ్యాథీన్స్, శివ, రాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత అందరిది



- జ్ఞానమాల నిర్వాహకులు భిక్షపతి

నవతెలంగాణ-జవహర్ నగర్

భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి పై ఉన్నదని జ్ఞానమాల నిర్వాహకులు మహంకాళి భిక్షపతి అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక బాలాజీ నగర్ ప్రధాన రహదారిలోని అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాలకు, 12వ వారం జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అఘోరి సనాతన ధర్మం కోసం వచ్చానని, లోక కల్యాణం కోసం ఏదైనా చేస్తానని సవాల్ చేసి ప్రజలను మూఢత్వంలోకి లాగి సామాన్య ప్రజలను భ్రష్టు పట్టించడానికి వచ్చిందన్నారు. మహిమలు, మంత్రాలు నేర్పిస్తాననడం సిగ్గుచేట్టన్నారు. కరోనా కాలంలో దేవుని గుడులు, చర్చిలు, మసీదులు అన్నీ మూత పడ్డాయని అప్పుడు మీ మంత్రశక్తులతో కరోనా ను ఎందుకు తరిమేయలేదని ప్రశ్నించారు. మీకు అవమానం జరిగిందని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారంటే రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. రాజ్యాంగంలో సమానత్వం ఉందని, కానీ సమాజంలో లేదన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమై సామాజిక న్యాయన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, యం ఆర్ పి యస్ అధ్యక్షులు కోయ్యాడ వెంకటేష్, గాదె రమేష్, గద్దం గిరి, ఎర్ర రమేష్, యాదగిరి, రమేష్, పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా ఆదిత్య ల వివాహంను ఆదివారం శంషాబాద్ లోని జిఎంఆర్ అరేనా లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. -నవతెలంగాణ నేరేడ్‌మెట్

డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఎస్‌రావు విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా మూడు చోట్ల డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని రమేష్ సైంటిఫిక్ టెంపర్ పై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. గీతాంజలి కాలేజీలోనూ, వసుంధర డిగ్రీ కాలేజీలోనూ, కాప్రా గాంధీ నగర్ జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలోనూ కార్యక్రమాలు జరిగాయి. వసుంధర డిగ్రీ కాలేజీలో స్ఫూర్తి గ్రూప్ నాయకులు శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. గీతాంజలి కాలేజ్, కాప్రా గాంధీ నగర్ జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా కార్యక్రమంలో ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. గాంధీనగర్ నాయకులు మహేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు సమాజంలోని రుగ్మతలకు ఎదురొడ్డి నిలబడ్డారని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ఏఎస్ రావు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైంటిఫిక్ టెంపర్ అవగాహనతో తన జీవితాంతం శాస్త్రీయ దృక్పథంతో బతికారని చెప్పారు. మనందరం మూఢనమ్మకాలు వీడనాడి ఆయన ఆశయాలు కనుగుణంగా జీవించాలని కోరారు. అనంతరం గాంధీనగర్ నాయకులు మహేష్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందడం కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. ఈసీఐఎల్ ప్రారంభించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి అయిందన్నారు. మహా మనిషి డాక్టర్ ఏఎస్ డాక్యుమెంట్ ఫిలిం ప్రదర్శిండంతో దానిలోని సన్నివేశాలు తమ గుండెలను హత్తుకున్నాయని హాజరైన ప్రతినిధులు చెప్పారు. ఈ సినిమా ఇక్కడ ప్రదర్శించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అనంతరం గీతాంజలి కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, వసుంధర కాలేజ్ ప్రిన్సిపాల్ రజియా ప్రసంగించారు.

డాక్టర్ ఎస్ రావు చేసిన సేవలు కృషి దేశానికే గర్వకారణం అని చెప్పారు. ఈ సినిమాకు ఉత్తమ బయోపిక్ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని చెప్పారు. శ్రీమన్నారాయణ వందన సమర్పణ చేశారు. అనంతరం అందరూ డాక్టర్ ఏఎస్‌రావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల్లో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, గాంధీ నగర్ అసోసియేషన్ పెద్దలు, పిబి చారి, నారాయణరావు, విజ్ఞాన దర్శిని నాయకులు శోభ, కోమటి రవి, హాజరయ్యారు.

ఆర్థికంగా ఎదగాలంటే ప్రణాళిక అవసరం



- అరోరా కళాశాల ఓరియాంటేషన్ ప్రోగ్రామ్‌లో సినీ నటుడు కొండపర్తి ప్రదీప్

నవతెలంగాణ-బోడుప్పల్

జీవితంలో ఆర్థికంగా ఎదగాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సినీ నటుడు కొండపర్తి ప్రదీప్ అన్నారు. పీర్జాది గూడ కార్పొరేషన్ పరిధిలోని అరోరా కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో ఆర్థికంగా ఎదగాలంటే ప్రణాళికా బద్ధంగా నడుచుకుంటూ లక్ష్యం వైపు సరైన దిశలో ముందుకు సాగాలన్నారు. ఏఐ లలిత కిషోర్ నారాయణభట్ల మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే ఆ చదువుకు సార్థకత ఉంటుందన్నారు. అరోరా గ్రూప్ సెక్రటరీ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ, మంచి ప్రవర్తనతో నడుచుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ఉద్బోధించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఎదగాలని హితవు పలికారు. అరోరా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని కాలేజ్ చైర్మెన్ అనుదీప్ అరోరా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జెట్ల,అధ్యాపకులు బోధనేతరా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జినోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌ఓగా కుందూరు వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-శామిర్‌పేట

ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తానని జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ఓ కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డి ఆదివారం జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న సీఐ యాదయ్య బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఛార్జ్ తీసుకున్న సీఐ మాట్లాడుతూ.. తనది 2009 బ్యాచ్ అని తెలిపారు. ఎస్ఐగా పనిచేస్తున్న తనకు 2019లో ఇన్స్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొంది శంషాబాద్ ఎస్ఓటీగా పనిచేశానని చెప్పారు. ఈ ఏడాది జనవరిలో బదిలీపై మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చానని, అక్కడ డీఐగా విధులు నిర్వహించానని తెలిపారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

- సీఐ రవికుమార్
- చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాండిల్ ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

పోలీసు అమర వీరులు త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, వారి సేవలు మరువలేనివని చర్లపల్లి ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు. చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమర వీరులకు జోహార్లు, పోలీసు అమర వీరుల ఆశయాలు సాధిస్తాం అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి ఆశయ సాధన కోసం పోలీసులు, యువత కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, నరసింహారావు, హరిందర్, మహమ్మద్ ఖలీల్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిట్కా

క్యాబేజి ఉడికించేటప్పుడు వాసనరాకుండా ఉండాలంటే చిన్న అల్లం ముక్క వేయాలి.



మనలోని భావాలను అదుపు చేసుకోవడం అంత సులభం కాదు. అందునా మహిళలు అనేక బాధ్యతల్లో ఉంటూ మల్టీటాస్కింగ్ చేస్తుంటారు. ఎవరైనా చిన్న మాట అన్నా భరించలేక కుంగిపోతుంటారు. నేను దేనికీ పనికి రానేమో అని బాధపడుతుంటారు. దాంతో మనలోని బలాలను మనం మర్చిపోతాము. ఈ సమాజంలో మహిళను చిన్నచూపు చూడటం సాధారణ విషయంగా మారిపోయింది. అయినా ధైర్యంగా ముందుకు వెళ్ళాలి. అప్పుడే మనమేంటో నిరూపించుకోగలం. అనేక విజయాలు సాధించగలం. అయితే ఇదంతా మాటల్లో చెప్పకున్నంత సులభం కాదు. దీని కోసం కొంత సాధన చేయాలి. అదెలాగో తెలుసుకుందాం...

రోజుకో యాపిల్

యాపిల్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రోజుకో యాపిల్ రోగాలను దూరం చేస్తుందని వైద్యులు కూడా చెబుతున్నారు. ఇవి శరీరంలోని అనేక కణాల ఏర్పాటుకు అవసరమైన కొన్ని మూలకాలూ కలిగి ఉంటాయి. వీటిలో పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ లోపాన్ని నివారిస్తుంది. అంతేకాదు యాపిల్స్ చర్మ వ్యాధులు, గుండె, జ్వరం, మలబద్ధకం వంటి వాటికి మేలు చేస్తాయి.



రోగనిరోధక శక్తి – రోజూ యాపిల్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. యాపిల్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.

షుగర్– యాపిల్స్ డయాబెటిస్‌లో కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. యాపిల్స్‌లోని పీచు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా మధుమేహాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. యాపిల్ తినడం వల్ల డయాబెటిస్ రిస్క్ 18 శాతం తగ్గుతుంది.

ఎముకలు – యాపిల్స్‌లో కాల్షియం, ఫాస్పరస్ , పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బోలు ఎముకల వ్యాధిని పోషకాహార సప్లిమెంట్లతో చికిత్స చేయవచ్చు. యాపిల్స్ తీసుకోవడం వల్ల ఎముకల బలహీనతను నివారించవచ్చు.

బరువు – యాపిల్స్ తినడం వల్ల బరువు తగ్గవచ్చు. యాపిల్స్‌లో పాలీఫెనాల్స్, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు అనేక ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీని ద్వారా స్థూలకాయాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

అయితే యాపిల్స్‌ను అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి హానీ జరిగే ప్రమాదముంది. ఖాళీ కడుపుతో ఎక్కువ మొత్తంలో యాపిల్స్ తీసుకోవడం వల్ల డయేరియా వస్తుంది. అలాగే అధికమొత్తంలో యాపిల్స్ తినే వారు తలనొప్పి, తల తిరగడం, అలసట వంటి సమస్యలకు గురవుతారు.

మనలోని బలాన్ని మనమే గుర్తించాలి

ఉమెన్ హెల్త్



మన జీవితంలో ఎన్నో అవాంఛనీయ సందర్భాలను నివారించడానికి, సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఎమోషనల్ రెగ్యులేషన్ అతి ముఖ్యం, అత్యవసరం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ఊపందుకుంటున్న ఈ రోజుల్లో మానవత్వం నిలబడాలన్నా మానవ సంబంధాలు నిలబడాలన్నా ఎమోషనల్ ఇంటెలిజన్స్ చాలా చాలా అవసరం. ఎమోషనల్ రెగ్యులేషన్ అంటే మనం హై లేదా లో ఎమోషనల్ స్టేట్‌లో ఉన్నప్పుడు కూడా మాట జారకుండా, రియాక్ట్ అవ్వకుండా రెస్పాండ్ అవ్వడం.

అద్భుతాలు సృష్టించవచ్చు

ఒక వ్యక్తి తరచుగా లో ఎమోషన్స్ ఎక్స్‌పీరియన్స్ అవుతున్నట్లైతే వారు ఆ విషయాన్ని అర్థం చేసుకొని బయట పడే మార్గాలను తెలుసుకొని ఆచరిస్తే వ్యసనాలకు బానిస కాకుండా ఉండగలుగుతారు. ఉదాహరణకు లో ఎమోషన్స్ అనగా బాధ, దుఖం, కోపం, అసూయ, తమ మీద తమకు అసహ్యం, ఒంటరితనం ఇటువంటి ఎమోషన్స్ ఎక్స్‌పీరియన్స్ అవుతునప్పుడు వాటిని అర్థం చేసుకొని, రెగ్యులేషన్ చేసుకోవడానికి, బయట పడటానికి కొన్ని అలవాట్లు, చిట్కాలు తెలుసుకోవడం అవసరం. ఉదాహరణకు మీకు ఏదైనా ఒక కొత్త ప్రాజెక్ట్ లేదా టాస్క్ లేదా ఇంటర్వ్యూ ఉన్నప్పుడు చాలా ఆందోళనకు, ఒత్తిడికి, భయానికి గురవుతారు. అలాంటప్పుడు అప్పటి వరకు మీరు సాధించినవి, ఎదుర్కొన్నవి అన్నీ మరిచిపోయి చాలా భయపడి నేను ఈ పని చేయగలనా లేదా అని సందిగ్ధంలో పడిపోతారు.


దీనినే 'హనుమాన్ మోడ్' అంటాము. మనందరికి తెలుసు హనుమంతుడికి తన బలం తనకు తెలీదని. సరిగ్గా అలాంటప్పుడే జాంజవంతుడు హనుమం తుడికి తన బలమేమిటో తనకు తెలియ జేశాడని పెద్దలు చెబుతుంటారు. అప్పుడు హనుమంతుడు మహాబలిగా మారి ఎన్నో అద్భుతాలు సృష్టించాడు. అలాగే మనం కూడా కష్టతర మైన పరిస్థితులను ఎదుర్కొనపుడు మన మీద మనకున్న నమ్మకం కోల్పోయి భయానికి గురయ్యి ధైర్యాన్ని కోల్పోవడం సహజం.

ఈ చిట్కాతో...

మనకు తెలియని విషయం ఏమిటంటే మనకు మనమే మన జీవితంలో జాంబవంతుడిని సృష్టించుకోవచ్చు. అవును నిజమండీ! అదెలాగంటారే. అదే ఈ చిట్కా ద్వారా. ఒక పేపరు తీసుకోండి, లేదా మొబైల్‌లో నోట్‌ప్యాడ్ తీసుకోండి. ఇందులో రెండు కాలమ్స్ పర్సనల్, ప్రొఫెషనల్ అని పెట్టండి. రెండు రోస్ పెట్టండి. చిన్నతనం నుండి ఇప్పటి వరకు మీరు సాధించిన విజయాలు, పొందిన మెప్పులు, తెచ్చుకున్న గుర్తింపులు, అవార్డులు అన్నీ చిన్నవి, పెద్దవి అని చూడకుండా అన్నీ రాయండి (పర్సనల్ లైఫ్‌లో, ప్రొఫెషనల్ లైఫ్‌లో). మీకు ఎప్పుడు కష్టమైన పరిస్థితి ఎదురైనా వెంటనే పర్సులో నుంచి ఆ పేపరు తీసి లేదా మొబైల్‌లోని నోట్‌పాడ్ తీసి అవన్నీ చదవండి. మెల్లగా శ్వాస తీసుకొని ఈ affirmation చెప్పుకోండి. I am one of the best I, deserve the best. I can do it for sure, why cant I do it. అంతే ఒక మ్యాజిక్ జరిగినట్టు మీ భయం తగ్గి మీరు కొత్తగా నమ్మకం, ధైర్యం పొందుతారు. విజయం సాధిస్తారు.

కార్యసాధకులు కండి

మీ జీవితంలో మీ జాంబవంతుడిని మీరే సృష్టించుకోండి, ఉపయోగించుకోండి. ధైర్యంగా ముందడుగు వేయండి. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి రాబయిఅ జీటటవతీం రాసిన Feel the fear And do it AnyWay అనే పుస్తకం గురించి మాట్లాడాలి. ఇది బుక్ టైటిల్ అయినా ఇదే ఒక పవర్‌ఫుల్ స్టేట్‌మెంట్. మన జీవితంలో భయపడడం సర్వసాధారణం. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో భయం వేస్తూనే ఉంటుంది. కాబట్టి దాని గురించి అనగా మీరు హనుమాన్ మోడ్‌లోకి వెళ్ళారని గుర్తించి జాంబవంతుడి చిట్కాను ఉపయోగించి ధైర్యంగా కార్యసాధకులు కండి. Feel the Fear And Do it AnyWay. రాబోయే వారాల్లో మనలోని నెగిటివ్ ఎమోషన్స్‌ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా రెగ్యులేట్ చేసుకోవాలో



మరింత తెలుసుకుందాం. ఇక సెలవు మరి. Wishing you all a healthier and happies life.

Dr.Prathusha. Nerella
MD(General Medicine)
CCEBDM; CCGDM; NLP; FID
Senior General Physician
Positive Psychologist certified Nutritionist
Diabetes And Lifestyle Expert
Pranic Healer Chief Holistic Health Consultant
And Medical Director @ Praveha General, Diabetes And Lifestyle Clinic - A Holistic Centre With Integrated Approach.
Ph: 8897684912/040-49950314



ఆన్‌లైన్ స్కామ్‌లపై ప్రజలకు అవగాహన అవసరం

మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆన్‌లైన్ స్కామ్ లపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. దీపావళి పండగకు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ మోసాలపై ఆందోళన వద్దని మోడీ ప్రజలకు సూచించారు. ఇలాంటి సందర్భం ఎదురైతే కాసేపు ఆగి, ఆలోచించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ మోసాలకు సంబంధించిన వీడియోను ప్లే చేసిన ఆయన, ఏ దర్యాప్తు సంస్థలు ఫోన్లు, వీడియో కాల్స్ ద్వారా మిమ్మల్ని సంప్రదించవచ్చన్నారు. నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తే 1930 నంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ సాయంతో ఫిర్యాదు చేయాలన్నారు. యానిమేషన్, గేమింగ్ పరిశ్రమలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని అన్నారు. 'స్వయం సమృద్ధి అనేది కేవలం విధానం మాత్రమే కాదు. అది మన అభిరుచి. కొన్నేళ్ల క్రితం ఇండియాలో ఏదైనా క్లిష్టమైన సాంకేతికత అభివృద్ధి చెందుతుందని చెబితే ఎవరూ నమ్మేవారు కాదు. అపహాస్యం చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి రంగంలోనూ అద్భుతాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. యువత మన సంస్కృతికి అద్దం పట్టే ఒరిజినల్ ఇండియన్ కంటెంట్ ను రూపొందిస్తోంది. అక్టోబర్ 28న 'వరల్డ్ యానిమేషన్ డే' జరుపుకోనున్నాం. ఇండియా గ్లోబల్ యానిమేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు సంకల్పించాలి' అని మోడీ పిలుపునిచ్చారు.

నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. కాగా గతంలో నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించే వారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబర్ 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏండ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంట్ ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

చాప కింద నీరులా..

(మొదటిపేజీ తరువాయి)

సమాజంలో చీలిక తీసుకొచ్చేందుకు పథకాన్ని రూపొందించారు. అధికార పార్టీకి బలమైన, స్థిరమైన ఓటుబ్యాంకును నిర్మించేందుకు మత సమీకరణను, ఉద్రిక్తతలను వాడుకున్నారు.

వ్యూహం మారింది

హిందువులను ఏకం చేయడం, బలమైన నేతగా ప్రధానికి ఉన్న ఇమేజ్ కారణంగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో మోడీ విజయం సాధించారని లోక్‌నీతి సర్వేను విశ్లేషించిన రాజకీయ శాస్త్రవేత్త సుహాస్ పల్షికర్ చెప్పారు. 2014 ఎన్నికల తర్వాత స్థానికంగా ఎక్కడికక్కడ హిందువులను సంఘటితపరచడం జరిగిందని ఆయన తెలిపారు. దేశంలో స్వల్ప స్థాయిలో, స్థానికంగా జరిగిన అల్లర్ల ప్రభావాన్ని లోక్‌నీతి విశ్లేషించింది. వీటిలో అనేక ఘటనల్లో కాల్పులు జరపలేదు. పెద్దగా ప్రాణనష్టమూ జరగలేదు. దీంతో హింస ఎక్కడా అదుపు తప్పలేదు. మైనారిటీలకు వ్యతిరేకంగా విద్వేషాలను రెచ్చగొట్టడమే ఈ ఘటనల వెనుక ఉన్న ముఖ్యోద్దేశం. హిందువుల ఓట్లను సంఘటిత పరచేందుకు ఇలాంటి చిన్న చిన్న ఘటనలు దోహదపడ్డాయి. చిన్న కాలువలన్నీ నదిగా కలిసినట్టుగా ఇవన్నీ బీజేపీకి బలమైన ఓటుబ్యాంక్‌ను సృష్టించాయి. అనేక కేసుల్లో బీజేపీ నేతలు తెర వెనుక ఉండి మంత్రాంగం నడిపారే తప్ప ఎవరూ బయటపడలేదు.

కంటి మీద కునుకేది?

ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ద్వయం ఆరోగ్యకరమైన పలు సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారు. గతంలో ఎక్కడైనా మత హింస జరిగితే అఖిలపక్ష బృందాలు సందర్శించేవి. జాతీయ సమగ్రతా మండలి సమావేశాలను కూడా నిర్వహించే వారు. ఇప్పుడు అవేవీ లేవు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో మోడీ సైతం విద్వేషపూరిత ప్రసంగాలు చేశారని హ్యూమన్ రైట్స్ వాచ్ ఎత్తిచూపింది. మోడీ చేసిన 110 ప్రసంగాల్లో ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు కన్పించాయి. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం కూడా మైనారిటీ వ్యతిరేక భావాలను పెంపొందించుకున్నాయి. అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ ముస్లింలను వేధించడానికి, అవమానించడానికి ఉపయోగించుకున్నారు. హిందువుల పండగొచ్చినా, ముస్లింల పండగొచ్చినా మైనారిటీ సమాజంలోని వారికి కంటి మీద కునుకు లేకుండాపోయింది. మసీదులు, ముస్లింల దుకాణాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. రామనవమి వచ్చినా, ఈద్ వచ్చినా మైనారిటీ సమాజం భయంతో వణికింది. తాజాగా గణేష్ చతుర్థి కూడా వారిని నిద్రకు దూరం చేసింది. హిందూ, ముస్లిం పండుగలు ఒకే రోజుల్లో వస్తే ఇక చెప్పేదేముంది? బెదిరింపులు ఎక్కువవుతాయి.

ఎన్ని జిహాద్‌లో...

ఏడేండ్ల పాటు మైనారిటీలపై ప్రయోగించిన ప్రాణాంతక 'బుల్డోజర్ న్యాయం' అనే ఆయుధానికి సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ 2017లో కనిపెట్టిన బుల్డోజర్ న్యాయం ఆ తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు వ్యాపించింది. ఇతర మతాలకు చెందిన యువతులను వివాహం చేసుకునేందుకు ముందుకు వచ్చే ముస్లిం యువకులను వేధించడానికి 'లవ్ జిహాద్' అస్త్రాన్ని ప్రయోగించారు. ముస్లిం యువకుడు, హిందూ యువతి కలిసి కనిపిస్తే చాలు... హిందూత్వ గ్రూపులు వారిని తీవ్రంగా హింసించేవి. లవ్ జిహాద్ తర్వాత ఎరువుల జిహాద్, భూ జిహాద్ వంటివి పుట్టుకొచ్చాయి. అనంతరం మాదకద్రవ్యాల జిహాద్ వచ్చింది. మహారాష్ట్ర బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ 'ఓట్ జిహాద్' అనే మాటను ప్రయోగించారు. ముస్లింలు నడిపే దుకాణాలు, ముస్లిం వ్యాపారులు, హాకర్లు హిందూత్వ శక్తులకు లక్ష్యంగా మారిపోయారు. ప్రార్థనలు చేస్తున్న ముస్లింలపై సైతం దాడుల జరిగాయి. హిందూ పండుగల సందర్భంగా మైనారిటీలు దుకాణాలు పెట్టుకోకూడదని హుకుం జారీ చేశారు. ఈ చర్యలన్నీ క్షేత్ర స్థాయిలో బలమైన ఓటుబ్యాంకును సృష్టించుకోవడానికే. పెద్దగా ప్రచార ఆర్భాటం లేకుండా చాప కింద నీరులా చొచ్చుకుపోవడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం.

ముస్లింలే లక్ష్యంగా...

(మొదటిపేజీ తరువాయి)

సర్దుకొని వెళ్లిపోయారు. పానిపట్ వీధుల్లో అల్లరిమూకలు స్వైరవిహారం చేసి దుకాణాలను దోచేశాయి. చివరికి కోవిడ్ లాక్‌డౌన్ సమయంలోనూ ముస్లింల దుకాణాలు వివక్షకు గురయ్యాయి. కొద్ది రోజుల క్రితం ముంబయి శివారులోని మిరా రోడ్డులో హిందూత్వ మూకలు ముస్లింల దుకాణాలపై పడి ధ్వంసం చేశాయి. కొల్హాపూర్‌లో కూడా ముస్లింల ఇండ్లు, దుకాణాలను దోచుకున్నారు.

అదానీకి షాక్

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందంపై ఈ రెండు కంపెనీలు ఈ నెల ప్రారంభంలో సంతకాలు చేశాయి. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూపులో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ కంపెనీ కూడా ఉంది. ఒప్పందాన్ని సవాలు చేస్తూ లా సొసైటీ ఆఫ్ కెన్యా దాఖలు చేసిన కేసుపై నిర్ణయం తీసుకునే వరకూ 736 మిలియన్ డాలర్ల అగ్రిమెంటును అమలు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఒప్పందాన్ని రహస్యంగా చేసుకున్నారని, రాజ్యాంగం ప్రకారం దానికి విలువ లేదని కెన్యా లా సొసైటీ వాదిస్తోంది. రెండు కంపెనీలు తమ ఒప్పందంలో ప్రభుత్వానికి అర్థవంతమైన భాగస్వామ్యం కల్పించాల్సి ఉంటుందని, 2021వ సంవత్సరపు కెన్యా పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్ చట్టం ప్రకారం అది తప్పనిసరి అని తెలిపింది. చట్ట ప్రకారం ఆఫ్రికా దేశమైన కెన్యాలో ప్రయివేటు కంపెనీలు ప్రభుత్వ రంగ ప్రాజెక్టులను చేపట్టవచ్చు. కాగా 30 ఏండ్ల పాటు నైరోబీ విమానాశ్రయ అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూపునకు చెందిన మరో కంపెనీకి మధ్య కుదిరిన ప్రతిపాదిత ఒప్పందాన్ని కూడా లా సొసైటీ, మరికొన్ని గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఈ ఒప్పందం ఆర్థికంగా లాభదాయకం కాదని, పైగా ఉద్యోగాలు కూడా పోతాయని సొసైటీ వాదించింది. దీనిపై గత నెలలో స్పందించిన న్యాయస్థానం తుది నిర్ణయం తీసుకునే వరకూ విమానాశ్రయ ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది.

ఆ జీవోను రద్దుచేయాలి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని బెటాలియన్ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను తక్షణమే ఉపసంహరించు కోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుళ్లతో పాటు కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్న న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజులుగా బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రికార్డు పర్మిషన్‌కు సంబంధించిన జీఓను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగానే ఒకే పోలీస్ విధానం వుండాలని కోరుతున్నారని గుర్తు చేశారు. ఆ జీవో వల్ల పనిభారం పెరుగుతోందనీ, ఒత్తిడికి గురౌతున్నామనీ, నిరంతరాయంగా 26రోజులు పనిచేయాల్సి వస్తోందని వాపోతున్నట్టు తెలిపారు. కుటుంబానికి దాదాపు నెల రోజులు దూరంగా వుంటున్నామంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీని ఫలితంగా ఇటీవల కాలంలో కొందరు కానిస్టేబుళ్ల ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వం అదనపు బెనిఫిట్లు కూడా ఇవ్వడం లేదనీ, ఉన్నతాధికారులు ఇష్టం వచ్చినట్టు డ్యూటీలు వేయడం, ఇండ్లల్లో పని, వ్యవసాయ పనులు వంటివి కానిస్టేబుళ్ల దినచర్యలుగా వుంటున్నట్టు వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు. వారి పని గౌరవప్రదంగా లేదనీ, ఒక విధంగా ఆర్డర్లీ వ్యవస్థ కొనసాగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో స్పెషల్ బెటాలియన్ పోలీసుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలనీ, సస్పెన్షన్లు రద్దుచేయాలనీ, పోరాడుతున్న కుటుంబాల మీద నిర్బంధం ఆపాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అధికారికంగా సదర్ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తుందన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలన్నారు. యాదవులు రాజకీయంగా ఎదగాలనే అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపించామన్నారు. భవిష్యత్‌లో రాజకీయాల్లో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిలవాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురుక్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

మళ్లీ పంటల బీమా ప్రయివేటు కంపెనీలకేనా?

(మొదటిపేజీ తరువాయి)

క్లెయిమ్స్ రూ 570 కోట్లు మాత్రమే. మరి మిగతా డబ్బు ఎక్కడికెళ్లిందని ప్రశ్నించింది. చెల్లించిన ప్రీమియం ఒక సీజన్‌కు మాత్రమే. మరో సీజన్‌కు మళ్లీ ప్రీమియాన్ని చెల్లించాల్సిందే. ఈ నిబంధనతో ఇన్సూరెన్స్ కంపెనీల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది. ఆరుగాలం కష్టపడే రైతులకు మాత్రం కన్నీళ్లే మిగులుతున్నాయి.



పర్సెంటేజ్ కోట్ చేయడంలోనే దోపిడీ

వారం రోజుల్లో ప్రభుత్వం పంటల బీమా కోసం టెండర్లను పిలువబోతున్నది. ఆరు సీజన్లకు కలిపి నోటిఫికేషన్ రావాలి. కానీ ఈసారి మూడు (యాసంగి,వానాకాలం, యాసంగి)సీజన్లకు మాత్రమే టెండర్లు పిలుస్తున్నారు. ఆ తర్వాత సీజన్లకు మరో నోటిఫికేషన్ రాబోతున్నది. ప్రీమియం కోసం ఆయా కంపెనీలు 25 శాతం నుంచి 35 శాతం తమ టెండర్ ఫామ్‌లో కోట్ చేయబోతున్నట్టు తెలిసింది. ఈసారి హెక్టారుకు (2.5 ఎకరాలు) 25శాతం చొప్పున దాదాపు రూ. 37500 ప్రీమియం వసూలు చేస్తాయి. అది క్లెయిమ్స్‌కు వచ్చే సరికి పదివేలు కూడా ఉండదని చెబుతున్నారు. ఈ రకంగా ప్రజాధనం వృథా అవుతున్నదని ఆందోళన వ్యక్తమవుతున్నది. వర్షాధార పంట పత్తికి సంబంధించి నిరంతరం పదిహేను రోజులు వర్షంపడితే ఆ పంటకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. కానీ పదిహేను రోజుల్లో 14 రోజులు పడి ఒక రోజు వర్షం పడకపోయినా ఇన్సూరెన్స్ వర్తించదు. దీని ప్రకారం పత్తి పంట దెబ్బతిన్నా..బూడిద తెగులువచ్చినా, పూత రాలిపోయినా, కాడ ఎర్రబడి మొక్కలు పడిపోతున్నా రైతులకు చిల్లిగవ్వ కూడా రాదు. అందువల్ల.. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాను ప్రయివేటు కంపెనీలకు అప్పగించడం వల్ల ఒరిగేదేముందని రైతులు ప్రశ్నిస్తున్నారు. జూన్ నుంచి వర్షాకాలం మొదలవుతుంది. కానీ వాతావరణ మార్పుల కారణంగా జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్యలో వానలు పడి సీజన్ ప్రారంభమవుతుంది. ఈ కాలానికి బీమా పథకం వర్తించదు. ఇలాంటి షరతులతో రైతులకు బీమా వర్తించకుండా అసలుకే మోసం వస్తుంది. గతంలో రైతులు కూడా తమ వాటా చెల్లించడం వల్ల కంపెనీలు తక్కువగా కోట్ చేసేవి. కానీ ఈసారి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించడంతో రెండు శాతం నుంచి ఐదు శాతానికి పెంచి కోట్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

క్రాప్ బుకింగ్ కీలకంగా మారనుంది. వ్యవసాయ విస్తరణాధికారులు ఏ పంటను డిజిటల్ క్రాఫ్ సర్వే చేస్తారో దానికి మాత్రమే బీమా ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నట్టు తెలిసింది.

ఏదైనా కారణం చేత క్రాప్ బుకింగ్ కాకపోతే పంటలు నీట కొట్టుకుపోయినా బీమా వర్తించే అవకాశంలేదు. ఇదిలా ఉండగా బ్యాంకుల్లో రుణం తీసుకున్న వారికే ఈ పంటల బీమా వర్తిస్తున్నది. రుణం పొందని రైతులకు, కౌలు రైతులకు వర్తించడం లేదు. కౌలు రైతులకు అసలు గుర్తింపే లేదు. ఆ రైతులు లెక్కలోకే రారు. అదే సమయంలో లెక్కలోకి వస్తున్న రైతులకు మాత్రం బీమా ఎంత వరకు అందుతుందన్నది కూడా ప్రశ్నే.

కంపెనీలకే బీమా బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతినప్పటికీ పరిహారం అందక రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని తీసుకొస్తున్నప్పటికీ ప్రయివేటు కంపెనీలకు మేలు చేసేలా ప్లాన్ చేస్తున్నది. దీంతో రైతులకు పరిహారం అందకపోగా, పెద్ద ఎత్తున కమీషన్లు చేతులు మారే అవకాశం ఉందని బీమా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెండర్లు దక్కించుకునే కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను మోసం చేసే అవకాశం ఉన్నది. మండల కేంద్రంలోని రెయిన్ గేజ్ ఆధారంగా వర్షాల లెక్కలు తీసుకుంటున్నారు. అక్కడ వర్షం పడి నష్టపోతే పంట నష్టపోయినట్టు. అక్కడ వర్షం లేకుండా గ్రామాల్లో వర్షాలు దంచికొట్టి పంటలు దెబ్బతింటే అవి లెక్కలోకి రావని నిబంధన చెబుతున్నది. ఆయా గ్రామాల్లో రెయిన్‌గేజ్‌లు లేవు. ఇది ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభసాటిగా మారింది. గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా...ఆ బీమా కంపెనీలు వారి కన్నీళ్లు తుడవవు. కనికరించవు. వరదలు, వర్షాల ప్రమాదం ఎక్కువగా ఉన్న చోట ప్రీమియం తగ్గించుకుని లేని చోట పెంచుకుంటున్నాయి. ఇది కంపెనీలకు లాభసాటి వ్యాపారంగా మారింది.

పేలుతున్న ఉల్లిపాయలు



దీపావళికి ముందే చుక్కలనంటుతున్న ధరలు

- భారీ వర్షాలు, సరఫరాలో ఆటంకాలే కారణం
- నీటి పాలైన పంట... దెబ్బతిన్న నాణ్యత
- పెరుగుతున్న ద్రవ్యోల్బణం
- వంటనూనెల ధరలకూ రెక్కలు

న్యూఢిల్లీ : దీపావళి పండుగ రోజు చిన్నారులు ఉల్లిపాయ టపాసులు పేలుస్తుంటారు కదా. అయితే పండుగకు ఇంకా పది రోజుల సమయం ఉండగానే వంటింటిలో ఉల్లిగడ్డలు పేలిపోతున్నాయి. అదేమిటంటారా? ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. చిల్లర మార్కెట్‌లో కిలో ఉల్లి ధర రూ. 60-80 పలుకుతోంది. దీపావళి నాటికి ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి ఉల్లిని ఎక్కువగా పండించే రాష్ట్రాలలో భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడం, సరఫరాలకు ఆటంకం ఏర్పడమే దీనికి కారణమని మార్కెట్ నిపుణులు తెలిపారు.

ఆలస్యమవుతున్న పంట కోత

ఉల్లితో పాటు టమాటాలు, వంట నూనెల ధరలు కూడా భగ్గుమనడంతో గత నెలలో ద్రవ్యోల్బణం తొమ్మిది నెలల గరిష్ట స్థాయికి చేరింది. ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. నాసిక్‌లోని అతి పెద్ద లాసల్‌గాన్ హోల్‌సేల్ మార్కెట్‌లో గత నెల రోజులుగా కిలో ఉల్లి ధర రూ.45-50 మధ్య నడుస్తోంది. అనేక దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడు ఖరీఫ్ పంట కోతలు కొనసాగుతున్నాయి. దీంతో ధరలు తగ్గవచ్చునని కేంద్రం అంచనా వేసింది. అయితే నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలలో పంట నాణ్యత దెబ్బతిన్నది. పొలాలన్నీ నీటితో నిండిపోయాయి. ఉల్లి సేకరణ 10-15 రోజులు ఆలస్యం కావచ్చు. దీంతో సరఫరాలకు మరింత ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. భారీ వర్షాలు పడిన ప్రాంతాలలో ఖరీఫ్ పంట కోత ఆలస్యం అవుతుందని, దీనివల్ల కనీసం రెండు మూడు వారాల వరకూ ధరలు స్థిరంగా ఉంటాయని మార్కెట్ నిపుణులు చెప్పారు.

తడిసి పాడైపోయిన పంట

పెరుగుతున్న ధరల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం తన వద్ద ఉన్న నిల్వల నుండి ఉల్లిని రిటైల్‌గా అమ్మడం ప్రారంభించింది. అంతేకాక ఉల్లిగడ్డల రవాణా కోసం నాసిక్ నుండి ఢిల్లీకి 'కందా రైలు' సర్వీసు ప్రారంభించింది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా ఉత్తరాదిన ఉల్లిగడ్డల లభ్యత పెరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట నాణ్యత దెబ్బతిన్నది. కర్నూలులోనూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ఇతర ప్రాంతాలలోనూ తీవ్ర వర్షాల వల్ల ఉల్లి నాణ్యత గణనీయంగా పడిపోయిందని హైదరాబాదులోని స్వామి అయ్యప్ప ట్రేడర్స్ యజమాని ప్రమోద్ కుమార్ తెలిపారు.

వంటనూనెలు కూడా..

ఆగస్టులో ద్రవ్యోల్బణం ఐదు సంవత్సరాల కనిష్ట స్థాయి 3.65 శాతానికి చేరింది. అయితే ఉల్లిగడ్డలు, టమాటాలు, వంటనూనెల ధరలు పెరగడంతో సెప్టెంబరులో తొమ్మిది నెలల గరిష్ట స్థాయి 5.49 శాతానికి చేరుకుంది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ)లో ప్రధాన భాగమైన ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.66 శాతం ఉండగా సెప్టెంబరులో 9.24 శాతానికి పెరిగింది. రెండు నెలల విరామం తర్వాత వంటనూనెల ధరలు సెప్టెంబరులో పెరిగాయి. రాబోయే కాలంలో ధరలు అలాగే ఉండవచ్చునని అంచనా. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచడంతో వంటనూనెల ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా పామాయిల్ ధరలు పెరగడం కూడా దీనికి ఒక కారణమే. భారత్ తన వంటనూనెల అవసరాలలో 60 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. ముఖ్యంగా పామాయిల్‌ను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటోంది. అక్టోబరులో టన్ను పామాయిల్ ధర 4000 మలేసియా రింగిట్లు (కొన్ని సందర్భాలలో దీనిని మలేసియా డాలర్లుగా చెబుతారు) ఉండవచ్చునని ఆ దేశ పామాయిల్ బోర్డు తెలిపింది.

దీపావళికి ఊర్లకు వెళ్తూ..

రైల్వే స్టేషన్లో కిక్కిరిసిన జనం..

- ముంబైలో భారీ తొక్కిసలాట..

బాంద్రా: దీపావళి పండుగ నేపథ్యంలో జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. దాంతో ముంబైలోని బాంద్రా టెర్మినస్‌లో ఆదివారం ఉదయం భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.వందలాది మంది ప్రయాణికులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్ ఫామ్ నంబర్ 1 పై వేచిచూస్తుండగా.. బాంద్రా నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబర్ 22921 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫామ్ మీదికి వచ్చింది. దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట



చోటుచేసుకుంది.ఈ తెల్లవారుజామున 5.56 గంటలకు ఈ విషాద ఘటన సంభవించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిది మంది ప్రయాణికులను రైల్వే భద్రత సిబ్బంది, జనరల్ పోలీసులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారిలో ఒకరిద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది.ప్లాట్ ఫామ్ నంబర్ 1పై ప్రయాణికులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి చేరుకోగానే తోపులాట చోటు చేసుకోవడానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్స్ 2021, 2023లలో ఫైనల్స్‌కు చేరుకున్న టీమ్ ఇండియా.. రెండు సార్లూ రన్నరప్‌గానే నిలిచింది. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్లో పోటీపడేందుకు రంగం సిద్ధం చేసుకున్న రోహిత్ సేనకు న్యూజిలాండ్ గట్టి ఝలక్ ఇచ్చింది. బెంగళూర్, పుణె టెస్టుల్లో పరాజయం చవిచూసిన టీమ్ ఇండియా ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

భారత్.. ఇక కష్టమే!

డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం
కివీస్‌కు టెస్టు సిరీస్ కోల్పోయిన ఫలితం

నవతెలంగాణ-ముంబయి

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025 పాయింట్లలో అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చిన టీమ్ ఇండియా.. స్వదేశంలో అనూహ్యంగా వరుసగా రెండు టెస్టు మ్యాచుల్లో పరాజయం పాలైంది. గెలుపు శాతం 70కి పైగా కొనసాగించిన భారత్.. న్యూజిలాండ్ చేతిలో రెండు టెస్టుల్లో ఓటమితో గెలుపు శాతం 60ల్లోకి పడిపోయింది. బెంగళూర్, పుణె టెస్టుల్లో ఓడినా పాయింట్ల పట్టికలో భారత్ ఇప్పటికీ అగ్రస్థానంలోనే కొనసాగుతుంది. కానీ వరుసగా మూడోసారి ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లో పోటీపడే అవకాశాలు సన్నగిల్లాయి. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆరంభానికి ముందు భారత్ సమీకరణం చాలా సులువుగా కనిపించింది. ఎనిమిది టెస్టుల్లో నాలుగింట విజయాలు సాధిస్తే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశం ఉండేది. కానీ రెండు టెస్టుల్లో ఓటమితో సమీకరణం మారిపోయింది. ఆరు టెస్టుల్లో కనీసం నాలుగు మ్యాచుల్లో విజయాలు సాధించాల్సి ఉంది. అందులో ఐదు టెస్టులను బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో తలపడనుంది. మరో టెస్టు మ్యాచ్‌ను స్వదేశంలో నవంబర్ 1 నుంచి ముంబయి వేదికగా న్యూజిలాండ్‌లో ఆడనున్నారు.



కఠిన సవాల్ : 2023 వన్డే వరల్డ్‌కప్ సహా 2023 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఓటమి ఎదురుకాగా.. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లో మళ్లీ వెలుగులు తీసుకొచ్చాడు రోహిత్‌శర్మ. ఐదు రోజుల ఆటలో అందని ద్రాక్షగా మిగిలిన ఐసీసీ డబ్ల్యూటీసీ టైటిల్‌ను సైతం సొంతం చేసుకుని.. ఐసీసీ టైటిల్స్‌లో మిగిలిన ట్రోఫీని సొంతం చేసుకోవాలని రోహిత్‌సేన తపించింది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ విజయాల శాతం 62.82గా ఉంది. ఆస్ట్రేలియా 62.50 శాతంతో, శ్రీలంక 55.56 శాతంతో, న్యూజిలాండ్ 50.00 శాతంతో రేసులో ఉన్నాయి. భారత్ ముంబయి టెస్టులో న్యూజిలాండ్‌పై విజయం సాధిస్తే.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి 3-2తో దక్కించుకోవాల్సి ఉంటుంది. ముంబయి టెస్టులోనూ ఓడితే.. ఇక ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై ఏకంగా 4-1తో ఓడించాల్సి ఉంటుంది. ఇదేమీ అంత సులువు కాదు. ఆ సంగతి భారత జట్టుకు బాగా తెలుసు. న్యూజిలాండ్ తో టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే.. ఆస్ట్రేలియాలో ఓ విజయం సాధించినా సరిపోతుందనే ధీమా రోహిత్‌సేనలో గతంలో కనిపించేది.కానీ ఇప్పుడు సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమి ఆసీస్‌కు బాగా కలసివచ్చింది. ఇప్పుడు ఆ జట్టు భారత్‌తో సిరీస్‌ను 3-2తో నెగ్గితే సరిపోతుంది.కానీ అంతకు ముందు శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను సైతం కనీసం 1-0తో నెగ్గిగా సరిపోతుంది. శ్రీలంకలో ఆసీస్ సిరీస్ ఓడినా.. భారత్‌ను స్వదేశంలో 4-1తో ఓడిస్తే సరిపోతుంది. సొంతగడ్డ పరిస్థితుల్లో ఆడటం ఆసీస్‌కు ఉపకరించనుంది. స్వదేశీ టెస్టు సీజన్ ముంబయి మ్యాచ్‌తో ముగియనుంది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలకు భారీగా గండి పడింది.

నెలరోజుల్లో క్రమబద్ధీకరించాలి

శాట్ కాంట్రాక్టు కోచ్‌ల సంఘం డిమాండ్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్)లో పని చేస్తున్న కాంట్రాక్టు కోచ్‌లను నెల రోజుల్లోగా క్రమబద్ధీకరించాలని, రాష్ట్రంలో పని చేస్తున్న క్రీడా శిక్షకుల సమస్యల పరిష్కార బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకోవాలని శాట్ కాంట్రాక్టు కోచ్‌ల సంఘం తీర్మానం చేసింది. ఆదివారం ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్‌లో ఆ సంఘం సమావేశం జరిగింది. 'ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలతో 28 మంది కోచ్‌లు 32 ఏండ్లుగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. 2022లో హైకోర్టు సైతం రెగ్యులరైజేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినా, శాట్ ఉన్నతాధికారులు క్రమబద్ధీకరణ అంశంలో జాప్యం చేస్తున్నారు. 28 మంది కోచ్‌లను రెగ్యులరైజేషన్ చేయకుండా, నూతనంగా కోచ్‌ల నియామకం కోసం ఎటువంటి నోటిఫికేషన్లు ఇవ్వకూడదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కోచ్‌ల సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకోవాలని' శాట్ కాంట్రాక్టు కోచ్‌ల సంఘం అధ్యక్షురాలు సత్యవాణి కోరారు. నెలరోజుల్లోగా కోచ్‌ల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయకుంటే తదుపరి కార్యాచరణకు సైతం సిద్ధమవుతామని కోచ్‌లు పేర్కొన్నారు.

హైదరాబాద్ భారీ స్కోరు

మెరిసిన తన్మయ్, రోహిత్, హిమతేజ



నవతెలంగాణ, హైదరాబాద్ : పుదుచ్చేరితో రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ భారీ స్కోరు నమోదు చేసింది. ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (173, 328 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీతో కదం తొక్కగా.. అభిరాత్ రెడ్డి (68), రోహిత్ రాయుడు (84), హిమతేజ (60), తనయ్ త్యాగరాజన్ (53) అర్థ సెంచరీలతో మెరిశారు. 163 ఓవర్లలో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 536/8 వికెట్లకు డిక్లరేషన్ ప్రకటించింది. 3.29 రన్‌రేట్‌తో పరుగులు సాధించిన హైదరాబాద్ మరోసారి బ్యాట్ పట్టాల్సిన అవసరం లేకుండా భారీ స్కోరు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ఇచ్చింది. రెండో రోజు ఆఖర్లో 12 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన పుదుచ్చేరి 24/2తో ఎదురీదుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరి 512 పరుగుల వెనుకంజలో నిలిచింది. పుదుచ్చేరి బ్యాటర్లు గౌరవ్ యాదవ్ (0), ఆకాశ్ (1) అజేయంగా ఆడుతున్నారు.

మనిక పరాజయం



న్యూఢిల్లీ : ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్స్ టోర్నీలో భారత టేబుల్ టెన్నిస్ స్టార్ మనిక బత్ర పోరాటానికి క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. వరల్డ్ నం.30 ప్యాడ్లర్ మనిక బత్ర 25 నిమిషాల్లోనే సెమీ ఫైనల్ బెర్త్ చేజార్చుకుంది. చైనా అమ్మాయి టినాయి 11-8, 11-8, 12-10తో మనికపై పైచేయి సాధించింది. మనిక బత్ర మూడు గేముల్లోనూ గట్టిగా పోరాడినా.. చైనా అమ్మాయిదే పైచేయిగా నిలిచింది. తెలుగమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం తొలి రౌండ్లోనే ముగిసిన సంగతి తెలిసిందే.

నవచిత్రం

ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే చిత్రం



సాయిపల్లవి, శివకార్తికేయన్

'రెండు వారాలు క్రితం సాయి పల్లవి ఇంట్రో వీడియో చూశాను. అప్పుడే 'అమరన్' సినిమా చూడాలని డిసైడ్ అయ్యాను. ఇది చాలా అద్భుతమైన స్టోరీ. ఇలాంటి కథలు ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి' అని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు.

హీరో శివకార్తికేయన్ నటించిన బయోగ్రాఫికల్ యాక్షన్ చిత్రం 'అమరన్'. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మించారు.

దీపావళి సందర్భంగా ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈనెల 31న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు డైరెక్టర్ నాగ్ అశ్విన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

హీరో శివకార్తికేయన్ మాట్లాడుతూ, 'ఇదొక రియల్ హీరో స్టోరీ. మేజర్ ముకుంద్ వరదరాజన్, ఇందు రెబెకాల ట్రూ స్టోరీ. ఒక సోల్జర్ జీవితం ఎలా ఉంటుందో డైరెక్టర్ రాజ్‌కుమార్ అద్భుతంగా చూపించారు. ఈ సినిమాలో నేను మేజర్ ముకుంద్ రోల్ చేశాను. కమల్‌హసన్ ఈ చిత్రాన్ని నిర్మించడంతో మరింత స్పెషల్ సినిమాగా మారింది' అని తెలిపారు.

'ఇది నేషనల్ వైడ్‌గా సెలబ్రేట్ చేసుకునే సినిమా. అందుకే భాషతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నాం. శివ కార్తికేయన్, సాయి పల్లవి అంకితభావంతో పని చేశారు' అని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అన్నారు.

> నేను చేసే ప్రతి సినిమా ప్రేక్షకులకి నచ్చాలని చాలా అంకితభావంతో పని చేస్తాను. 'అమరన్' లాంటి సినిమాతో మరోసారి మీ ముందుకు రావడం చాలా గర్వంగా ఉంది. ఇది రియల్ సోల్జర్ జర్నీ. ఇటీవల ఆర్మీ వాళ్లకి ఈ సినిమా చూపించినప్పుడు మా లైఫ్ కూడా ఇలాగే ఉందని చాలా ఎమోషనల్ అయ్యారు.
>
> - హీరోయిన్ సాయి పల్లవి

సరికొత్త కథతో 'మజాకా'

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో సందీప్ కిషన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మజాకా'. ఇది హీరోగా ఆయనకు 30వ సినిమా. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది. 20 రోజుల ఈ భారీ షెడ్యూల్‌లో యాక్షన్ బ్లాక్స్‌తో పాటు ప్రధాన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

తాజాగా మేకర్స్ ఓ ఆసక్తికర అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సందీప్ కిషన్- రీతూ వర్మల హ్యూమరస్ అనౌన్స్‌మెంట్ వీడియో అందర్నీ ఆకట్టుకుంటోంది.

ఈ జోడి తమ డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో అన్ లిమిటెడ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. రావు రమేష్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డీవోపీ: నిజార్ షఫీ, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి.



సందీప్ కిషన్



వెంకటేష్

సంక్రాంతి రేసుకి సై..

రాబోయే సంక్రాంతి రేసు మరింత రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే సంక్రాంతి బరిలో బాలకృష్ణ 109వ చిత్రం, రామ్‌చరణ్, దర్శకుడు శంకర్‌ల 'గేమ్ ఛేంజర్' సినిమాలు ఉన్నాయి. ఈ పోటీకి మరింత హీట్ పెంచుతూ వెంకటేష్ సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మేకర్స్ శనివారం అధికారికంగా ప్రకటించారు.

వెంకటేష్, అనిల్ రావిపూడి కలయికలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం ఇప్పటికే దాదాపు 90% షూటింగ్ పార్ట్‌ని పూర్తి చేసుకుంది. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్‌కి సంబంధించి డబ్బింగ్ కార్యక్రమాలను కూడా ప్రారంభించింది. ఈ నేపథ్యంలో డబ్బింగ్ స్టూడియో నుంచి రిలీజ్ చేసిన వీడియో ఓ వేడుక వాతావరణాన్ని చూపిస్తోంది. వెంకటేష్, ఆయన భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్, కుటుంబంతో పాటు అందరూ ఉత్సాహంగా ఈ వీడియోలో కనిపించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తర్వాత వెంకీ, అనిల్‌రావిపూడి కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పాటు ఈ సినిమా కూడా సంక్రాంతి బరిలో ఉండటంతో ఆ అంచనాలు మరింతగా పెరిగాయని చిత్ర బృందం తెలిపింది.

దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ గ్రిప్పింగ్ ట్రయాంగిల్ క్రైమ్ డ్రామాలో వెంకటేష్ ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్‌గా మీనాక్షి చౌదరి కనిపించనుంది.

ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, వి.టి.గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి తదితరులు ఇతర తారాగణం.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో- రైటర్స్: ఎస్. కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్, వీఎఫ్ఎక్స్ :నరేంద్ర లోగిసా.

క్లైమాక్స్‌ని ఎవ్వరూ ఊహించలేరు

'ఈమధ్య కాలంలో భిన్న నేపథ్యాలతో ఎన్నో సినిమాలు వచ్చాయి. వాటితో పోలిస్తే 'క' సినిమా చాలా వైవిధ్యంగా ఉంటుంది. సినిమా ప్రారంభమైన తొలి నిమిషం నుంచే 'క' ప్రపంచానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు' అని నాయికలు నయన్ సారిక, తన్వీ రామ్ అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ కథానాయికలు.

చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కించిన ఈ సినిమా దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 31న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

తెలుగులో ఈ సినిమాను ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. సినిమా విడుదల నేపథ్యంలో నాయికలు నయన్‌సారిక, తన్వీరామ్ మీడియాతో ముచ్చటించారు.

సత్యభామగా అలరిస్తా : నయన్‌సారిక

'నేను 'ఆయ్' సినిమాలో నటిస్తున్న టైమ్‌లో ఈ సినిమా అవకాశం వచ్చింది. డైరెక్టర్ సందీప్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇందులో సత్యభామ పాత్రలో నటించా. 'గం గం గణేశా'లో మోడ్రన్‌గా, 'ఆయ్'లో ట్రెడిషనల్‌గా కనిపించా. వాటికి భిన్నమైన రోల్ ఈ సినిమాలో చేశా. ఈ కథ విన్నప్పుడు క్లైమాక్స్ మనసులో గుర్తుండిపోయింది. థియేటర్స్‌లో మూవీ రిలీజ్ అయ్యాక ప్రేక్షకులు కూడా ఇదే అనుభూతికి లోనవుతారు'.



నయన్ సారిక, తన్వీరామ్

సర్‌ప్రైజ్ చేసే పాత్రలు : తన్వీరామ్

'ఈ సినిమాలో రాధ అనే క్యారెక్టర్ చేశాను. రాధ ఒక స్కూల్ టీచర్. అభినయ వాసుదేవ్, సత్యభామ ఒక టైమ్ ఫ్రేమ్‌లో కనిపిస్తే, నేను మరో పీరియడ్‌లో కనిపిస్తా. నా పాత్రకు, వారి పాత్రలకు మధ్య కనెక్షన్ ఏంటనేది స్క్రీన్ మీదే చూడాలి. అలాగే కృష్ణగిరి అనే ఊరు కూడా ఒక కీ రోల్ ప్లే చేస్తుంది. ప్రతి క్యారెక్టర్‌లో ట్విస్ట్‌లు, టర్న్స్ ఉంటాయి. క్లైమాక్స్ మాత్రం మరో స్థాయిలో ఉంటుంది. మా అందరినీ కథకు బాగా కనెక్ట్ చేసింది పతాక సన్నివేశాలే. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక మంచి రెస్పాన్స్ వచ్చింది. నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అంతా మూవీ చూసేందుకు వెయిట్ చేస్తున్నారు. సెకండ్ పార్ట్‌కు 'క' సినిమాలో లీడ్ ఉంటుంది. ఈ సీక్వెల్ గురించి మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు'.



ఆర్మీ యూనిఫామ్‌ని కొనలేం

అజిత్ దాల్మియా నిర్మాణంలో దర్శకుడు ప్రమోద్ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ఫౌజా'. కార్తీక్ దమ్ము ఐశ్వర్యా సింగ్, పవన్ మల్హోత్ర ప్రధాన పాత్రల్లో నటించారు. రాహి ప్రొడక్షన్స్, పీకే ప్రొడక్షన్ సమర్పణలో వచ్చిన ఈ హిందీ సినిమా అందర్నీ అలరించింది.

ఈ చిత్రానికి మూడు జాతీయ అవార్డులు లభించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రసాద్‌ల్యాబ్స్‌లో ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కార్తీక్ దమ్ము, హీరో విజయ్‌ధరన్ దాట్ల, ఏపీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ దమ్ము మురళీ మోహన్, హర్యానా ప్రిన్సిపల్ సెక్రటరీ డా. డి.సురేష్, కాంతి డి.సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో కార్తీక్ దమ్ము మాట్లాడుతూ, 'సినిమాకి భాషా సరిహద్దులు ఉండవు. మరీ ముఖ్యంగా ఇలాంటి చిత్రానికి భాషతో సంబంధం ఉండదు. త్వరలోనే తెలుగు, తమిళ భాషల్లోకి ఈ చిత్రం రానుంది. అందరూ మా సినిమాను చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

'ఇది ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ మూవీ. ఈ సినిమాకు మూడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. తెలుగు ప్రేక్షకులను సైతం ఈ సినిమా అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని మరో హీరో విజయ్ ధరన్ దాట్ల చెప్పారు.

నిర్మాత అజిత్ దాల్మియా మాట్లాడుతూ, 'డబ్బులు ఎన్ని ఉన్నా కూడా బ్రాండెడ్ బట్టల్ని కొనగలం. కానీ ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ని మాత్రం కొనలేం. దాన్ని కష్టంతో, ఇష్టంతో సాధించుకోవాలి. దేశ భక్తి ఉంటేనే అది మన సొంతం అవుతుంది అని చూపించే సినిమా ఇది' అని తెలిపారు. 'దేశం అంటే ప్రేమ, భక్తి ఉన్న ప్రతీ ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుంది' అని దర్శకుడు ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్: యుగ్ భూషల్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.